ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
27-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 267, పేజీలు : 10+4 వెల : 6.50


అమెరికాలో కాల్పుల కలకలం
## 22 మంది మృతి

8 మంది నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష

5లో

## గోదావరి వరదలో మళ్లీ మునిగిన 'గండి పోచమ్మ'



### దసరా ఉత్సవాలకు నోచుకోని వైనం
### మేడిగడ్డ ప్రభావంతో మరోసారి మునక

**చింతూరు అక్టోబరు 26 ప్రభాతవార్త:** దేవిపట్నం మండలంలో గోదావరి నదిలో కొలువై ఉన్న గండి పోచమ్మ అమ్మవారి ఆలయం మరోసారి వరద నీటిలో మునిగి పోయింది. ఈ ఏడాది దసర ఉత్సవాలుకూడా నిర్వహించే వీలులేకుండా పోయింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా బ్యాక్ వాటర్ ప్రభావంతో గత నాలుగు నెలలుగా ఈ ఆలయం నీటమునిగే ఉంది.గత 20 రోజుల క్రితం వరద తాకిడి తగ్గటంతో అమ్మవారి ఆలయాన్ని శుభ్రం చేసి పూజలు నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్న సమయంలో మరో సారి మేడిగడ్డ వరద నీటి ప్రభావంతో ఆలయంమునిగిపోయింది. పూజా కార్యక్రమాలు నిర్వహించటానికి వీలులేకుండా పోయింది. ఈనెల 21 ఆకస్మాత్తుగా మేడిగడ్డ (లక్ష్మి బ్యారేజ్ ) వద్ద 15 నుండి 20 పిల్లర్‌ల మధ్య ఆరు మరియు 8 బ్లాకుల్లో పిల్లర్లు కుంగిపోవటం అందరికి తెలిసిన విషయమే.
దాంతో రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు ముందస్తుచర్యల్లో భాగంగా దాదాపు 10టియంసిల నీటిని దిగువకు విడుదల చేశారు.దాని ప్రభావంతో గోదావరిలో నీటిప్రవాహం కాస్త పెరగటంతో పాటు దిగువ ప్రాంతాల్లో ఆ నీటి ప్రభావం కనిపించింది. వరద నీటి ప్రభావంతో అమ్మవారి ఆలయంతో పాటు ఇవో కార్యలయం, భక్తుల క్యూలైన్లు,ఆలయ పరిసరాలు అన్ని నీటిమునిగాయి. ఈనెల 23 ముందు కాస్త వరద తగ్గుముఖం ≫2

# పెత్తందారులపై పేదల దండయాత్ర



● ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఇచ్చిన ప్రాధాన్యం చరిత్రలోనే అపూర్వం ● ప్రగతిని ఒక హక్కుగా వారికి అందించాం: సిఎం జగన్ ● రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమల నుంచి సామాజిక సాధికార బస్సుయాత్రలు ప్రారంభం

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక యాత్ర ద్వారా పేద ప్రజలంతా ఏకమై మన ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రతిధ్వనింపచేయాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి పిలుపునిచ్చారు.మన ప్రభుత్వంలో నా ఎస్సీ, ఎస్టీ,నా బీసీ, నా మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత చరిత్రలోనే కాదు,దేశ చరిత్రలో కూడా మునుపెన్నడు చూడదన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం వారికి అందించిందన్నారు. ఎపిలో వైఎస్సార్సీపి గురువారం నుంచి డిసెంబరు మాసాంతం వరకు సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహిస్తుంది.తొలి రోజు ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం,కోస్తాంధ్రలో తెనాలి,రాయలసీమలో శింగనమలనుంచి ఆరంభమైంది. ఈ యాత్రలు ప్రారంభ సందర్భంగా సిఎం జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయం ద్వారా ఒక ప్రకటన జారీ చేసారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ఉంటుంది. ఎమ్మెల్యేలు, సీనియర్ల ఆధ్వర్యంలో బస్సుయాత్ర జరుగుతుంది.ఈ బస్సు యాత్ర బృందంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలుంటారు. ప్రతీరోజు మూడు మీటింగ్‌లు జరుగుతాయి, ప్రభుత్వం చేసిన మంచి, సామాజిక న్యాయం, సాధికారత గురించి తెలియజేయాలన్నారు. ఇది బస్సు యాత్ర మాత్రమే కాదన్నారు. సామాజిక న్యాయయాత్ర అన్నారు. పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు.బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి, దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు.
పేదవాడు ఒక వైపు,పెత్తందార్లు మరో వైపు పేద వాళ్లు మొత్తం ఏకం కావాలన్నారు.అప్పుడే పెత్తందార్లను ఎదుర్కోగలమన్నారు. ఎన్నికల సంగ్రామంలో పొత్తు ప్రజలతోనే, మీ బిడ్డ పొత్తులపై ఆధారపడడు. దేవుడిని, ప్రజలనే నమ్ముకున్నానన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ప్రభుత్వం మనదన్నారు. బస్సు యాత్రతో పాటు మనం చేసే ప్రతి కార్యక్రమాన్ని నేరుగా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకుని వెళ్లి వివరించారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ఎక్కడా లంచాలకు తావులేదన్నారు.వివక్షకు చోటులేదన్నారు. మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు. ఎన్నికల తరువాత కూడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు. నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు.ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్లాలన్నారు. మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచిగురించి ప్రజలకు చెప్పాలన్నారు. 2019లో ఇచ్చిన హామీలను ≫2



గురువారం తిరుపతిలో జరిగిన నిజం గెలవాలి సభలో ప్రసంగిస్తున్న నారాభువనేశ్వరి

## తప్పుడు కేసులకు భయపడొద్దు

అభివృద్ధిని వదిలేసిన ప్రభుత్వం
అరాచక సర్కార్‌పై కలిసికట్టుగా పోరాడుదాం
కుటుంబంలో నలుగురం నాలుగు దిక్కులయ్యాం
తిరుపతి సభలో నారా భువనేశ్వరి

**తిరుపతి, అక్టోబరు 26ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడుకి మద్దతుగా ఉద్యమాలు చేస్తే ఈ అరాచక ప్రభుత్వం తప్పుడుకేసులు పెట్టి భయపెడుతోందని, ఎవరూ భయపడొద్దని, అందరూ చేయిచేయి కలిపి కలసికట్టుగా పోరాడుదామని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. దసరా సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ లేఖరాస్తే ఆ లేఖను ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోందని, పనిలేకుండా విచారణ పేరుతో సమయం వృధాచేస్తోందని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం లేఖను విచారణ చేయాలని పూర్తిగా సమయమంతా దానికే సరిపెడుతోందన్నారు. తప్పుడు కేసులతో 48రోజులుగా రాజమండ్రి జైల్లో పెట్టిన ప్రభుత్వం, అందరినీ వేధిస్తోందని మండిపడ్డారు. ఆలస్యమైనా నిజమే గెలుస్తుందని ఆమె మహిళలకు భరోసాకల్పించారు. జైల్లో ములాఖత్‌కు 30నిమిషాలు కేటాయిస్తే ఇందులో 25నిమిషాలు రాష్ట్ర ప్రజల గురించే మాట్లాడుతారని ఆమె ఉద్వేగపూరింతగా తెలిపారు.
చంద్రబాబు చాలా ధైర్యవంతుడని, ఆయనను ప్రజల నుండి దూరం చేయలేరన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు,జైల్లో పెట్టి ఇబ్బందిపెడుతుండటాన్ని నిరసిస్తూ "నిజం గెలవాలి"పేరుతో చిత్తూరుజిల్లాలో చేపట్టిన కార్యక్రమం రెండవరోజు గురువారం సాయంత్రం తిరుపతి-రేణిగుంట రోడ్డులోని ఓ స్థలంలో సభా వేదిక నుండి మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును జైల్లో పెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిన ఆయనపై ఉన్న నమ్మకంతోనే రాష్ట్ర ప్రజలేగాక ఇతర రాష్ట్రాల్లో ఉన్న టిడిపి అభిమానులు, ప్రజలు. విదేశాల్లో వున్న తెలుగుప్రజలు కూడా రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారన్నారు. ఎప్పుడూ కుటుంబసమేతంగా తిరుమలకు వచ్చి వెళ్లేవాళ్లమని, నిన్న మాత్రం ఒంటరిగా తిరుమలకు వెళ్లాల్సి వచ్చిందని మదనపడ్డారు. చంద్రబాబు అరెస్టుతో మా కుటుంబ సభ్యులం నాలుగు దిక్కులుగా విడిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మనవడు దేవాన్ష్‌ను చూసి 48రోజులైందని ఆవేదన భరిత స్వరంతో తెలిపారు.

**పరిశ్రమలను వెళ్లగొడుతున్నారు:**
రాష్ట్రంలో విభజన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన తరువాత ఐదేళ్లు అధికారంలో ఉండి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాంతానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చారని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి చేయాలనే తపన పడేవారని, రోజుకు 3-4 గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు. తామంతా వారిస్తే ఆయన దీని ఫలితాలు మీరూ గమనిస్తారని అనేవారని అన్నారు. ఈ ప్రభుత్వం పెట్టే బాధలు తట్టుకోలేక రాష్ట్రానికి రావలసిన కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి ≫2

## చంద్రబాబు స్కిల్‌స్కాం బెయిల్‌పై నేడు విచారణ

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న చంద్రబాబు మధ్యంతర బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై దసరా సెలవుల ప్రత్యేక బెంచి ఈనెల 27న విచారణ జరుపనున్నది.శుక్రవారం ఈ పిటిషన్‌తో పాటు అనుబంధ పిటిషన్లు విచారణ ప్రత్యేక బెంచి విచారణ చేపడుతుంది.న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ బెంచ్ ముందు శుక్రవారం 8వ కేసుగా ఈ బెయిల్ పిటిషన్ విచారణ జాబితాలోకి వచ్చింది.స్కిల్ స్కాం కేసులో ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 19న హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ జరిపి వెకేషన్ బెంచ్ ముందుకు వాయిదా వేసింది. చంద్రబాబుకు సంబంధించిన వైద్య నివేదికలను ఈ నెల27 నాటికి విచారణకు కోర్టు ముందుంచాలని హైకోర్టు రాజమహేంద్రవరం కేంద్ర కారాగార అధికారులను ఆదేశించింది.

**చంద్రబాబుకు అత్యవసరంగా బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్**
స్కిల్‌స్కాం కేసులో చంద్రబాబుకు అత్యవసరంగా బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఆయన న్యాయవాదులు దాఖలు చేసారు.చంద్రబాబు కుడికంటికి అత్యావసరంగా కాటరాక్ట్ ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు చెబుతున్నారని పిటిషన్‌లో వివరించారు. చంద్రబాబుకు 3 నెలల కితం ఎడమ కంటికి ఐఒఎల్ జరిగిందని, ఇప్పుడు జరగాల్సివుందని, ఇందుకు వీలుగా బాబుకు బెయిల్ ఇవ్వాలని ఆయన న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌లో కోరారు.






## కొత్త మార్గాలద్వారా ఆదాయం వృద్ధి

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అండగా నిలిచే విధంగా రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ఆదాయ వనరులను వృద్ధి చేసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. పేదరిక నిర్మూలనలో కీలకంగా మనం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు తోడుగా మరిన్ని కార్యక్రమాలకు అమలులోకి రావాలన్నారు.ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరపడాలన్నారు. ఆదాయ వనరులు పెంచుకునే దిశలో అవినీతికి తావులేకుండా పారదర్శక విధానాలను అమలు చేయాలన్నారు. కొత్త వ్యూహాలు,మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవాలని, దీని కోసం వినూత్న సంస్కరణలను తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని,మున్సిపల్,విద్యుత్ తదితర శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. సరైన కార్యాచరణ ద్వారా ప్రజలకు చక్కగా సేవలందుతాయని, ఆదాయాలు కూడ పెరుగుతాయని సమీక్షలో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు,ఆయా కీలక ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా ఏమీ జరుగుతందనే విషయంపై అధికారులకు కచ్చితంగా సమాచారం ఉండాలన్నారు.
అంతర్గత అంశాలపై తగిన అవగాహన లేకపోవడం ఉపేక్షించరాని విషయంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్లాలని సిఎం జగన్ సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఎసిబి నెంబరు 14400తో పోస్టర్‌లు ఏర్పాటు చేయాలంటున్నారు. అవినీతిపై ఎవరికి ఫోన్ ≫2



లారీని ఢీకొన్న టాటాసుమో వాహనం

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం 'అనంత' జిల్లా వాసులు 13 మంది మృతి

### దసరా పండుగకు వచ్చి వెళ్తుండగా దుర్ఘటన

**గోరంట్ల,అక్టోబరు 26,ప్రభాతవార్త:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిక్‌బళ్లాపూర్ దగ్గర ఓ టాటా సుమో లారీని ఢీకొన్న ఘటనలో 13 మంది దుర్మరణం చెందగా చిక్‌బళ్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చిక్‌బళ్లాపూర్ మొబైల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం తెల్లవారు జామున రోడ్డు ప్రక్కన అగి ఉన్న లారీని టాటా సుమో ఢీకోనడంతో టాటా సుమోలో ఉన్న 13 మంది ప్రయాణిస్తుండగా ప్రమాదంలో 13 మంది మృత్యువాత పడినట్లు జిల్లా ఎస్పి తెలిపారు. బెంగళూరు సమీపంలో చిక్కబళ్లాపూర్ శివార్లో బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి 44 పై ఉన్న ట్రక్కు లారీని టాటా సుమో ఢీకొనడంతో మృత్యువాత పడినట్లు వారు తెలిపిన వివరాల మేరకు...తెల్లవారుజామున పొగమంచు బాగా ఉండటంతో డ్రైవర్ లారీని గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉండచ్చని చిక్‌బళ్లాపూర్ ఎస్పీ డిఎల్ నగేష్ తెలిపారు. మర ≫2



గురువారం షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# షిర్డీ ఆలయంలో ప్రధాని మోడీ

## మహారాష్ట్రలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**ముంబయి, అక్టోబరు 26:** ప్రధాని నరేంద్రమోడీ గురువారం మహారాష్ట్రలో పర్యటించారు. ప్రసిద్ధ షిరిడీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద దర్శన్ క్యూ కాంప్లెక్స్‌ను ఆరంభించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్నారు.

ఈ సందర్భంగా అహ్మద్‌నగర్ జిల్లాలోని నిల్వండే డ్యామ్‌కు జల పూజచేశారు. ఆ తర్వాత డ్యామ్ ఎడమకాలువను ప్రారంభించారు. 85 కి.మీ. మేర పొడవైన ఈ కాలువ వల్ల 182 గ్రామాలు లబ్ధి పొందనున్నాయి. అలాగే నమో షెత్కారీ మహాసన్మాన్ నిధి యోజనను ఆవిష్క రించారు. ఈ పథకం వల్ల మహారాష్ట్రలో 86 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. వైద్య, రవాణా, ఇంధనం, ఇలా పలు రంగాలకు సంబంధించి రూ.7,500 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ కేటాయింపులు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని వెల్లడించారు. మహారాష్ట్ర పర్యటన అనంతరం మోడీగోవా వెళతారు. అక్కడ 37వ జాతీయ క్రీడల్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత క్రీడాకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని గోవా ప్రభుత్వం వెల్లడించింది. గోవా మొదటిసారి జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ క్రీడలు అక్టోబరు 26 నుంచి నవంబరు 9 వరకు జరగనున్నాయి.

# పేదల దండయాత్ర

≫ నిలబెట్టుకున్న విషయాన్ని చెప్పాలన్నారు. రాష్ట్రానికి, ప్రతి ఇంటికి జరిగిన మంచిని తెలపాలన్నారు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామన్నారు. డిసెంబర్11 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జనవరి15 వరకు ఆడుదాం, ఆంధ్రా క్రీడా సంబురంజరుగుతుందన్నారు, గ్రామ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తిస్తామన్నారు. భారత్‌లో వైనాట్ ఏపీ పరిస్థితి రావాలన్నారు, ప్రభుత్వం నిర్వహించే క్రీడా సంబురం ఇదన్నారు. విజేతలు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారు. జనవరి1వ తేది నుంచి పెన్షన్ పెంపు కార్యక్రమం ఉంటుంది. ఇచ్చినమాటప్రకారం రూ.3000 పెన్షన్ పెంపు అందిస్తామన్నారు. అవ్వా తాతలు, వితంతువులకు రూ.మూడు వేల పెన్షన్‌ను వచ్చే జనవరి నుంచి ఇచ్చిన మాట ప్రకారం ఇస్తామన్నారు. నెలకు రూ.2వేల కోట్లు భారం చిరునవ్వుతో భరిస్తున్నామన్నారు. జనవరి10 నుంచి జనవరి20వరకు వైఎస్సార్ చేయూత అందిస్తామన్నారు. రూ.19వేలకోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు. జనవరి 10 నుంచి జనవరి 20 వరకు వైఎస్సాఆర్ చేయూ తను అందిస్తామన్నారు. రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు. జనవరి 20 నుంచి 30వరకు వైఎస్సార్ ఆసరా ఇస్తామన్నారు, ఇప్పటికే మూడు దఫాలుగా ఆసరా ఇచ్చామన్నారు. పొదుపు సంఘాలకు మొత్తంగా రూ.31వేలకోట్లు అందిస్తున్నా మన్నారు. రాష్ట్రం మళ్లీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా, ధీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వైఎస్సార్సీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు. 2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు. వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు. ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్నారు. 53 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షరాలతో లిఖించేలా పాలన అందించామన్నారు. మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మూడురాజధానుల ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న నమ్మకంతోనే ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైకాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయి నుంచి ఎంఎల్‌ఏలు తదితర ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా సిఎం జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ కార్యకర్తలంతా నా కుటుంబ సభ్యులేనన్నారు. 52 నెలల పాలనలో వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చామన్నారు. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒకరు ఉండేలా వలంటీర్ వ్యవస్థను తీసుకునివచ్చామన్నారు. మేనిఫేస్టోలో చెప్పిన విధంగా 99శాతం హామీలను నేరవేర్చామన్నారు.

వైఎస్ జగన్ అంటే మాట నిలబెట్టుకుంటాడని నిరూపించుకున్నామన్నారు. వ్యవస్థలోగాని, పాలనలోగాని ఇన్నిమార్పులు తెచ్చిన పార్టీలేదన్నారు. ఫిబవరిలో వైఎస్సార్సీ మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళదామన్నారు. మార్చిలో ఎన్నికలకు సన్నద్ధమవుదా మన్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులంతా గ్రామ స్థాయి నుంచే మమేకమవ్వాలన్నారు. నేతలు, కార్యకర్తలు కలిసి కట్టుగా అడుగులు వేయాలన్నారు. రాబోయేది పేదవాడికి, పెత్తందార్లుకు మధ్య యుద్ధ మన్నారు.



విజయదశమి రోజున పలువురు మంత్రులు, సైనికాధికారులతో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## జనసేన-టిడిపి ఉమ్మడి ఎన్నికల ప్రణాళికకు

# వైఎస్సార్సీ గట్టి ఝలక్!

**విజయవాడ.,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పవన్ జనసేన. టిడిపిలు కలిసి నవంబరు 1 ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను అమలు చేస్తామని ప్రకటించాయి. 160 వాగ్దానాలు, రోజులు, సీట్లు అనే రీతిలో ఆ పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. ఒక రకంగా జనసేన కూటమికి జనసేన నాయకత్వం వహించే దిశలో అడుగులు వేస్తున్నారు. ఈ పార్టీ నవంబరు1 మ్యానిఫెస్టోకు దీటుగా ఇప్పుడున్న సంక్షేమ కార్యక్రమాలను అధికార పార్టీ ప్రజలకు వివరిస్తునే, 160 రోజుల్లో ఎన్నికల వాగ్దానంలో అమలు చేయాల్సిన 3శాతం హామీలను వివరిస్తుంది. జనసేన నేత ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీక విద్య వద్దనడం, యూట్యూబ్‌చూస్తే అందరికి ఇంగ్లీషు వస్తుందనడం, గ్రామ వాలంటీర్లపై వెనక్కి తగ్గకుండా సంక్షేమ పథకాలు ఎత్తివేయాలనడం వంటి అంశాలను ఫోకస్ చేస్తుంది. టిడిపి-జనసేన ఇబ్బందిపెట్టే ప్రచార అస్త్రం అందుబాటులోకి తీసుకుని వస్తోంది. వైకాంగ్రెస్ సామాజిక సాధికార యాత్రల్లోను పవన్ ప్రభుత్వం అభివృద్ధి పథకాలుపైచేసిన కామెంట్స్, అమరావతి ఇళ్ల స్థలాలను పేదలకు కేటాయించడంపై వ్యంగ్యాస్త్రాలకు అడ్డకట్టవేసే వ్యూహం అమలు చేస్తోంది.

# ఆదాయం వృద్ధి

≫ చేయాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద, గ్రామసచివాలయాల వద్ద సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని రీతిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. వీటి అమలుకు అడ్డంకులు లేకుండా ఉండాలంటే ఖచ్చితంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించే శాఖల్లో అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకత ఉండాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ప్రభుత్వం ఆదాయ వనరులను సమకూర్చుకునే మార్గంలో పలు కీలకచర్యలు తీసుకుంటుందన్నారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లోకూడా దిశ చట్టం మాదిరిగానే నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. రాష్ట్రానికి ఆదాయ వనరులు అందించే శాఖలపై సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోకి నకిలీ చలాన్లు ఎలా వచ్చాయని, ఏసిపి దాడులు చేస్తే తప్ప ఈ వ్యవహారం వెలుగులోకి రాలేదన్నారు. గ్రామ సచివాలయాల ఉద్యోగులకు సంబంధించి క్షేత్రస్థాయి నుండి ఇంటిలిజెన్స్ సమాచారాన్ని తెప్పించుకోమని, అవినీతిని నిర్మూలించడానికి సరైన ఎస్ఓపీలను తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. కేవలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే కాదు, అన్ని కార్యాలయాల్లో చలానాల చెల్లింపు ప్రక్రియలను పరిశీలన చేయాలని ఆదేశించారు. మీ-సేవల్లో పరిస్థితులపై కూడ పరిశీలన చేయాలని సిఎం ఆదేశించారు. కనీసంగా వారం-పది రోజులకు ఒకసారి అధికారులు సమావేశం కావాలన్నారు. ఆదాయవనరులు, పరిస్థితులపై సమీక్ష చేయాలని ఆయన ఆదేశించారు. మద్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని ఆయన అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. అవినీతి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యనిర్వాహక వ్యవస్థలో జవాబుదారీతనంతో పాటు పారదర్శకత, నిబద్ధత ఉండాలని స్పష్టీకరించారు.

# గాజాపై భూతల మెరుపుదాడి.. లక్ష్యాలను ఛేదించి తిరిగి వచ్చిన ట్యాంకులు!

**రఫా, అక్టోబరు 26 :** గాజాపై దండయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇజ్రాయెల్ అందుబాటులోని లక్ష్యాలపై స్వల్పస్థాయిలో మెరుపు దాడులు చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ ట్యాంకులు గాజాలో చొరబడి.. తిరిగి వెనక్కి వచ్చాయి. గాజాపై దండయాత్ర చేసేందకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్న ఇజ్రాయెల్.. ఆ దిశగా మెల్లగా అడుగు ముందుకు వేసింది. ఉత్తర గాజాలోని పలు ప్రాంతాలపై బుధవారం అర్ధరాత్రి స్వల్పస్థాయిలో భూతలదాడి చేసింది. హమాస్‌కు సంబంధించిన మొత్తం 250 స్థావరాలపై బుధవారం దాడుడు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం పేర్కొంది.

మౌలిక సదుపాయాలు, కమాండ్‌సెంటర్లు, సొరంగాలు, రాకెట్ లాంచర్లే లక్ష్యంగా ఇవి జరిగాయని తెలిపింది. గాజలో ఇంధనం నిండుకుపోయిందని ఐరాస హెచ్చరికలు చేసిన కొన్ని గంటల్లోనే ఈ దాడులు జరగడం గమనార్హం. ఇజ్రాయెల్ సేనలు గాజాపై భూతల దాడులకు దిగడం ఇది రెండోసారి. గాజాలో మిలిటెంట్ల స్థావరాలపైనే దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించి. అత్యధిక జనసాంద్రత కలిగిన గాజాలో పౌర నివాసాల నుంచే ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఐడీఎఫ్ ఆరోపించింది. నివాసాల మధ్యే రాకెట్ లాంచర్లు ఉన్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో మిలిటెంట్ల మౌలిక సదుపాయాలు, యాంటీ ట్యాంక్‌క్షిపణి ప్రయోగ స్థావరాలపై దాడులు చేశామని తెలిపింది.

అయితే, ఈ దాడుల్లో ఇరువైపుల ప్రాణనష్టానికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలియరాలేదు. మరోవైపు గాజపై స్వల్పస్థాయి భూతల దాడులకు ఉపక్రమించిన సమయంలో అటు దక్షిణ భాగంలోని ఖాన్ యూనిస్ పట్టణంలోని ఓ నివాస భవనంపై గగనతల దాడి జరిగింది. ఇజ్రాయెల్ వాయూసేన దీన్ని జరిపినట్లు సమాచారం ఈఘటనలో గాయపడినవారందన్నీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆ భవనంలో 75 మంది నివాసమున్నట్లు సమాచారం ప్రాణనష్టం గురించి తెలియరాలేదు.

ఇదిలా ఉంటే, గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న ప్రతిదాడుల్లో ఇప్పటి వరకు 6500 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. అంతకు ముందు హమాస్ ఉగ్రవాదులు జరిపిన మెరుపు దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన 1400మంది చనిపోయారు. సుమారు120 మందికిపైగా ఇజ్రాయెల్‌పౌరులు హమాస్ ఉగ్రవాదుల చెరలో బందీలుగా ఉన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:26/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 374685
2nd Prize Rs.7000/- 61181
3rd Prize Rs.3500/-
01813 23454 32571 37608 42728
46839 50791 62789 69558 80713
4th Prize Rs.200/-
0595 1308 4016 4958 5212 7553 7936
9222 9679 9935
5th Prize Rs.100/-
0280 0606 1323 2330 5295 6386 6680
8350 9577 9930
6th Prize Rs.50/-
0252 2053 3657 4642 5982 7519 8960
0537 2161 3783 4680 6006 7687 8984
0647 2162 3873 4739 6031 7865 9162
0654 2227 3973 5065 6043 7871 9261
0758 2260 3987 5125 6447 7884 9513
0775 2314 4162 5139 6509 8237 9515
0949 2489 4174 5154 6671 8289 9584
1161 2526 4214 5164 6691 8322 9594
1396 2575 4230 5234 6918 8358 9731
1665 2609 4254 5457 7016 8444 9791
1745 2823 4281 5500 7118 8480
1775 3172 4298 5588 7147 8537
1814 3291 4311 5854 7180 8591
1829 3292 4480 5890 7221 8593
1972 3380 4621 5973 7430 8736

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 223341
2nd Prize Rs.7000/- 57037
3rd Prize Rs.3500/-
01232 29335 29349 43717 45564
59325 76562 86503 91029 98429
4th Prize Rs.200/-
2041 2363 2494 3834 5685 7666 7879
8874 8916 9188
5th Prize Rs.100/-
1332 2056 2132 3046 4896 5150 6204
7203 7850 9250
6th Prize Rs.50/-
0056 0939 2224 3800 5451 6799 8599
0081 1003 2298 3887 5531 7127 8790
0143 1071 2374 3969 5556 7199 8840
0180 1107 2448 4238 5677 7316 9184
0205 1158 2648 4305 5703 7381 9303
0251 1195 2667 4347 5756 7708 9388
0393 1292 2676 4355 5769 7733 9607
0423 1350 2851 4455 5940 8020 9640
0542 1445 2882 4480 6053 8105 9717
0602 1485 2886 4941 6126 8337 9914
0618 1505 3093 5015 6135 8389
0620 1754 3171 5163 6146 8449
0648 1774 3506 5196 6383 8456
0800 1953 3668 5211 6423 8493
0847 2219 3786 5270 6609 8568

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:26/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 938970
2nd Prize Rs.7000/- 63321
3rd Prize Rs.3500/-
13659 26234 31151 36064 41136
65377 69602 69962 72679 76947
4th Prize Rs.200/-
1695 3686 4751 5637 5936 6403 8075
8091 9738 9750
5th Prize Rs.100/-
3316 4139 4598 5332 5551 6446 6741
9609 9643 9647
6th Prize Rs.50/-
0396 1817 3493 4415 5692 7356 8728
0478 1942 3529 4421 5849 7398 8864
0530 1949 3583 4422 5867 7400 8876
0652 2010 3669 4471 5959 7437 8943
0713 2510 3730 4586 6143 7588 8982
0724 2620 3821 4800 6411 7983 9059
0872 2677 3841 5053 6439 8005 9065
0898 2686 4030 5154 6518 8029 9132
0937 2940 4163 5168 6542 8196 9417
0957 3011 4183 5224 6833 8214 9799
1125 3099 4203 5324 6919 8344
1134 3116 4310 5342 7035 8353
1172 3134 4325 5441 7128 8399
1340 3244 4331 5514 7286 8472
1605 3399 4414 5684 7307 8707

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 656594
2nd Prize Rs.7000/- 25204
3rd Prize Rs.3500/-
19586 37774 39140 55809 63129
70341 75914 76713 82892 86758
4th Prize Rs.200/-
1285 2162 2691 3716 5455 6413 7820
8125 8363 9959
5th Prize Rs.100/-
1645 2157 2198 2341 4983 6046 7146
8449 9545 9711
6th Prize Rs.50/-
0042 1273 2993 4130 5785 7001 8945
0152 1299 3007 4188 5973 7171 9034
0204 1314 3059 4213 6030 7195 9077
0273 1395 3071 4409 6142 7427 9221
0276 1424 3159 4485 6152 7482 9401
0292 1534 3230 4608 6203 7685 9510
0333 1918 3540 4615 6245 7779 9565
0568 2024 3579 4821 6299 8035 9651
0708 2095 3583 5060 6366 8055 9802
0906 2106 3656 5142 6443 8135 9921
0957 2107 3717 5243 6454 8410
1062 2131 3780 5409 6571 8441
1091 2269 4024 5554 6639 8480
1095 2380 4045 5575 6777 8912
1133 2619 4095 5678 6958 8923

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:26/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 134402
2nd Prize Rs.7000/- 64221
3rd Prize Rs.3500/-
03624 07547 08564 41718 53372
61132 68640 72459 97067 99454
4th Prize Rs.200/-
0069 0404 1714 1809 2693 6292 6964
7705 7889 9604
5th Prize Rs.100/-
0953 2825 3959 4994 5693 5703 6053
8008 8525 9249
6th Prize Rs.50/-
0144 1612 3192 4749 6327 7851 9155
0178 1676 3199 4797 6542 7939 9291
0432 1979 3477 4888 6653 8033 9357
0464 2047 3535 5129 6658 8063 9429
0544 2208 3578 5182 6688 8226 9539
0634 2294 3670 5184 6954 8260 9602
0877 2366 3690 5263 7070 8324 9753
0977 2501 3861 5336 7076 8403 9854
0986 2613 3913 5449 7137 8410 9921
1310 2649 4188 5494 7228 8488 9997
1329 2711 4295 5542 7237 8643
1389 2923 4403 5598 7778 8785
1405 2978 4452 5626 7803 8871
1493 3019 4551 5795 7812 8874
1539 3183 4711 6205 7832 8914

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 513858
2nd Prize Rs.7000/- 43042
3rd Prize Rs.3500/-
02233 11441 22931 36627 44231
60431 83901 86471 97557 99805
4th Prize Rs.200/-
0705 2570 3076 3239 3368 3395 4586
5874 7979 9321
5th Prize Rs.100/-
1260 1597 2436 2831 3555 3681 3739
5071 6300 7627
6th Prize Rs.50/-
0128 1511 3633 5073 6277 7482 8474
0224 1567 3678 5091 6342 7768 8719
0305 1658 3924 5178 6423 7811 8936
0309 1880 3948 5200 6435 7834 9003
0619 2272 3973 5272 6453 7874 9149
0662 2438 4063 5385 6577 7893 9253
0840 2622 4313 5428 6668 7982 9337
0866 2775 4353 5611 6759 8097 9424
0981 2843 4401 5618 6869 8116 9541
1087 2857 4429 5706 7214 8118 9854
1094 3205 4584 5777 7232 8313
1099 3266 4616 5856 7246 8356
1175 3299 4728 5890 7288 8382
1243 3464 4901 6079 7289 8385
1296 3465 5033 6270 7301 8444

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:26/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 858305
2nd Prize Rs.7000/- 42732
3rd Prize Rs.3500/-
29848 32867 52435 57769 68775
71221 73150 74405 75501 81612
4th Prize Rs.200/-
0765 1045 1111 1521 5336 6629 6813
8122 8207 9585
5th Prize Rs.100/-
0221 0888 3278 4840 6289 6935 7820
7935 8022 8839
6th Prize Rs.50/-
0454 1761 2890 4519 5660 7367 8835
0500 1769 2985 4567 5673 7573 8838
0665 1919 3141 4665 5952 7685 8910
0808 2027 3260 4770 6101 7895 8916
0829 2048 3336 4805 6198 7926 9149
0852 2119 3389 4808 6246 7957 9292
0960 2191 3400 4876 6311 8026 9446
1058 2295 3447 4934 6605 8042 9457
1156 2333 3555 4948 6671 8268 9498
1220 2476 3699 5039 6673 8295 9973
1336 2521 3756 5048 6736 8317
1430 2723 4155 5181 6833 8379
1475 2728 4185 5229 6930 8427
1510 2739 4221 5528 7103 8474
1535 2806 4258 5653 7184 8820

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 965811
2nd Prize Rs.7000/- 71315
3rd Prize Rs.3500/-
07223 16396 20035 24632 45494
45513 53985 77576 82387 90712
4th Prize Rs.200/-
0423 1072 1779 3134 4874 5514 6654
7411 8158 8823
5th Prize Rs.100/-
0273 1584 2108 2587 3646 5657 6791
8199 8595 9613
6th Prize Rs.50/-
0018 1483 3275 4338 6224 7844 9379
0058 1705 3312 4485 6274 7962 9438
0140 1913 3357 4626 6389 8037 9465
0310 1925 3489 4755 6395 8113 9558
0312 2156 3511 4787 6466 8151 9679
0393 2197 3516 4801 6574 8233 9849
0400 2256 3545 4884 7194 8269 9850
0428 2349 3628 5313 7215 8283 9902
0928 2438 3703 5588 7269 8420 9940
0942 2723 3752 5955 7350 8634 9956
1030 2741 3802 5970 7383 9059
1083 2811 4000 5999 7415 9079
1135 3112 4193 6067 7662 9103
1189 3145 4283 6069 7687 9173
1435 3273 4314 6134 7767 9246

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:26/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 164650
2nd Prize Rs.7000/- 45205
3rd Prize Rs.3500/-
09341 14549 20561 30543 59837
65357 65731 65937 76914 93123
4th Prize Rs.200/-
0509 0753 1816 2436 2697 4100 4748
5888 6410 9163
5th Prize Rs.100/-
1773 3333 4273 4668 5534 6206 6907
8110 8221 9929
6th Prize Rs.50/-
0157 1881 3117 4181 5314 6680 7964
0326 1897 3154 4271 5395 6711 8132
0330 1929 3303 4276 5544 6820 8150
0451 2226 3305 4396 5628 6913 8252
0466 2255 3336 4578 5655 6915 8727
0505 2411 3406 4617 5707 7007 8929
0657 2503 3575 4623 5781 7037 9176
0690 2666 3739 4729 5855 7193 9291
0776 2700 3786 4770 5927 7229 9544
0882 2928 3813 4901 6113 7371 9705
1329 2937 3851 4948 6127 7378
1393 2959 3949 4991 6213 7461
1448 2991 3967 5049 6352 7602
1534 3062 4108 5233 6433 7780
1729 3081 4180 5257 6650 7894

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 757672
2nd Prize Rs.7000/- 54126
3rd Prize Rs.3500/-
05319 28063 31704 36237 40071
50192 53757 57863 67754 71227
4th Prize Rs.200/-
0966 1912 2006 5114 6062 6197 7852
9123 9405 9510
5th Prize Rs.100/-
1861 2162 4017 4440 4983 5283 6488
6552 7557 8140
6th Prize Rs.50/-
0309 1619 3308 4922 6039 7379 8542
0338 1644 3413 4934 6151 7459 8582
0396 1775 3432 4987 6320 7467 8808
0451 1883 3452 4998 6345 7526 9111
0476 1884 3480 5082 6401 7563 9124
0537 2091 3656 5111 6564 7666 9137
0559 2105 3696 5128 6708 7890 9139
0758 2169 3736 5232 6917 7913 9204
0895 2202 4031 5287 7013 8010 9289
0943 2534 4086 5315 7061 8025 9735
1038 2675 4115 5335 7072 8155
1166 2810 4425 5655 7102 8187
1425 2924 4504 5756 7152 8314
1445 3072 4546 5886 7204 8327
1485 3187 4618 5892 7375 8489

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:26/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 436525
2nd Prize Rs.7000/- 93352
3rd Prize Rs.3500/-
25248 25366 36236 47314 58161
58894 69191 69872 82248 82520
4th Prize Rs.200/-
2209 3214 4330 5469 5912 6240 6588
6896 8612 9547
5th Prize Rs.100/-
0324 1656 2335 2797 3312 3607 4902
6320 6558 8691
6th Prize Rs.50/-
0006 1692 2875 4500 6845 8031 9240
0019 1822 2991 4709 6931 8132 9402
0189 1940 3118 4856 7116 8315 9416
0247 1983 3121 5002 7198 8374 9421
0271 2092 3134 5008 7350 8519 9490
0403 2185 3227 5224 7437 8608 9562
0690 2232 3473 5329 7483 8652 9607
0724 2374 3636 5611 7557 8794 9654
0873 2378 3660 5656 7597 8811 9674
0969 2444 3723 5742 7679 8917 9921
1068 2601 3763 5950 7800 8918
1143 2614 3884 5952 7802 9104
1144 2675 3924 6034 7890 9108
1229 2758 4041 6143 7960 9120
1279 2805 4202 6254 7967 9152

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 681889
2nd Prize Rs.7000/- 57983
3rd Prize Rs.3500/-
13608 24634 35571 46438 57334
68885 79103 81205 92465 92956
4th Prize Rs.200/-
0900 1183 1490 3016 3678 3831 5668
6354 8008 9514
5th Prize Rs.100/-
0115 1186 2425 2643 2739 5279 7106
8288 8939 9325
6th Prize Rs.50/-
0322 1448 2840 4409 5438 7096 8993
0342 1468 2986 4464 5457 7222 9114
0521 1549 3079 4500 5661 7349 9252
0555 1790 3124 4517 5683 7416 9424
0674 1811 3133 4712 5761 7483 9499
0693 1858 3150 4737 5819 7551 9523
0710 1962 3185 4785 6452 7735 9722
0789 2131 3403 4895 6572 7832 9737
0853 2229 3584 5028 6594 8238 9873
0989 2232 3734 5099 6686 8388 9962
1088 2356 3821 5121 6743 8490
1198 2364 3834 5210 6787 8491
1411 2630 3864 5215 6986 8571
1426 2673 4121 5251 6998 8832
1447 2749 4345 5270 7047 8872

# 13 మంది మృతి

≫ జించిన వారిలో ఒక చిన్న పాప, ముగ్గురు మహిళలు, 9 మంది పురుషులు ఉన్నారని, మృతులు ఎపిలోని గోరంట్లకు చెందిన వారని, బెంగళూరులోని హోంగసంద్రంలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారని, దసరా పండుగకు సొంతురికి వచ్చి మళ్లీ బెంగళూరుకు వెళ్తుంగడా ఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు.

చిక్‌బళ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు హరిజన నరసింహులు (45) కల్లగేరి గ్రామం, డ్రైవర్ వెంకటనారాయణ(51) నవాబుకోట గ్రామం, ఓబులదేవర చెరువు మండలం, వెంకటసుబ్బమ్మ(48) నవాబుకోట గ్రామం, ఓబులదేవర చెరువు మండలం, మంగళమూర్తి(42) మార్గాని గుంట్ల, కర్నాటక, బోయ వెంకటాద్రి (27) వానవోలు గ్రామం, గోరంట్ల మండలం, బోయ లక్ష్మి (23) వానవోలు గ్రామం, గోరంట్ల మండలం, నేసే అరుణ (38) చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల మండలం, సాయి (7) చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల మండలం, పవన్ కొత్తచెరువు, సుబ్బమ్మ (66) బెంగళూరు, నారాయణప్ప (50) మరకుంటపల్లి, గొల్ల శాంతమ్మ (37) గొనిపెంట, పెనుగోండ మండలం, గొల్ల రజవర్ధన్ (15), శంకరప్ప, గోనిపెంట పునుగోండ మండలాలకు చెందిన వారు మృతి చెందినట్లు వారు తెలిపారు.

# మళ్లీ మునిగిన 'గండి పోచమ్మ'

≫ పట్టడంతో ఆలయం బయటపడింది. దాంతో అధికారులు ఆలయాన్ని శుభ్రం చేయించి దసర ఉత్సవాలతో పాటు భక్తులకు దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని ఏర్పాట్లు చేస్తుండగా ఆకస్మిక వరద కారణంగా 23 తేది నుండి మళ్లి ఆలయం వరద నీటిలో మునిగిపోయింది. డి.రావిలంక నుండి దండంగి గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారిపై సైతం నీరుచేరింది. సీతానగరం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. సీతపల్లి వాగుకుసైతం వరద పోటెత్తింది. అలానే కూనవరం వద్ద గోదావరి నదిలో ఇసుక తిన్నెలు కనిపించే ప్రాంతంలో కూనవరం-రుద్రంకోట గ్రామాల మధ్య ఇసుక తిన్నెలు మునిగిపోయాయి. అలానే ఆ వరద ప్రభావంతో పోలవరం వద్ద బ్యాక్ వాటర్ సైతం కొంతమేర పెరగటంతో దేవిపట్నం మండలంలోని గండిపోచమ్మ ఆలయంలోకి నీరు చేరింది. దాంతో అమ్మవారి దర్శనానికి అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం అమ్మవారి ఆలయం సగభాగం నీటిమునిగిన దృశ్యాన్ని ఫోటోలో చూడవచ్చు.

# తప్పుడు కేసులకు భయపడొద్దు

≫ పోతున్నాయన్నారు. గత నాలుగన్నరేళ్లలో రాష్ట్రానికి, రాయలసీమకు వైఎస్సార్సీ ప్రభుత్వం, జగన్ పరిశ్రమలు తీసుకురాలేకపోయారని, ఉన్నవి బయటకు తరిమేశారని తెలిపారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు లేవన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం తిరుపతి ఎస్వీయూనివర్సిటీ నుండే ప్రారంభమైందన్నారు. ఆయన ఆదేశాలతోనే బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నానని భువనేశ్వరి తెలిపారు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం గొప్పతనం ఏంటని ప్రశ్నించుకుంటే....అరెస్టులు, కేసులతో వేధించడం ఇందులోనే రాష్ట్రం నంబర్ 1 స్థానంలో ఉందని ఎద్దేవాచేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం కోసం చేయిచేయి కలిపి అందరూ కలసికట్టుగా పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆమె అన్నారు. ఎవరూ భయపడవద్దని, కలసికట్టుగా పోరాడుదామని ఆమె గట్టిగా మహిళలతో కలసి పిలుపునిచ్చారు. చంద్రబాబుపై ప్రజల ఆదరణ మరువలేనిదన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటం ఆగదని, లోకేశ్ యువగళం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఎన్టీఆర్ నుండి పౌరుషం నేర్చుకున్నామని, రేపటి భవిష్యత్తు కోసం పోరాటాలు తప్పవన్నారు. ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తు నాశనమైందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొన్ని నెలల ముందు చంద్రబాబును అక్రమ అరెస్టుచేసి, టిడిపి కేడర్‌ను జగన్ భయపెట్టాలని చూస్తున్నాడని, ప్రజలంతా ఓటును ఆలోచన చేసి వేయండని ఆమె విజ్ఞప్తి చేశారు. నిజం నిలబడాలని ప్రజల ముందుకు వచ్చానని, నిజమే గెలుస్తుందని ఆమె ఆత్మస్థైర్యం వెలిబుచ్చారు.

తిరుపతిలో జరిగిన నిజం గెలివాలి సభకు టిడిపి నాయకులు ఎమ్మెల్సీలు అనురాధ, కంచర్ల శ్రీకాంత్, రాంగోపాల్‌రెడ్డి, నన్నపనేని రాజకుమారి, పనబాక లక్ష్మి, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్రపార్టీ నాయకులు తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్, బొజ్జల సుధీర్, హేమలత, హెలిన్, వి.పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, దంపూరి భాస్కర్‌యాదవ్, యువనాయకుడు రవినాయుడు, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
చతుర్థశి తె.4.17, ఉత్తరాభాద్ర ఉ.9.24,
దు.ఉ.8.22-9.09,
2) మ.12.14-1.00
శుభసమయం ఉ.6.30-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**మిథునం :** వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహన సౌఖ్యం. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. శ్రమకు తగిన ఫలితం.

**కన్య :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం :** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం :** నూతన ఉద్యోగ, విద్యావకాశాలు పొందుతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం :** కొత్త విషయాలు తెలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వాహనసౌఖ్యం.

**మీనం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఫైనాన్స్ స్కీములకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో‌ఠి, హైదరాబాద్

# బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాం..

## -నారా భువనేశ్వరి



మృతిచెందిన వెంకటరమణ కుటుంబానికి రూ.3లక్షల చెక్కును అందిస్తున్న నారా భువనేశ్వరి

**తొట్టంబేడు, అక్టోబరు 26 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ఆగిన గుండెల కుటుంబాలను గురువారం నారా భువనేశ్వరి పరామర్శించారు. 'న్యాయం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని తంగేళ్ళపాళెం, కొణతనేరి, కాసరం గ్రామాల్లో ఆమె పర్యటించారు. తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వారి తల్లి బొజ్జలబృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డిలు వెంటరాగా బాధితుల ఇండ్లకు వెళ్లి ఓదార్చారు. ఈసందర్భంగా ఆమె చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెలు ఆగాయి. అలాంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మాపై, పార్టీపై ఉందని ఆమె వివరించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని భరోసాఇచ్చారు. మండలంలోని తంగేళ్లపాళెం దళితవాడలో నివాసం ఉంటున్న తెలుగుదేశంపార్టీ అభిమాని, క్రియాశీల కార్యకర్త అయిన మోడం వెంకటరమణ (44) కుటుంబానికి తొలుత చేరుకున్న నారాభువనేశ్వరి వెంకటరమణ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులైన సతీమణి, మాజీ ఎంపిటిసి హేమావతి, కుమారుడు హేమకుమార్, కుమార్తె ఉమరాణిలను పరామర్శించి వారికి తామున్నామంటూ భరోసా కల్పించి రూ.3లక్షలు చెక్కును అందించి ఆమెను ఓదార్చారు. మృతుని కుమారుడు, కుమార్తెల చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా తాము చదివిస్తామని తెలిపారు. కొణతనేరి గ్రామానికి చెందిన గాలి సుధాకర్ నాయుడుకు చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి చెక్కును అందించారు. అనంతరం కాసరం గ్రామంలో మృతిచెందిన పరుచూరు వెంకటసుబ్బయ్యగౌడ్ నివాసానికి చేరుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి చెక్కును అందించారు.

**చెక్కుల పంపిణీ..**

తంగేళ్లపాళెం, కొణతనేరి, కాసరం గ్రామాల్లో చంద్రబాబు అరెస్టును చూసి ఆకస్మికంగా మృతిచెందిన కుటుంబాలకు పార్టీ తరపున ఒక్కొక్కరికి రూ.3 లక్షలు చెక్కును చంద్రబాబునాయుడు సతీమణి నారాభువనేశ్వరి వారి కుటుంసభ్యులకు అందించి పార్టీతరపున ఎలాంటి సాయం కావాలన్నా అందిస్తామని భరోసా కల్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

**నాయకులను అనుమతించని సెక్యూరిటీ సిబ్బంది..**

ఉదయం 10.30గంటలకు రావాల్సిన నారాభువనేశ్వరి సుమారు ఒకటిన్నర గంటకు పైగా ఆలస్యంగా రావడంతో నాయకులు ఆమెకోసం వేచి చూశారు. అయితే నాయకులను ఎవ్వరిని అనుమతించకపోవడంతో వారు నిరాశచెందారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ, బొజ్జలరిషితారెడ్డి, మాజీ ఎంపి పనబాకలక్ష్మి, మాజీ ఎంఎల్‌ఏలు సత్రవాడ మునిరామయ్య, ఎస్సీవీనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, రెడ్డివారిగురవారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, సర్పంచ్‌లు చెంచుకృష్ణమనాయుడు, గాలిబాలాజీ నాయుడు, పుత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలిభానుప్రకాష్‌రెడ్డి, ఎస్సీవీదిలీప్, ఎస్సీవీ కిరణ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు మోహన్‌కిషోర్‌నాయుడు, యువత అధ్యక్షుడు శ్రీధర్‌వర్మ, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉమేష్‌రావు, డాక్టర్ పోతుగుంటరాజేష్, సత్రవాడ ప్రవీణ్, గోగినేనిభాస్కర్‌నాయుడు, నారాయణయాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు రేణుకాదేవి, పార్లమెంటు ప్రధాన కార్యదర్శులు శ్రావణి, భారతీ, రాష్ట్ర కార్యదర్శి లీలావతి, సుమతి, దుర్గ, కుమారి, సునీమా, మల్లీశ్వరి, చంద్రమ్మ, వరలక్ష్మిలతో పాటు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోట, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రులు

# అనంతలో బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్

**అనంతపురం, అక్టోబరు 26 ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమలోని శింగనమల నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జనంనుంచి మంచి స్పందన లభించింది. బుక్కరాయ సముద్రం మండలకేంద్రంలో బస్సు యాత్రలో భాగంగా వైఎస్సార్సీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ సక్సెస్ అయింది. బస్సు యాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభ వేదికపైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అగ్రనేతలు, జిల్లా నేతలు ఆసీనులు కావడం గమనించ దగ్గ విషయం. బస్సు యాత్రలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, వైఎస్సార్సీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి లాంటి నేతలు హాజరైనా బస్సులోనే ఉండిపోయారు. వారు వేదికపైకి రాలేదు. బుక్కరాయ సముద్రంలో జరిగిన సభలో వేదికపై రాష్ట్ర డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, మంత్రులు గుమ్మనూరు జయరాం, ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపిలు సురేష్, తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ.. గతంలో రాష్ట్రాన్ని ఎందరో నేతలు పాలిం చారని, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ సామాజిక న్యాయం తీసుకొచ్చారని, సంక్షేమ ఫలాలు సామాన్య జనాలకు అందే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో 11 మంది బిసిలకు, 5 మంది ఎస్సీలకు మంత్రులుగా స్థానం కల్పించి సీఎం వైఎస్ జగన్ రికార్డు సృష్టించారన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు సంగ్రామం జరుగుతోందని, ఇప్పుడు తరహాలోనే సామాన్యులకు కూడా సామాజిక న్యాయం జరగా లంటే మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# 29న పాక్షిక చంద్రగ్రహాణం

## 28న సాయంత్రం తిరుమల ఆలయం మూసివేత

### భక్తులు సౌలభ్యంగా దర్శనం ప్లాన్‌చేసుకోండి



**తిరుమల, అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం కారణంగా ఈనెల 29వతేదీ ఆదివారం తెల్లవారుజామున 4గంటల వరకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మూసివేస్తున్నారు. 28వతేదీ శనివారం రాత్రి 7.05గంటలకు ఆలయ తలుపులు మూసివేయనున్న టిటిడి అధికారులు దాదాపు ఎనిమిదిగంటల పాటు దర్శనాలు కూడా రద్దుచేశారు. 29వతేదీ ఆదవారం తెల్లవారుజామున 3.15గంటలకు ఆలయ తలుపులు తెరుస్తారు. 29వతేదీ తెల్లవారుజామున 1.05 గంటల నుండి 2.22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం పూర్తవుతుంది. ఈ కారణంగా తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని 28వతేదీ సాయంత్రం 6గంటలకు మూసివేస్తారు. 29వతేదీ ఉదయం 9గంటలకు తెరుస్తారు. గ్రహణసమయంలో అన్నప్రసాదాలు పంపిణీ ఉండదు. 28వతేదీ సాయంత్రం సహస్రదీపాలంకార సేవ, వికలాంగులు, వయోవృద్ధుల దర్శనాలను టిటిడి రద్దుచేసింది. 28వతేదీ సాయంత్రం నుండి తిరుమల ఆలయంలో దర్శనాలు ఉండవు గనుక భక్తులు అసౌకర్యానికి గురికాకుండా తమ తిరుమల యాత్ర ప్రణాళిక రూపొందించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

కాగా తిరుపతి పరిసరాల్లో ఉన్న టిటిడి అనుబంధ ఆలయాలు తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, నాగలాపురం ఆలయాలు కూడా చంద్రగ్రహణం కారణంగా 28న మూతబడుతున్నాయి.

# రూ.30 వేలు ఇస్తే చుక్కల భూమిని మామూలు భూమి చేస్తా

## రూ. 20 వేలకు ఒప్పుకోలు...ముందుగా రూ. 5 వేలు ఇవ్వడానికి ఒప్పందం

### ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంటు



**నంద్యాల,అక్టోబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** చుక్కల భూమిని మాములు భూమిగా తయారుచేసి ఇస్తానంటూ అదికూడ తనకు రూ.30 వేలు ఇస్తే చేస్తానని డిమాండ్ చేయగా చేసేది లేక ఆ పేద రైతు రూ.20 వేలకు ఒప్పుకొని ముందుగా రూ.5 వేలు ఇస్తుండగా ఎసిబి డిఎస్పీ వెంకటాద్రి నేతృత్వంలో అవినీతి చేప అయిన కశెట్టి కిరణ్ కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం నంద్యాల జిల్లా రిజిస్ట్రేషన్ అఫీసులో గురువారం చోటుచేసుకుంది. ఎసిబి డిఎస్పీ చెప్పిన వివరాల మేరకు రుద్రవరం మండలం చిత్రేనిపల్లె గ్రామానికి చెందిన చిన్నప్పకు చెందిన 3.20 ఎకరాల భూమి చుక్కల భూమిగా చూపిస్తుండేదని ఆయన చెప్పారు. దీంతో చిన్నప్ప స్పందన కార్యక్రమంలో జూలై 12వ తేదిన కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. దీనిని సహాజభూమిగా తయారుచేయాలని అదేశాలు జారీచేశారు. దీంతో చిన్నప్ప జిల్లా సబ్ రిజిష్టర్ కార్యాలయానికి వినతిపత్రంతో చేరుకున్నారు. అయితే అక్కడ అఫీసుకువెళ్లిన ప్రతి వ్యక్తిని జలగలాగా పీడిస్తున్న జూనియర్ అసిస్టెంటు కిరణ్ కుమార్ కన్ను చిన్నప్పపై పడిందని డిఎస్పీ తెలిపారు. నీ భూమిని మాములు భూమిగా తయారు చేసి ఇస్తాను రూ.30 వేలు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది దీంతో పేద రైతు అయిన చిన్నప్ప ఎట్టకేలకు రూ.20 వేలకు ఒప్పుకోవడం జరిగింది. ఆ డబ్బులు తనవద్ద లేక ఇతరుల వద్ద రూ.5 వేలు అప్పుచేసి జిల్లా సబ్‌రిజిష్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ డబ్బులను తనకు డైరెక్టుగా ఇవ్వవద్దని డ్రైవర్ ప్రకాష్‌రెడ్డి వస్తాడు అతనికి ఇచ్చి పంపాలని కిరణ్‌కుమార్ చిన్నప్పకు సూచించారు. దీంతో చిన్నప్ప మాకార్యాలయాన్ని సంప్రదించడం జరిగిందని డిఎస్పీ చెప్పారు. ఆ రూ.5 వేల డబ్బును రిజిష్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న కూల్‌డ్రింక్‌షాపులో ఇవ్వాలని సూచించడంతో అక్కడ డ్రైవర్‌కు డబ్బులు ఇస్తుండగా అక్కడే మాటువేసిన మేం అతన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని విచారించగా జూనియర్ అసిస్టెంటు అదేశించగా తాను ఈపనిచేశానని ఒప్పుకున్నారని చెప్పారు. దీంతో జూనియర్ అసిస్టెంటును విచారించగా తాను చేసిన తప్పును ఒప్పుకున్నట్లు డిఎస్పీ చెప్పారు. జూనియర్ అసిస్టెంటు కిరణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



## సిఐడి కాల్‌డేటా కేసు

# విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు అరెస్ట్ సమయంలో అక్కడున్న సిఐడి అధికారుల కాల్ డేటా రికార్డుపై దాఖలైన కేసును శుక్రవారానికి విజయవాడ ఎసిబి కోర్టు వాయిదా వేసింది. చంద్రబాబు అరెస్ట్ సమయంలో సిఐడి అధికారులకు ఎవ్వరి నుంచి కాల్స్ వచ్చాయి. ఎవ్వరికి కాల్స్ బయటకు వెళ్లాయనే అంశంపై ఆయన తరపు న్యాయవాదులు ఎసిబి కోర్టులు పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. అరెస్ట్ చేసే సమయానికి ముందు సిఐడి అధికారులు పలువురిని సంప్రదించారని, ఆ వివరాలు తెలిస్తే అరెస్ట్‌లో కీలక విషయాలు బయటపడతాయని చంద్రబాబు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి ఇప్పటికే తీసుకుని వెళ్లారు. దర్యాప్తు సమయంలో కేసుకు సంబంధించి అధికారులు, పలువురిని సంప్రదిస్తుంటారని సిఐడి తరపున న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ విషయంపై కౌంటరు వేసినట్లు తెలిపారు. ఈ పరిణామాల నడుమ ఈ కేసు విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

## -డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

**శింగనమల, అక్టోబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ఆర్సీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల్లో అర్హులందరికీ అవినీతికి, వివక్షతకు తావు లేకుండా పార్టీలకు, కులాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పేర్కొన్నారు. గురువారం శింగనమల నియోజకవర్గ కేంద్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషిని రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వివరించేందుకు సామాజిక సాధికారిక బస్సు యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ తిరుగులేని విజయం సాధిస్తుందన్నారు. అనంతరం మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. బిసిలంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదని, పార్టీలకు బ్యాక్ బోన్ అని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్ని రకాలుగా న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 కచ్చితంగా సాధిస్తామని ఆమె తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేసిన ఘనత దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి 6 హామీలు కూడా అమలు చేయలేదని ఆమె తెలిపారు.

# ప్రజా స్పందన లేకే టిడిపి జిమ్మిక్కులు

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** అధికారాన్ని అడ్డు పెట్టుకుని చంద్రబాబునాయుడు ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి బాగోతం వెలుగు చూసి జైలు జీవితం గడుపుతున్నారని చంద్రబాబు అరెస్టు పట్ల ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో నిజం గెలవాలి పేరిట టిడిపి నేతలు జిమ్మిక్కులు చేస్తున్నారని, అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నగరంలోని పవర్ ఆఫీస్, ఖాజా నగర్‌లో నిర్వహించిన హెల్త్ క్యాంపులను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నాలుగున్నరేళ్ల పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి కోవిడ్ వంటి విపత్తులో కూడా ప్రజలు ఇబ్బంది పడకుండా సుపరిపాలనను అందించారన్నారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల టిడిపి పాలన కొనసాగిందని ఆరోపించారు.

ఐదేళ్ల పాలనలో అడుగడుగునా అవినీతి చోటు చేసుకుందని నాటి పాపాలు శాపాలుగా మారి నేడు రోజుకొక అవినీతి ఆధారాలతో సహా బయటికి వస్తోందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో పక్కా ఆధారాలు లభించడం, కోర్టులు కూడా వాటిని నిర్ధారించడంతో చంద్రబాబు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే వాస్తవాలను కప్పి పుచ్చుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలలో సానుభూతి పొందేందుకు ఎత్తుగడలువేస్తూ, చంద్రబాబు చేసిన అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం టిడిపి నేతలు చేస్తున్నారని విమర్శించారు.

# శ్రీకాకుళానికి చంద్రబాబు చేసిందేమిటి?

## సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



గురువారం ఇచ్ఛాపురంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం), అక్టోబరు 26 ప్రభాతవార్త:** 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాకు చేసిందేమిటని రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికార న్యాయ బస్సుయాత్ర ప్రారంభమైంది. ఇచ్ఛాపురంలో జరిగిన బహిరంగ సభలో ధర్మాన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం 23 సంస్థలను రాష్ట్రానికి కేటాయించిందని 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాకి కనీసం రెండైనా కేటాయించే అవకాశం ఉన్నప్పటికి శ్రీకాకుళంలో ఒక్క సంస్థ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. 32లక్షల ఇళ్ల 12800 కోట్ల రూపాయల వ్యయంతో యజ్ఞంలా ఊళ్లు నిర్మిస్తే కేసులు వేసి అడ్డుకుని సెంటు భూమి ఏ మూలకు సరిపోతుందని ఎద్దేవా చేశారని అన్నారు. ప్రభుత్వంపై విమర్శలకుఅవకాశం లేకపోవడంతో కరెంటు ధరలు పెరిగాయంటూ ఊదర గొట్టడమే తప్పా ఉత్పత్తి మేరకు కాలాగుణంగా ధరలు పెరుగుతాయని అన్ని రాష్ట్రాల్లో కూడా కరెంటు ధరలు పెరిగాయని ఇతర రాష్ట్రాల్లో ధరలు పెరిగినా దానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కారణమంటూ ప్రచారం చేస్తున్నారని అన్నారు. టమాటా ధరలు, ఉల్లిపాయ ధరలు పెరిగినంత మాత్రాన చంద్రబాబు అధికారంలోకి వస్తే ధరలేమైనా తగ్గిస్తారా అని ప్రశ్నించారు. 29 రాష్ట్రాల్లో ఏ ముఖ్యమంత్రి అయినా ధరలు తగ్గించారా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధిపై, సంక్షేమంపై విమర్శలు చేసేందుకు వీలు లేకపోవడంతో ఉల్లిపాయ, టమాటా, కరెంటు ధరలు పెరిగాయని మాత్రమే ఎన్నికల ప్రచారంలోకి వస్తారని ప్రతి ఒక్క కార్యకర్త దీనిపై ప్రశ్నించి నిలదీయాలని కోరారు.

మూలతోట పోర్టు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. త్వరలోనే శ్రీకాకుళానికి ప్రపంచంతో అనుసంధానం ఏర్పడుతుందని చెప్పారు. మరో మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కనీసం లక్ష రూపాయలైనా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమం పేరుతో అందలేదని చెప్పగలరా అంటూ ఛాలెంజ్ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడులు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. కిడ్నీ వ్యాధులపై రీసెర్చ్ చేసేందుకు 200 కోట్ల రూపాయలతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తయ్యిందని మరో 700 కోట్ల రూపాయలతో ఇంటింటికి తాగునీటి పథకం కిడ్నీ బాధిత మండలాలకు చేపడుతున్నారని ఇంత పెద్ద మొత్తంలో ఏప్రభుత్వం అయినా అభివృద్ధి చేసిందా అంటూ ప్రశ్నించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమన్యాయం చేశారని అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం వద్ద వాహన పూజ చేసి బస్సుయాత్ర ప్రారంభించారు. నరసన్నపేట వరకు ర్యాలీ నిర్వహించారు. టెక్కలి వద్ద సన్మానం చేసి యాత్ర కొనసాగింది. పలాసలో భోజన విరామం అనంతరం బూరగాం వద్ద నాడునేడు పాఠశాలను పరిశీలించి అనంతరం ఇచ్ఛాపురం చేరుకుంది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖామంత్రి, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ బొత్స సత్యన్నారాయణ, ఉమ్మడి విశాఖ జిల్లా కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు కళావతి, గొర్లె కిరణ్‌కుమార్, కంబాల జోగులు, రెడ్డిశాంతి, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్, వరుదు కళ్యాణి, నర్తు రామారావు, కుంబ రవి బాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి కార్యాలయాల్లో ఇక ముఖ ఆధారిత హాజరు విధానం

## ఉద్యోగుల్లో క్రమశిక్షణ, పనిసామర్థ్యం పెంపు


**తిరుమల, అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్ని విభాగాల కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరుకు సంబంధించి ముఖ ఆధారిత హాజరు విధానం (ఫేసియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్)అమలవుతోంది. టిటిడిలో పనిచేస్తున్న 8వేలమంది శాశ్వతఉద్యోగులు, 10వేల మందికిపైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరూ వారివారి షిఫ్టులవారీగా విధులకు హాజరవుతుంటారు. ఇప్పుడు వీరందరికీ ముఖ ఆధారిత హాజరును అమలుచేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగుల్లో క్రమశిక్షణ, పనిసామర్థ్యం పెరుగుతుందని భావిస్తున్నారు. తిరుమల, తిరుపతిలోని అన్ని టిటిడి కార్యాలయాలతోబాటు విద్యా సంస్థలు, స్విమ్స్, బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, పద్మావతి మహిళ వైద్యకళాశాల, సెంట్రల్ ఆస్పత్రి, అశ్వనీ ఆస్పత్రి ఇతరత్రా ఆస్పత్రులు, ఇతర విభాగాల్లోనూ ముఖ ఆధారిత హాజరును అమలుజరగనుంది. ముఖ ఆధారిత హాజరు విధానాన్ని లాంఛనంగా గురువారం ఉదయం



తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. తొలిరోజే ఈ విధానం వల్ల పలువురు ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఐటి జిఎం సందీప రెడ్డి, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఉద్యోగులు పాల్గొన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల, నవరాత్రిబ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత రెండురోజుల్లోనే ఉద్యోగుల హాజరుపై ఈ నూతన విధానం అమలుచేయం విశేషం.

# ఉట్టెక్కిన ఉల్లి ధరలు



**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉల్లి లేనిదే జిహ్వా తృప్తి చెందంటారు. సమవర్తిలా ఈ వంటక వినియోగ ఉల్లి అందరికి అవసరమైన నిత్యావసరవస్తువు. ఈ ఉల్లి ధరలు ఆంధ్రాతో సహా తెలుగురాష్ట్రాల్లో ఆకాశాన్ని అంటుతున్నాయి. గత కొద్ది రోజులుగా నిత్యం ఉల్లి ధరలు పెరుగుతున్నాయి. రిటైల్ మార్కెట్లో సైజుతో పనిలేకుండా ఉల్లి పాయల ధరలు కిలో రూ.60 నుంచి రూ.86 వరకు విక్రయిస్తున్నారు. ఇక సూపర్ మార్కెట్లు, ఇతర మాల్స్‌లో అయితే కిలో నికరంగా రూ.90 వరకు పలుకుతుంది, ఇక రైతు బజారుల్లో సైతం ప్రాంతాల వారిగా ఉల్లిధరలు ఉంటున్నాయి. వీటిలో కిలో ఒక్కింటి ఉల్లి ధర రూ38 నుంచి రూ.46 వరకు పలుకుతుంది. వినియోగదారులకు ఇక్కడ కిలో నుంచి రెండు కిలోల వరకు పరిమితంగా ఇస్తున్నారు. కార్పోరేట్ వాణిజ్యరంగంలో వ్యాపారపరంగా డిమాండ్ ఉన్న చిన్న ఉల్లి ధరలు మధ్యతరగతి కుటుంబాల జీవనానికి తగినట్లుగానే కిలో రూ.100వరకు పలుకుతున్నాయి. సాధారణ పరిస్థితుల్లో అక్టోబరు, నవంబరు నెలల నుంచి ఉల్లిధరలు పూర్తిగా వినియోగదారునికి అనుకూల రీతిలో ఉంటాయి.

అయితే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వాతావరణ అననుకూల పరిస్థితుల కారణంగా లోడ్ దిగుబడి కాకపోవడంతో ధరలు పెరిగాయంటున్నారు. ఆంధ్రాకు ప్రధాన ఉల్లి ఉత్పత్తిదారుగా ఉన్న కర్నూలులో వాతావరణ అననుకూలత, దసరాసెలవుల ప్రభావం ఉందంటున్నారు. ఇక్కడనుంచి ఉల్లిఎగుమతులు సరిగ్గా అవసర సమయంలో పండుగ సీజన్‌లో ఆగడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. మరో వారంలో ఉల్లిధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

వార్త

న్యాయాన్ని, సుఖ సంతోషాల్ని, మనిషిలోని దైవత్వాన్ని అన్నింటినీ యుద్ధం నాశనం చేస్తుంది.

–ఛార్లెస్ సమ్నర్

# స్థానిక సంస్థలకు మోక్షమెప్పుడు?

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యం స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారతరాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు స్థానికసంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. కొత్త అధికారాల సంగతి దేవుడెరుగు. చట్టంలో ఉన్న అధికారాలు కూడా ఇవ్వకపోవడం అటుంచి రానురాను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవమర్యాదలు తగ్గిపోతున్నాయేమోననిపిస్తున్నది. వాస్తవంగా పంచాయతీరాజ్‌వ్యవస్థ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ పతన అవస్థకు చేరుకుంటున్నదని ఎందరో ప్రజాస్వామ్యవాదులు, రాజకీయనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతంగా చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే మరోకపక్క నిధులు, విధులు అప్పగించకుండా స్థానిక సంస్థల ప్రతినిధులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుబెట్టినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందువల్లనే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు రాజకీయనాయకులే పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్ర ఉంది. దాదాపు రెండువేల సంవత్సరాల క్రితం నుండే చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. సాధారణంగా ఆ గ్రామసభల నిర్ణయాలే అమలు చేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపు వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్య్రం తర్వాత మన నేతలు కూడా ఆవైపు దృష్టిసారించారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలోనే కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంత కాలం జరిగిన తర్వాత అవిఏమేరకు లక్ష్యసాధనలో గ్రామీణులకు ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలతో అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన కమిటీని వేశారు. ఆ బృందం సమగ్రంగా అధ్యయనం చేసి 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు వేశారు. ఎన్నో అధ్యయనాలు జరిగాయి. మార్పులు, చేర్పులు జరిగాయి. ఇప్పటివరకు ఆ స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వలేదని చెప్పొచ్చు. అంతేకాదు దేశవ్యాప్తంగా ఒకే తరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే30నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఆ చట్ట ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి వ్యవస్థను గందరగోళానికి నెట్టేశారు. కానీ ఆ చట్టప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు కూడా ఇవ్వడానికి పాలకులకు నేటికీ మనసు ఒప్పడంలేదు. మరోకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, ఆస్పత్రి కమిటీలు అంటూ కమిటీల మీద కమిటీలు వేస్తూ పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాంగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వలంటరీ వ్యవస్థను నెలకొల్పడంతో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి ఉద్దేశించిన అనేక పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. అభివృద్ధి పనులకు నిధులు లేక, ప్రజాసమస్యలు తీర్చలేక, ప్రజలకు జవాబుచెప్పుకోలేక స్థానిక సంస్థల ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కొన్ని గ్రామాల్లో గ్రామీణుల ఒత్తిడి తట్టుకోలేక అప్పుతెచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించి తిరిగి చెల్లించలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలుకూడా చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రాన్ని నిలదీసే రాష్ట్ర పాలకులు చట్టప్రకారం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు, విధులు కేటాయించాలి. అప్పుడే గాంధీజీ ఆశించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

మనిషి ఎదగడానికి ఇరవై ఏళ్లుగాని, ఇంకా ఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెకండ్ల యుద్ధం చాలు.




కింగ్ బడోయిన్

మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.



రొనాల్డ్ రోస్

## ప్రజావాక్కు



### మాటే మంత్రం

పది కుటుంబాలు ఉన్న చోట, ఒక్కొక్కరిది ఒక్కో మనస్తత్వం ఉంటుంది. ఇలాంటి చోట 'నా మాటే నెగ్గాలి, నేను చెప్పిందే వినాలి' అని మూర్ఖంగా ప్రవర్తించడం మంచిదికాదు. అందరి అభిప్రాయాలు తెలుసుకొని మెజారిటీ వారి అభిప్రాయాలకు చోటుఇవ్వాలి. కలిసిమాట్లాడుకుంటుంటేసమస్యలు తెలుస్తాయి. అందరికి అర్థమవుతాయి. ఒకరిని మరొకరు అర్థం చేసుకోవడానికి కొండంత సంస్కారం ఉండాలి. డాబు, దర్పం మనిషి గొప్పతనానికి నిర్వచనాలుకావనితెలుసుకోవాలి. మంచి, మర్యాద మనిషి విలువకు నిలువుట్టదాలని గ్రహించాలి. మనం మాట్లాడే మాట దూదిలా మెత్తగా ఉండాలి. అంతేకాని సూదిల గుచ్చుకునేలా ఉండకూడదు. అహం పెంచుకుంటే జీవితంలో కష్టాలుతప్పవు. మనశ్శాంతి లోపిస్తే ఆ జీవితం దుర్భరం అవుతుంది. ఎంత అంగబలం ఉన్నా మనిషికి ఆనందం అనేది ఉండదు. గర్వం, అహంకారం ఈరెండూకంటిలో నలుసు లాంటివి. వాటిని తొలగిస్తేనే స్వచ్ఛమైన సమాజాన్ని చూడగలం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పెరుగుతున్న జంప్ జిలానీలు!

తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 30న జరిగే ఎన్నికలకుగాను ఎమ్మెల్యే టికెట్ల కోసం ఈ మధ్యకాలంలో రాజకీయ పార్టీల్లో, రాజకీయ నాయకులలో ప్రతి నియోజకవర్గంలో పార్టీల కండువాలు మారుతున్నాయి. కొన్ని సంవత్సరాల పాటు పనిచేసిన రాజకీయ పార్టీలను ఇంతకాలం పార్టీని నమ్ముకొని ఉన్న సీనియర్ కార్యకర్తలను కాదని కేవలం పార్టీ టికెట్లకోసం, అధికార హోదాలకోసం ఒక్కొక్కరు తమ తమ రాజకీయ అనుభవంలో ఎన్నో రాజకీయ పార్టీలను మార్చడంజరుగుతుంది. ఆయాకార్యకర్తలను, నాయకులను కూడా వదిలిపెట్టి, తమ సొంతరాజకీయ అవసరాల కోసం పార్టీల జెండాలనువారి పలుకుబడికోసం మారుస్తున్నారు. ఈ ఎన్నికల సీజన్‌లో ఎన్నికల సమయం నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో, ఎవరు ఉండరో, ఎవరు మిగులుతారో కూడా అర్థంకాని పరిస్థితి..

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే రూపాయివిలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధర తక్కువైనప్పటికీ రూపాయి విలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు.

-ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయులు సర్వీసుపరమైన విద్యారంగసమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాతపెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కోరుతుంటే జిపిఎస్ అనే కొత్త విధానం తీసుకురావడం, యాప్‌లతో పనిభారం, పాఠశాల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం, సస్పెన్షన్లు వంటివి తీవ్రంగా బాధిస్తున్నాయి. పాఠశాలల విలీనంవల్ల ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నాడు–నేడుపథకం కింద లక్షల రూపా యలు ఖర్చుపెట్టి మౌలికవసతులు కల్పించిన పాఠశాలలు సైతంవిలీన ప్రక్రియ కారణంగా మూసివేత స్థితికి వచ్చాయి. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని, 2003డిఎస్సీ వారికి పాత పింఛను జీవో రద్దుచేయాలని, అంతర్ రాష్ట్ర బదలీలు చేయాలని, దీర్ఘకాలికంగా ఉన్న బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

-వాలిసి సురేష్, నెల్లూరుజిలా

### ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటిఆరోగ్య సమస్యలు లేవని రుజువైతేఉద్యోగానికి అర్హుడిగాపరిగణిస్తారు. లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడుపాలనకు బాధ్యతవహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియచేయడం వారి బాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడం లేదు. గతంలో జరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్యస్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఏ వెల్లడించింది. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలనుపూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరపాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### కోట్లల్లో ఎన్నికల ఖర్చులు

తెలంగాణరాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకోసం అభ్యర్థులఖర్చులు కోట్ల రూపాయలలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పోలీసుల తనిఖీలలో కోట్ల రూపాయలు అక్రమంగా తరలిస్తున్న సందర్భాల్లో పట్టుబడుతున్నారు. అభ్యర్థులు ఎన్నికలప్రచారంకోసం, ఓటర్లకు పంచడం కోసం, మందు, విందు సిట్టింగ్, సెట్టింగ్ ఖర్చుల కోసం విపరీతమైన డబ్బులు ఖర్చు చేస్తున్నారు.

- ఈ. వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసిలకు శాశ్వత ప్రయోజనాలేవి?

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది. ఇటువంటి తాత్కాలిక ప్రయోజ నాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగజారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపికైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం.

కైలసాని శివప్రసాద్

భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా జాతీయ పార్టీలైన భారతీయజనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీలకు ఆ రాష్ట్రంలోని బిసి ఓటర్లు మొట్టమొదట గుర్తుకువస్తాయి. దేశవ్యాప్తంగా బిసిలు యాభైఐదు శాతం ఉండడమే దానికి ప్రధాన కారణంగా భావింపవచ్చు. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనుండడంతో కాంగ్రెస్, బిజెపిలు బిసిలపై అనేక రూపాలలో ఎనలేని ప్రేమను కురిపిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే బిసి కులాలకు చెందిన జనాభా లెక్కిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బిసిలకు హామీ ఇచ్చింది. అదేవిధంగా ఈ వారంలో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు అనేక వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు కేటాయించి బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలని భావిస్తున్నట్లు బిజెపి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్య్రం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచింది. డెబ్బై సంవత్సరాలకుపైగా భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీలు పరిపాలించాయి. ప్రస్తుతం కూడా దేశాన్ని బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే పరిపాలిస్తూ ఉంది. అయినా నాటి నుంచి నేటి వరకు బిసిలకు జాతీయస్థాయిలో ఉన్న సమస్యలు, బిసిల కోరికలు తీర్చాలనే స్పృహ కాంగ్రెస్, బిజెపిలకు కలగకపోవడం ఆశ్చర్యకరం. కేంద్రంలో బిసిమంత్రిత్వశాఖ ఏర్పాటు, రాష్ట్రాలవారీగా దేశంలో ఉన్న బిసిజనాభా లెక్కించడం, స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం జనాభా దామాషా ప్రకారం పెంచడం, చట్టసభల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం, సాధారణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు, కేంద్ర సివిల్ సర్వీసులో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడం, జ్యూడీషియల్ వ్యవస్థలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలపై బిసిల నుంచి అనేక డిమాండ్లు అనేక దశాబ్దాల నుంచి వెలువడుతున్నాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు ఇటువంటి శాశ్విత ప్రయోజనాలు కల్పించడం విస్మరించి ఎన్నికలసమయంలో రాష్ట్రప్రభుత్వ పరిధిలోని అంశాలపై కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీల అధిష్టానాలు హామీలు గుప్పించడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏవిధంగా సానుకూలంగా స్వీకరిస్తారు? దేశంలో ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లను కూడా 1990లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలోప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన విశ్వనాథ ప్రతాప్ సింగ్ మొట్టమొదట అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కూడా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీరామారావు అమలు చేశారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. ఆసమయంలో అనేక అవకాశాలు వచ్చినా ఒక్కబిసి నేతకు కూడా ముఖ్యమంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించలేదు. ఈ విషయాలన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరచి ఉంటారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకత్వం బిసి కుల జనగణన అవశ్యకత గురించి ఇటీవల పదేపదే స్మరిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బిసిలలో స్థానం సంపాదించుకునేందుకు ప్రయత్నించడమే అందుకు ఉదాహరణంగా భావింపవచ్చు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాలు




కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ బిసి కుల జనగణన ఎందుకు విస్మరించిందో అంతుచిక్కని అంశం. అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో బిసి కుల జనగణన చేసి తెలంగాణలో బిసి కుల జనగణన గురించి ప్రస్తావించి ఉంటే కొద్దిగానైనా బిసిలలో కాంగ్రెస్‌పార్టీపై విశ్వసనీయత ఏర్పడిఉండేది. భారతదేశాన్ని ప్రస్తుతం పరిపాలిస్తున్న భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం బిసి జాతీయ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది. ఈ ఒక్క అంశం ప్రాతిపదికన తమదే బిసిల క్షేమం కోరేపార్టీ అని బిజెపి చెప్పుకుంటూ ఉంది. అదేసమయంలో బిసి కులజనగణన జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేయడం ఆశ్చర్యకరం. అనేక దశాబ్దాలుగా మరుగున పడి ఉన్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకుని ఇటీవల ఉభయ సభల్లో ఆమోదింప చేసుకుంది. ఆ మహిళా బిల్లులో ఒబిసిలకు కూడా స్థానం కల్పిస్తూ చట్టసవరణ చేయమని ఆ సమయంలో ఉభయసభల్లో ఉన్న రాజకీయ పార్టీలు అన్నీ ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. అయినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీసం ఈ విషయంపై బిజెపి తన స్పందన కూడా తెలియచేయకపోవడం గమనార్హం. స్వతంత్ర భారతావని ఆవిర్భావం నాటినుంచి నేటివరకు కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోఉన్నా దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిల బతుకుల్లో నామమాత్రపు పురోగతి కూడా కనిపించడం లేదు అనేది నిర్వివాదాంశం. తమ బతుకులు బాగుపడాలంటే కేవలం రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలందరూ భావిస్తున్నారు. అందువలనే తమకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించమని అనేక దశాబ్దాలుగా బిసిలు ఏకమై ఘోషిస్తున్నా కేంద్ర ప్రభుత్వంలో కనీస స్పందన కనిపించడం లేదు. వాస్తవంగా కులవృత్తులే బిసిల జీవనాధారం. ప్రస్తుతం అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని రెడీమేడ్ బట్టల తయారీ, సెలూన్లు, డైరీల పేరుతో ఇప్పటివరకు బిసిలు జీవనాధారం కొరకు చేసుకుంటున్న అనేక కులవృత్తుల్లోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి. ఈ పరిణామంతో బిసిల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో చేనేతపరిశ్రమ ముఖ్యభూమిక పోషించింది. ఆ సమయంలో మహాత్మాగాంధీ విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపు ఇచ్చి స్వయంగా రాట్నం ద్వారా బట్టలు నేసుకున్నారు. దీనిని ఆసరా చేసుకుని ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గాంధీ మహాత్మునికి అత్యంత ప్రీతిపాత్రమైన చేనేత పరిశ్రమకు పెద్దపీట వేస్తానని ప్రధాని అనేక సందర్భాల్లో తెలియచేశారు. అందుకు పూర్తి వైవిధ్యంగా చేనేత కార్మికులకు ఇచ్చే జీతాలపై అయిదు శాతం జిఎస్టీ, నేత పరిశ్రమకు అవసరమైన ముడి సరుకుపై పన్నెండు శాతం జిఎస్టీ, రంగులపై పద్దెనిమిది శాతం జిఎస్టీ కేంద్రం విధించింది. అదేవిధంగా నేతపరిశ్రమకు అవసరమైన నూలు లాంటి ముడి సరుకుల ధరలు మోడీ ప్రభుత్వంలో రెట్టింపు అయ్యాయి. దీంతో చేనేత పరిశ్రమ కుదేలైపోయింది. ఈ పరిణామం బిజెపి మాటలకు చేతలకు పొంతన ఉండదని స్పష్టంగా తేటతెల్లం చేస్తుంది. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ఈ పరిస్థితి ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతికులస్తుడు తమ జీవనాధార వృత్తులు చేసుకోవడంలోఎదుర్కొంటున్నారు అనేది నిర్వివాదాంశం. ఈ కారణంగానే ఇటువంటి హృదయవిదారక సంఘటనలు తమ జీవనాధారాలలో అనేక దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న బిసిలు చట్టసభల్లో రాజ్యాధికారంలో వాటా కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈ పరిణామాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది. ఇటువంటి తాత్కాలిక ప్రయోజనాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగ జారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపి కైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం. ●

# ప్రచార హోరు.. ఉచితాల జోరు

రావుశ్రీ

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 76 సంవత్సరాలు నిండినా నేటికీ దేశ ప్రజల్లో నూటికి మూడోవంతు జనాభాకు మూడు పూటలా తిండిలేదు. సగం మందికిపైగా మంచినీరు లేదు. ఇక విద్యా, వైద్యం అందని ద్రాక్ష వలే ఉన్నది. ఇటువంటి పరిస్థితుల్లో 1952 నుంచి దేశవ్యాప్తంగా పార్లమెంటు, వివిధ రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతూ ప్రజాబద్ధంగా అనేక పార్టీలు విజయం సాధించి, ప్రభుత్వాలు ఏర్పాటు చేసి, పాలన కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ అనేక మందికి కనీస అవసరతలు అందకపోవడానికి కారణం ఏమిటి? ఇది ఆలోచన కలిగించే అంశం. దేశంలో ఉన్న దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు దండుకునే క్రమంలో దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు మించి ఒకరికి మించి మరొకరు తాయిలాలు ప్రకటిస్తూ ఓటర్లకు గాలం వేసి గద్దె ఎక్కుతున్నారు. ఓటర్లు కూడా ఈ ఆకర్షణలో పడుతూ, భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా ఎవరైతే ఎక్కువ పథకాలు అమలు చేస్తానంటారో ఆ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇకనైనా ఇటువంటి వైఖరి ప్రమాదకరం అని గ్రహించాలి. సాధారణంగా ఎన్నికల సమయంలో పేదలకు బడుగుబలహీన వర్గాలకు కొన్ని సంక్షేమ పథకాలు, ఉచిత పథకాలు అమలుచేయడం సహజం. కానీ ఇటీవల కాలంలో కొన్ని పార్టీలు ప్రజలను సోమరులుగా తీర్చే విధంగా పథకాలు ప్రకటించడం ఆందోళన కలుగుతోంది. ఈ హామీలు అమలు చేసే క్రమంలో ముఖ్యంగా వివిధ రాష్ట్రాల ఖజానాలు ఖాళీ అయి, వివిధ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం చుట్టూ ప్రతీరోజూ అప్పుల కోసం తిరిగే పరిస్థితి నెలకొంది. ఉన్న ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టడం లేదా అమ్మడం ద్వారా నిధులు సమకూర్చే విధానం పరిపాటిగా మారిపోయింది. వాస్తవానికి నిజమైన అభివృద్ధి కుంటుపడింది. ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సరైన ప్రోత్సాహం లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం దేశంలో తాండవిస్తుంది. అధిక ధరలు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయి. ఇకనైనా ప్రజలు, పాలకులు మేల్కొనాలి. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజల జీవితాల్లో నిజమైన సుస్థిర



అభివృద్ధి కొరకు విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు రాజకీయ పార్టీ తమ అజెండాలో చేర్చాలి. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. అధిక ధరలకు గొళ్లెం వేసే నియంత్రణచట్టాలకు హామీ ఇవ్వాలి. దేశంలో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది యువత గ్రాడ్యుయేషన్, బి.టెక్ వంటి చదువులు చదివి బయటకు వస్తుంటే వారి బతుకులకు భరోసా ఇచ్చే ఉద్యోగ ఉపాధి అవకాశాలు రూపొందించాలి. ముఖ్యంగా పారిశ్రామిక, సేవా రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెట్టి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇక వ్యవసాయ రంగంలో రైతులకు, కౌలు రైతులకు లాభసాటిగా ఉండే పథకాలకు శ్రీకారం చుట్టాలి. అసంఘటిత కార్మికుల జీవితాలను మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. ప్రజలు, ఓటర్లు ముఖ్యంగా యువత తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అనగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీలకు చేరువ కావాలి. అంతేకానీ, తాత్కాలిక ఉపశమనం పొందే పథకాలను ప్రకటించే పార్టీలను దూరంగా ఉంచాలి. మద్యం, డబ్బులు, వివిధ రకాల బహుమతులకు ఆశపడకుండా ఓటర్లు తమ భవిష్యత్తును తామే స్వతంత్రంగా ఓటు ద్వారా నిర్మించుకోవాలి. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు మంచి రాజ్యాంగం ఇచ్చాను, దాన్ని సక్రమంగా అమలు పరుచుకోండి అని ఆయన చేసిన సూచన, మనం అందరం పాటించాలి. అప్పుడే అందరి అభివృద్ధి సాధ్యం. అంకెలు ర్యాంకులు, సంఖ్యలు చూసి భుజాలు చరుచుకోరాదు. నిజంగా అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందితే, ఇంకా ఉచితాలు, రాయితీలు ఎందుకు? ఆకలి సూచిలో ఎలా ఉన్నామో అంతర్జాతీయ సర్వేలు చెబుతున్నాయి కదా! అందుకే వాస్తవాలు అందరూ గ్రహించాలి. మబ్బుల్లో విహరించరాదు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు నేడు దేశంలో ఉన్న నిరుద్యోగం, అధిక ధరలు, వ్యవసాయ సంక్షోభం, అసంఘటిత కార్మికుల సమస్యలు, ఉద్యోగుల సిపియస్ సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, మహిళల ఇబ్బందులు, ఆకలి కేకలు, మంచినీరు, విద్యావైద్యం వంటి విషయాలపై సమస్యలు పరిష్కారం కోసం ఒక పటిష్టమైన అజెండాతో భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ప్రణాళికలతో ప్రజల ముందుకు రావాలి. బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వరంగ సంస్థలను ధారాదత్తం చేసే పార్టీలకు చెల్లుచీటి ఇవ్వాలి. ప్రోత్సహాల పేరుతో బకాయిలు రద్దు, మాఫీ, రైట్ ఆఫ్ వంటి చర్యలు మానుకోవాలి. ప్రజలు, ఓటర్లు కూడా దీర్ఘకాలిక మంచి భవిష్యత్తు ఇచ్చే పార్టీలకు మద్దతు తెలపాలి. అంతేకానీ తాత్కాలిక తాయిలాలు వలలో చిక్కుకుని భవిష్యత్తును ఛిద్రం చేసుకోరాదు. ●

# ఇదే అదును..కొడవళ్లకు పదును

గుర్రం రామ్మోహన్ రెడ్డి

రాజకీయ కొలిమిలో సుత్తీ కొడవళ్లకు పదును పెట్టాలి. బలాన్ని బలగాన్ని సమీకరించి విప్లవ శంఖం పూరించాల్సిన చారిత్రక కర్తవ్యం వామపక్షాలపై ఉంది. భారతీయ ఆ మాట కొస్తే తెలుగు నేలపై వామపక్షాల పోరాటాలకు ప్రజాదరణకు కొదవలేదు. ఎన్నికల నగరా మోగిన క్రమంలో 'ఇదే అదునుగా' కొడవళ్లకు పదును పెట్టాల్సిన అవసరం, అవశ్యకత వామపక్షాలపైన ఉంది. ప్రజా, భూపోరాట కొలిమి నుంచి ఎగిసిపడిన సుత్తే కొడవళ్ల శత్రువును నిర్మూలించేందుకు ఆయుధం కావాలి. ఎన్నికల షెడ్యూలు వచ్చింది. ఇంకా ఏమాత్రం కాలయాపన చేయకుండా వామపక్షాలు జెండాలు పక్కన పెట్టి ఎన్నికల అజెండా రూపకల్పన చేసి కొడవళ్లను శత్రువర్గాన్ని నిర్మూలిచేందుకు ఆయుధం కావాలి. సిపిఐ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర సమితి వామపక్షాలు ఆ మాటకొస్తే సిపియం, సిపిఐ కలిసి పనిచేయలేదు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన టి.ఆర్.యస్ 2014 ఎన్నికల్లో ఒంటరిగా పోరాడి అధికారం చేపట్టింది. తరువాత ముందస్తుగా 2018లో రెండవసారిగా గెలిచింది. 2014లో 64 సీట్లు, 2018లో 84 సీట్లు సంపాదించి రెండోసారి అధికారంలోకి వచ్చింది. లోపాయికారిగా బిజెపి, బి.ఆర్.యస్ జత కట్టాయి. బిజెపిని నిలువరించడానికి సిపిఐ, సిపిఎం గత నవంబర్‌లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌గా ఉన్న పార్టీ బిఆర్ఎస్‌గా మారడంతో వామపక్షాలను గులాబి దళపతి తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సిపిఐ, సిపిఐ(యం) వేర్వేరుగా, ఐక్యంగా సమాలోచనలు రాజకీయ అంశాలపై లోతుగా చర్చించిన అనంతరం మునుగోడు తోటలో ఎర్రమందరాలుగా నిలిచాయి. బిజెపి అభ్యర్థి బలమైన ఆర్థిక శక్తివంతుడు కావడంతో ఆయనను నిలువరించేందుకు గులాబి దళపతి సిపిఐ, సిపియం నేతలలో దఫదఫాలుగా చర్చలు జరిపిన నేపథ్యంలో గులాబికి అండగా నిలువాలని సిపిఐ, సిపియం రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. మునుగోడులో ఎర్ర మందారాల సహకారంతో గులాబి వికసించి 10వేల ఓట్లతో విజ యదుందుభి మోగించింది. మునుగోడు ఎన్నికల ముందు, ఎన్ని కల తరువాత బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కలిసి అసెంబ్లీ ఎన్నికల గోదాలో తలపడుతాయని, రాజకీయ విశ్లేషకులు భావించారు. మునుగోడులో బాసటగా నిలచిన సిపిఐ, సిపియం ఆలోచనలను, అభిప్రాయాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా, ఆయా పార్టీల నాయకుల మనోగతాన్ని తెలుసుకోకుండా ఏకపక్షంగా గులాబి దళపతి ఆగస్టు 21, 2023న బిఆర్‌యస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. బిఆర్‌యస్‌కు బాసటగా నిలుస్తే తమను నిలువునా మోసం చేశారని వామపక్షనేతలు మండిపడుతున్నారు. మిత్రద్రోహానికి గులాబి దళపతి పాటుపడ్డారని, సిపిఐ, సిపియం నేతలు ఆగ్రహంతో తమ అభిప్రాయాన్ని బాహాటంగా వ్యక్తం చేశారు. మిత్రద్రోహం చేసిన గులాబికి గుణపాఠం చేస్తామని, వచ్చేఅసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తామని పలు సందర్భంలో వామపక్ష నేతలు ప్రతిన బూనిన విషయం తెలిసిందే. మునుగోడులో గట్టె క్కిన తరువాత మరో వాదనను తెరపైకి తెచ్చారు. సిపిఐ, సిపి యం ఇండియా కూటమిలో ఉన్నందున బిఆర్‌యస్, సిపిఐ, సిపిఎంతో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కలిసి ఎన్నికల ప్రయా ణం చేయలేం. మీతో జతకట్టలేమని గులాబి దళపతి పక్షాన ఆ పార్టీ ప్రతినిధులు సిపిఐ, సిపియం నేతల వద్దకు పంపి ఆ విష యాన్ని చెప్పించారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు. శాశ్వత మిత్రులు ఉండరని, రాజకీయ నేత కామరాజ్ నాడర్ ఎప్పుడో చెప్పినప్పటికీ వామపక్షాలు నమ్మి మోసపోయారు. బిఆర్‌యస్, బిజెపి పరస్పర అంగీకారం ఉన్నదన్న విషయం బహి రంగ వాస్తవమే. ఎన్నికల షెడ్యూల్డు వెలువడిన క్రమంలో సిపిఐ, సిపియంతోపాటుగా, సిపిఐ, ఎమ్మెల్యే, సిపిఐ యం.ఎల్. సిపిఐ లిబరేషన్ ఇతర రాజకీయ పార్టీలు కలిసి ఎన్నికల సమరంలో తలపడాలని మెజార్టీ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. జాతీయ స్థాయిలో వివిధ అంశాలపైన వామపక్ష పార్టీలు సంఘటితంగా, సమైక్య రాగం వినిపిస్తున్న సంగతి తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ, సిపియం వేర్వేరుగా చాలా సందర్భాల్లో ఐక్య అజెండాతో పోరా టాలు సాగిస్తుండటం మంచి పరిణామమే. 9 వామపక్ష పార్టీలు కలసి పోటీ చేస్తే సంఘటిత శక్తిని నిరూపించి శత్రువు వర్గాల్లో వణుకు పుట్టే అవకాశం ఉంది. చాలా కాలంగా ఐక్య ఉద్యమాలతో అరుణ పతకాన్ని ప్రజల హృదయాల్లో నిలిచిన సిపిఐ, సిపియం పార్టీలపైన చారిత్రక కర్తవ్యం ఉంది. బి.ఆర్.యస్, బిజెపి పార్టీలను నిలువరించేందుకు సుత్తి కొడవళ్లకు సానబెట్టి ఎన్నికల రణరంగంలోకి దిగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. బలమైనపోరాట క్షేత్రాలైన ఖమ్మం, కొత్తగూడెం, పినపాక, వైర, మధిర, మునుగోడు దేవరకొండ, హుస్నాబాద్, పరకాల, మహబూబ్‌బాద్, భువనగిరి, నల్లగొండ, తుంగతుర్తి, హుజూర్‌నగర్, కోదాడ, చేవళ్ల, బెల్లంపల్లి, అసీఫాబాద్, సంగారెడ్డి ఇలా దాదాపు 50 నుంచి 80 శాసనసభ నియోజకవర్గాల్లో సిపిఐ, సిపియం, పార్టీలకు పట్టు ఉంది. సిపిఐ, సిపియంతోపాటు ఇతర వామపక్ష ప్రగతిశీల పార్టీలు కలిసి పనిచేస్తే గులాబి దూకుడుకు కళ్లెం వేయవచ్చు. సిపిఐ, సిపియం గులాబిని నిలువరించేందుకు ఐక్యంగా పనిచేస్తుంటే బహు జన లెఫ్ట్‌ఫ్రంట్ మరోవంక తమ అభ్యర్థులను ప్రకటిం చడంలో వామపక్షాల ఐక్యతకు, దెబ్బతింటున్న భావన సహజంగా కలుగుతుంది. సిపిఐ, సిపియంతో బి.ఎల్.ఎఫ్ జతకడితే మరింత శక్తివంతంగా శత్రువులను ఓడించేందుకు వీలవుతుంది. బలం బలగం ఉన్న సిపిఐ, సిపియం పార్టీలు ప్రధాన అసెంబ్లీ నియోజకవర్గాలపై దృష్టి సారించి ఎన్నికల రణరంగంలో తలపడాలని తెలంగాణలోని మెజార్టీ ప్రజలు వామపక్ష ప్రగతిశీల, ప్రజాతంత్ర, అభ్యుదయ శక్తులు ఆకాంక్షిస్తున్నాయి. ●

# జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలి



**రాష్ట్ర మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్**

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆయన ప్రభుత్వంపై జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్, బిజెపి మాజీ నేత సత్యపాల్ మాలిక్ మళ్లీ ధ్వజమెత్తారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని, అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలని ఈ ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండింటినీ నెరవేరుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో హామీ ఇచ్చా రన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ముఖాముఖిలో సత్యపాల్ మాలిక్ అనేక అంశాలను ప్రస్తావించారు. ఈ వీడియోను రా హుల్ గాంధీ తన సామాజిక మాధ్యమం ఛానెల్‌లో పోస్టు చేశారు. ఆర్టికల్ 370 రద్దు కన్నా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తొలగించడమే స్థానికుల మనసులను అధికంగా గాయపరిచిందని సత్యపాల్ మాలిక్ తెలిపారు. ఆ అభి ప్రాయంతో ఏకీభవించిన రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్రలో ఈ విషయాన్ని గుర్తించానని అన్నారు. జమ్మూకాశ్మీర్ సమస్యను సైనిక బలంతో పరి ష్కరించ లేదని, ప్రజల విశ్వాసాన్ని పొందితే ఏదైనా సాధించగలరని మాలిక్ అన్నారు. 2019లో పుల్వామాలో సీఆర్ పిఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని మోదీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజ నాలకు వినియోగించుకుందని ఆరోపిం చారు. ప్రధాని మోదీ అధికార వ్యామో హంతో ఉన్నారని, ప్రతి చిన్న విషయాన్ని ప్రచారం కోసం వినియోగించు కుంటు న్నారని ఆక్షేపించారు.



# గెహ్లాట్ కుమారుడికి ఇడి సమన్లు

**జైపూర్, అక్టోబరు 26:** మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ దోటాస్రా, మహువా నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ కుమారుడు వైభవ్‌కు ఈడీ సమన్లు జారీచేసింది. ఫెమా నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన కేసులో వైభవ్‌కు ఈ సమన్లు అందినట్లు తెలిసింది. ఈ కేసులో వైభవ్‌ను ప్రశ్నించేందుకు అక్టోబరు 27న దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఈడీ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక పరీక్ష పత్రం లీకేజీ సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో గురువారం సోదాలు చేపట్టింది. సీకర్, జైపూర్‌లో గోవింద్ సింగ్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాలు, మహువా కాంగ్రెస్ అభ్యర్థి ఓం ప్రకాశ్ హుడ్లా నివాసంతో సహా పలు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజాము నుంచి ఈడీ తనిఖీలు కొనసాగుతున్నాయి. మొత్తం ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఈడీ ఇలా సోదాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ కేంద్రంపై ధ్వజమెత్తారు. 'అక్టోబరు 25న, రాజస్థాన్ మహిళలకు కాంగ్రెస్ హామీలను ప్రకటించింది. ఆ మరుసటి రోజు అక్టోబరు 26న రాజస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్‌పై ఈడీ దాడులకు దిగింది. నా కుమారుడు వైభవ్‌కు సమన్లు జారీచేసింది. రాష్ట్రంలో మహిళలు, రైతులు, పేదలు కాంగ్రెస్ ఇచ్చిన హామీల ప్రయోజనాలను పొందాలని బిజెపి కోరుకోవడం లేదు. అందుకే ఇలా ఈడీతో 'ఎర్ర గులాబీలు' పంపిస్తోందని చెప్పారు. నా మాటలు ఇప్పుడు మీకు అర్థమయ్యే ఉంటాయి' అని గహ్లోత్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. 200 శాసనసభ స్థానాలున్న రాజస్థాన్‌లో నవంబరు 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 3న ఫలితాలను ప్రకటించనున్నారు.

# అమెరికాలో కాల్పుల కలకలం - 22 మంది మృతి

**వాషింగ్టన్, అక్టోబరు 26:** కాల్పుల మోతతో అగ్రరాజ్యం అమెరికా ఉలిక్కిపడింది. మైనేలోని లెవిస్టన్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో 22 మంది మృతి చెందగా, మరో 60 మంది వరకు గాయపడ్డారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. లెవిస్టన్‌లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్, బౌలింగ్ అలే వద్ద ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. రద్దీగా ఉన్న ఈ ప్రాంతాల్లో దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కాల్పుల నుంచి ప్రాణాలు కాపాడు కొనేందుకు పరుగులు తీశారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాల్పులు జరిపినట్లు భావిస్తున్న అనుమానితుడి ఫోటోను పోలీసులు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అందులో అతడు సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో కనిపించాడు. గతంలో యుఎస్ ఆర్మీలో పనిచేసిన ఓ రిజర్వ్ సభ్యుడిగా అతడిని అనుమానిస్తున్నారు. నిందితుడిని రాబర్ట్ కార్డ్‌గా గుర్తించారు. ఇతడు మైనేలోని యుఎస్ ఆర్మీ రిజర్వ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఫైర్‌ఆర్మ్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేసి రిటైర్ అయినట్లు పోలీసులు తెలిపారు. 40యేళ్ల మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మైనే ప్రాంతంలోని ఓ మానసిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో అతడి కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుడి ఆచూకీ తెలిస్తే సమాచారమివ్వాలని పోలీసులు ప్రజలను కోరారు. నిందితుడి వద్ద ఆయుధం ఉందని, అతడు అత్యంత ప్రమాదకర వ్యక్తి అని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. మరోవైపు కాల్పులు జరిగిన ప్రాంతానికి 8 మైళ్ల దూరంలోని లిస్బన్ ప్రాంతంలో ఓ అనుమానాస్పద కారును పోలీసులు గుర్తించారు. అది నిందితుడిదే అయి ఉంటుందని భావిస్తున్నారు. కాల్పుల ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు సమాచారం అందినట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. మైనే గవర్నర్ జానెత్ మిల్స్, అక్కడి సెనెటర్లతో బైడెన్ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపింది. ఈ విపత్కర పరిస్థితుల్లో మైనేకు అండగా ఉంటామని అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పేర్కొంది.

# బిజెపి డర్టీ గేమ్ ఆడుతోంది

## పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కతా, అక్టోబర్ 26:** ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి దాడులు నిర్వ హించి బిజెపి డర్టీ గేమ్ ఆడు తోం దని మండిపడ్డారు. కేవలం విపక్ష పార్టీల నేతలపైనే దాడులు జరుగు తున్నాయని, బిజెపి నాయకుల ఇళ్లపై మాత్రం దాడులు జరగడంలేదని, అసలు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ కేంద్ర దర్యాప్తు సంస్థలు అడుగు పెట్టడం లేదన్నారు. ఒక్క బిజెపి నాయకుడి ఇంటిపైనా అయినా ఐటి దాడులు జరిగాయా? అని ఆమె ప్రశ్నించారు. తనకు అడ్డుగా ఉన్న రన్న నెపంతో ప్రతి పక్ష పార్టీల్ని దెబ్బతీసేందుకుబిజెపి ఈ దాడులు చేయిస్తోందంటూ ఆమె ధ్వజ మెత్తారు. పాఠ్యపుస్తకాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చాలని ఎన్‌సిఇ ఆర్‌టి కమిటీ సిఫార్సుపై కూడా మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. హఠాత్తుగా ఈ అంశాన్ని ఎందుకు తెరమీదకు తీసుకొచ్చారని నిలదీ శారు. నోట్ల రద్దు, జిఎస్టీ గురించి ప్రస్తావిస్తూ చరిత్రను మార్చా లనుకునే మహ్మద్ బిన్ తుగ్లక్‌లా బిజెపి మారిందన్నారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కావాలని బిజెపి చెబుతోందని అయితే వాస్తవానికి దానర్థం సబ్కా సాథ్‌సబ్‌కా వినాశనం అని అభివర్ణించారు. విశ్వభారతి ఠాగూర్‌దేనని, అయితే ఆ యూని వర్సిటీకి యునెస్కో వారసత్వ హో దా లభించినప్పుడు ఫలకాల్లో ఆయన పేరు లేదని గుర్తుచేశారు. ఆయన్ను అవమానపరచడమేనన్నారు.

# కొత్తసవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

## వైమానిక దళాలకు, కమాండర్లకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

**న్యూఢిల్లీ,అక్టోబరు 26 :**కొత్త సవాళ్లను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని



వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)కమాండర్ల కాన్ఫరెన్స్‌ను గురువారం ఆయన ప్రారంభించారు.కొత్త సవాళ్లను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఎఎఫ్) కమాండర్ల కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. భారత్ రక్షణపరంగా వాటిని అంచనా వేయాలని, ఆ మేరకు కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించు కోవాలని అన్నారు. భారత వైమానిక రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డ్రోన్ విభాగంపై దృష్టి సారించాలని ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధి కారులకు సూచిం చారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, హమాస్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ నే పథ్యంలో వివిధ వై మానిక వేదికల విని యోగాన్ని భారత్ ఎయిర్ ఫోర్స్ కమాం డర్లు విస్తృతంగా విశ్లే షిస్తున్నారని రాజ్ నాథ్ సింగ్ తెలి పారు. అలాగే ప్రపంచ వ్యాప్తతంగా నెలకొన్న అనిశ్చితి, గ్లోబల్ సెక్యూరిటీ దృష్ట్యా కొత్త సవాళ్ళు ఉత్పన్న మవుతున్నాయని అన్నారు. వాటిని ఎదుర్కొవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని భారత వైమానిక దళ కమాండర్లకు సూచించారు. త్రివిధ దళాలు ఉమ్మడిగా ప్రణాళికలు, కార్య కలాపాలు అమలు చేయాలన్నారు. మరోవైపు ఛీఫ్ ఆఫ్ డిఫెన్స్‌స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఎయిర్ స్టాఫ్ చీఫ్‌ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ఇతర కమాండర్లతో కలిసి చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో భద్రతా పరిస్థితిని రాజ్‌నాథ్ సింగ్ సమీక్షించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌ఫోర్స్ డే పరేడ్ వైమానిక ప్రదర్శనను విజయవంతగా నిర్వ హించినందుకు ఐఎఎఫ్‌ను అభినం దించారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ సిక్కిం, ఇతర వరద ప్రభావిత ప్రాంతాల్లో మానవతా సహాయం, విపత్తు సహాయ మిషన్లలో ఐఎఎఫ్ పాత్రను ప్రశంచారు.

# హమాస్‌ను ఉగ్రసంస్థగా భారత్ గుర్తించాలి: ఇజ్రాయెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** హమాస్‌తో పోరువేళ, తమ కార్యకలాపాలకు భారత్ అందిస్తోన్న మద్దతుపై ఇజ్రాయెల్ హర్షం వ్యక్తం చేసింది. అదే సమయంలో భారత్ కూడా హమాస్‌పై కఠిన వైఖరి అనుసరించాలని కోరుకుంటోంది. ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా హమాస్‌ను ఉగ్ర సంస్థగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యా నించింది. ఈ మేరకు మనదేశంలోని ఇజ్రాయెల్ రాయ బారి నవోర్ గిలాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.' ముఖ్యమైన దేశాలు మనతోనే ఉన్నాయి. అవి ప్రజాస్వామ్యాలు. ఇక భారతదేశం హమాస్‌ను ఉగ్రసంస్థగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను' అని మీడియాతో మాట్లా డుతూ గిలన్ వ్యాఖ్యా నించారు. ఇప్పటికే అమెరికా, కెనడా, ఐరో పా సమాఖ్య వంటివి హమాస్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించాయని చెప్పా రు. దీనికి సంబం ధించి తాము ఇప్పటికే సం బంధిత అధికా రులతో మాట్లాడామ న్నారు. 'హమాస్ దాడి తర్వాత దాని గురించి ఇక్కడి అధికారులతో మేం మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే



సంప్రదింపులు జరుగు తున్నాయి. ఆ చర్చ స్నేహ పూర్వకంగా ఉంది. నా అంచనా ప్రకారం మన రెండు దేశాలు ఉగ్ర ముప్పును అర్థం చేసుకున్నాయి. అయినా, ఇది ఒకరు ఒత్తిడి తెచ్చే అంశం కాదు. ఉగ్రవాద వ్యతిరేకన కార్యకలాపాలు, ఇతర వ్యూహాత్మక విషయాల్లో మేం ఒకే రకమైన అభిప్రాయాలతో ఉన్నాం' అని అన్నారు. అక్టోబరు 7న తమ దేశంలోకి చొరబడి మారణహోమం సృష్టించిన హమాస్‌ను తుడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ సైన్యం భీకర పోరు కొనసాగిస్తోంది. ఈ సమయంలో కొద్దిరోజుల క్రితం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఆ సందర్భంగా ఇజ్రాయెల్‌కు అన్నివిధాల అండగా ఉంటామని మోడీ హామీ ఇచ్చారు. ఉగ్రదాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో ఇజ్రాయెల్-పాలస్తీనా విషయంలో తమ వైఖరి చాలా కాలంగా స్థిరంగా ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసింది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్, గాజా లో మానవతా పరిస్థితులపై స్పందిస్తూ, ఇరు వర్గాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను పాటించాలని కోరింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించొద్దన్నారు.

**ఇజ్రాయెల్‌పై దాడికి ముందు..**

**500 మంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ శిక్ష!**

ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ పాత్ర ఉందని బలపర్చేలా తాజాగా ఓ కథనం బయటికొచ్చింది. ఆ దాడికి ముందు కొంతమంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. తమ దేశంపై హమాస్ మిలిటెంట్ల భీకర దాడి వెనుక ఇరాన్ హస్తం ఉందని ఇజ్రాయెల్ గట్టిగా ఆరోపిస్తున్న విషయం విదితమే. ఈ ఆరోపణలకు సంబంధించి తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7వ తేదీ నాటి దాడికి కొద్ది రోజుల ముందే.. వందలాది హమాస్, పిఐజె ఉగ్రవాదులకు ఇరాన్ స్వయంగా శిక్షణ ఇచ్చినట్లు తాజాగా ఓ వార్తా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీయ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి).. సెప్టెంబరులో దాదాపు 500 మంది హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ మిలిటెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు' ది వాల్‌స్ట్రీట్ జర్నర్) కథనం వెల్లడించింది. నిఘా సంస్థలకు చెందిన విశ్వసనీయర వర్గాలను ఉటంకిస్తూ ఈ కథనం ప్రచురించింది. ఇరానియన్ బ్రిగేడియర్ జనరల్ ఇస్మాయిల్ ఖానీ కూడా ఈ శిక్షణ కార్యకలాపాలను పర్యవేక్షించినట్లు సదరు కథనం పేర్కొంది. అంతేగాక, (అక్టోబరు 7 నాటి) దాడికి ఐదు రోజుల ముందు లెబనాన్ రాజధాని బీరట్‌లో జరిగిన ఓ సమావేశంలో ఇజ్రాయెల్‌పై హమాస్' ఆపరేషన్'కు ఇరాన్ భద్రతా అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ది వాల్‌స్ట్రీట్ జర్నల్ మరో కథనంలో వెల్లడించింది. బీరట్‌లో జరిగిన పలు సమావేశాల్లో హమాస్, హెజ్‌బొల్లా ప్రతినిధులు, ఇరాన్ భద్రతా అధికారులు ఈ దాడి గురించి చర్చించినట్లు పేర్కొంది. ఆగస్టు నుంచి జరిగిన ఈ సమావేశాల్లో కనీసం రెండింటికి ఇరాన్ విదేశాంగ మంత్రి కూడా హాజరమైనట్లు సదరు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తమ దేశంపై హమాస్ దాడిలో ఇరాన్ కీలక పాత్ర పోషించిందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఈ కథనం వెలువడడానికి కొద్ది గంటల ముందు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'ఈ యుద్ధానికి ముందు శిక్షణ, ఆయుధాల సరఫరా, ఆర్థికంగా, సాంకేతికంగా హమాస్‌కు ఇరాన్ సహకారం అందించింది. ఇప్పటికీ హమాస్‌కు ఇరాన్ సాయం కొనసాగుతూనే ఉంది' అని ఆరోపించారు. అటు, అమెరికా దీనిపై గతంలో స్పందిస్తూ.. హమాస్‌కు ఇరాన్ మద్దతు ఉందనడంలో ఎలాంటి రహస్యం లేదని పేర్కొంది. అయితే, హమాస్ తాజా దాడిలో ఇరాన్ అధికారులకు నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు స్పష్టమైన ఆధారాలు మాత్రం లేవని వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఇరాన్ స్వాగతించింది. అయితే, ఉగ్ర సంస్థకు ఇరాన్ నిధులు సమకూర్చుతోందన్న ఇజ్రాయెల్ వాదనలను మాత్రం ఆ దేశం కొట్టిపారేసింది. ఇక, దాడి సమయంలో హమాస్ ప్రయోగించిన రాకెట్లు, వినియోగించిన ఇతర ఆయుధాల్లో చాలావరకు ఇరాన్ నుంచి వచ్చినవే అనే అనుమానాలు కూడా ఉన్నాయి.



**సురక్షిత ప్రాంతంలో జర్నలిస్టు కుటుంబం దుర్మరణం!**

హమాస్ జరిపిన ఉగ్రదాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న వైమానిక దాడులతో సామాన్య పౌరుల బతుకులు దారుణంగా తయారయ్యాయి. ఓ పాత్రికేయుడు తన కుటుంబాన్ని కోల్పోయారు. కతర్‌కు చెందిన అంతర్జాతీయ మీడియా సంస్థ' అల్‌జజీరా' గాజా బ్యూరో చీఫ్ వాయెల్ దాహ్‌దౌ భార్య, కుమారుడు, కుమార్తె, మనవడు వైమానిక దాడుల్లో మృతి చెందినట్లు ఆ ఛానెల్ వెల్లడించింది. ఈ మృతికి సంబంధించిన దృ శ్యాలు' అల్‌జజీరా' ప్రసారం చేసింది. అల్ జజీరా సంస్థలో దాహ్‌దౌ ప్రముఖ పాత్రికే యుడు. ఆయన గాజాలో సాయుధ ఘర్షణను కవర్ చేస్తున్నారు. తనకు జరిగిన నష్టంపై మీడియాతో మాట్లాడుతూ, 'పెద్ద సం ఖ్యలో ప్రజల ఇళ్లపై బాం బుల వర్షం కురుస్తోంది. మహిళలు, పిల్లలపై జరుగు తోన్న ఈ విషాదం, ఏ విపత్తు కంటే తక్కువ కాదు' అని వాపోయారు. అల్-అక్సా ఆసుపత్రిలో మృతి చెందిన తనవారి కోసం ఆయన కుమిలిపోతున్న దృశ్యాలను అల్‌జజీరా ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. ఆయన కుటుంబానికి చెందిన మరికొందరు ఈ దాడి నుంచి బయటపడ్డారని పేర్కొంది. అయితే ఇజ్రాయెల్ సైన్యం ఈ మరణాలను ధ్రువీకరించలేదు. గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడులతో లక్షలాది మంది ఇళ్లను వదిలి దక్షిణ ప్రాంతంలోని శిబిరాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు. మధ్య, దక్షిణ గాజాలోనూ దాడులు చేస్తుండడంతో మరణాల సంఖ్య తీవ్రంగా ఉంటోంది. కానీ తాము హమాస్ కమాండర్లే లక్ష్యంగా దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ అంటోంది. ఈ యుద్ధం కారణంగా మధనయ గాజాలోని ఐక్యరాజ్యసమితి గుర్తించిన నుసీరత్ శరణార్థి శిబిరంలో ఈ పాత్రికేయుడి కుటుంబం తలదాచుకున్నట్లు తెలుస్తోంది. దీనిని ఇజ్రాయెల్ దళాలు సురక్షిత ప్రాంతంగా పిలుస్తాయి. కానీ అక్కడే ఈ మరణాలు సంభవించడం విశేషం. ప్రస్తుతం గాజాలో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులు ప్రాణభయంతోనే పనిచేస్తున్నారని, గాజా సిటీ నుంచి దక్షిణ ప్రాంతం వైపు వెళ్తున్నారని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో వేసుకున్న టెంట్లు పగటిపూట న్యూస్‌రూమ్‌లుగా, రాత్రి పూట డార్మెటరీలుగా మారుతున్నాయని తెలిపాయి. వలసవెళ్లిన 30వేల మంది నాస్సర్ ఆసుపత్రిలో ఆశ్రయం పొందుతున్నారు. దాంతో కనీస సదుపాయాలు అందడం గగనమైపోతోంది. ఆసుపత్రిలోని జనరేటర్లతో పాత్రికేయులు తమ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు ఛార్జింగ్ చేసుకుంటున్నారు. ఇక మహిళా పాత్రికేయులు ఆసుపత్రి బయట పార్క్‌చేసిన కార్లలో రాత్రుళ్లు నిద్రిస్తున్నారు. కనీస సదుపాయాలు లేకపోవడంతో తక్కువ నీరు తాగుతున్నట్లు ఓ మీడియా సంస్థలో పనిచేస్తోన్న విస్సమ్ యాసిన్ వెల్లడించారు. అక్టోబరు 7వ తేదీన గాజాలో ఉన్న తన ఇంటిని వదిలివచ్చానని, ఇప్పటి వరకు తిరిగివెళ్లలేదని చెప్పారు. ఇజ్రాయెల్ దాడుల్ని కవర్ చేశానని, అయితే ఇంతటి క్లిష్టపరిస్థితుల్ని మాత్రం చూడలేదని చెప్పారు.

# భద్రత కలిగిన నగరాల్లో చెన్నైకి మొదటి స్థానం



**చెన్నై, అక్టోబర్ 26:** దేశంలో భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై మొదటి స్థానంలో నిలిచింది. గూగుల్ సంస్థ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బోస్నియా, హెర్జ్‌గోవీనా, బంజాలూకా విశ్వవిద్యా లయ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లేటన్ ఆడమోవిక్.. సెర్బియాకు చెందిన నంబియో అనే ప్రైవేటు సంస్థను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ ద్వారా ఆయన ప్రపంచంలోని ముఖ్యనగరాల భద్రతపై సర్వే నిర్వహించారు. పలు సంస్థలు నిర్వహించిన సర్వేల ఆధా రంగా, విధులకు వెళ్లే మహిళల భద్రత తదితర అంశాలపై సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలు ఇటీవల విడుదల కాగా, భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై జాతీయస్థాయిలో మొదటి స్థానంలోను, అంతర్జాతీయ స్థాయిలో 127వ స్థానంలో నిలిచింది. ఇక ఈ యేడాది ప్రారంభంలో అవతార్ అనే సంస్థ జీవన పరిస్థితులు, భద్రత, మహిళలకు ప్రాధాన్యం కల్పించే అంశాలు తదితరాలపై సర్వే నిర్వహించగా, అందులో 10 లక్షల మందికి పైగా ప్రజలు ఉన్న నగరాల జాబితాలో 78.4 పాయింట్లతో చెన్నై మహిళలకు అత్యంత భద్రత కల్పించే నగరంగా ఉన్నట్లు ప్రకటించారు. తాజాగా దేశంలోనే భద్రత కలిగిన నగరంగా చెన్నై ఎంపిక కావడంపై నగర పోలీసు శాఖ హర్షం ప్రకటించింది. భవిష్యత్తులోనూ ప్రజలకు తగిన భద్రత కల్పించేలా కృషి చేస్తామని నగర పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్ రాథోడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# చైనా శాస్త్రవేత్తల కంటికి ఎనిమిది వైరస్‌లు

చైనా, అక్టోబరు 26: ప్రపంచాన్ని 2019లో తాకిన కరోనా వైరస్ భయం అందరినీ నేటికీ వెంటాడుతూనే ఉంది. ఆ తర్వాత కరోనా వైరస్ ఆల్ఫా, బీటా, ఓమిక్రాన్ ఇలా పలు రూపాలను మార్చు కుని జనంపై దాడిచేస్తూనే వస్తోంది. కరోనా వైరస్ తొలిసారిగా చైనా నగర మైన ఊహాన్‌లో బయట పడింది. అనం తరం నెమ్మదిగా ప్రపంచం అంతటా విస్తరించింది. కొవిడ్-19కి వ్యాక్సిన్ కనుగొన్న తర్వాత కూడా కరోనా ప్రభా వం కనిపిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా చైనా దక్షిణ తీరంలోని ఉష్ణమండల ద్వీపమైన హైనాన్‌లో గతంలో ఎన్నడూ చూడని ఎనిమిది రకాల వైరస్‌లను చైనా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఎలుకల్లో ఈ వైరస్‌లను గుర్తించారు. ఎప్పుడైనా ఈ వైరస్‌లు ఎలుకల నుంచి మనుషులకు వ్యాపించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరి స్తున్నారు. దీంతో ఈ వైరస్‌లు మరో మహమ్మారి ముప్పుపై ఆందో ళనను సూచిస్తున్నాయి. కాగా భవిష్యత్ మహ మ్మారులను ఎదుర్కొనేందుకు ప్రపంచ ప్రజలను సిద్ధం చేసే దిశగా పరిశో ధకులు ఈ ఆవిష్కరణలు సాగి స్తు న్నారు. శాస్త్రవేత్తలు తమ పరి శోధ నల్లో భాగంగా 700 ఎలుకల నమూ నాలను సేకరించారు. వీటిలో ఎనిమిది కొత్త వైరస్‌లను కనుగొన్నారు. ఇందులో ఒకటి సార్స్-కోవ్-2, కొవిడ్-19కి కారణమైన వైరస్ కుటుంబానికి చెందినదని గుర్తించారు. గబ్బిలాలపై పలు పరిశోధనలు చేసి' బ్యాట్ ఉమెన్'గా పేరు తెచ్చుకున్న శాస్త్రవేత్త డాక్టర్ షి జెంగ్లీ నూతన వైరస్‌లకు సంబంధించి అందించిన వివరాలను వైరోలాజికా సినికా జర్నర్‌లో ప్రచురించారు. కాగా ఈ వైరస్‌లు మనుషులపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో తెలుసుకునేం దుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. వైరోలాజికా సినికా అనేది చైనీస్ సొసైటీ ఫర్ మైక్రోబయాలజీ (సిఎస్ఎం)కి చెందిన ప్రచురణ విభాగం. చైనా ప్రభు త్వం మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఎఫైర్స్‌కి చెంది నది. శాస్త్రవేత్తలు 2019-21 లో హైనా న్‌లో ఎలుకల గొంతు నుంచి 682 నమూనాలను సేకరించారు.

# 8 మంది భారత నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష!

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** భారత్‌కు చెందిన 8 మంది నౌకాదళ మాజీ అధికారులకు కొన్ని నెలల నుంచి ఖతార్ నిర్బంధంలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా వీరికి అక్కడి కోర్టు మరణశిక్ష విధించింది. గూఢచర్యం ఆరోపణలపై వీరికి ఈ శిక్ష పడినట్లు సమాచారం. ఎనిమిది మంది భారతీయులకు మరణశిక్ష పడినట్లు వార్తలు రావడంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ వార్త తమనెంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని.. దీనిపై న్యాయపోరాటం చేస్తామని వెల్లడించింది. 'నేవీ మాజీ అధికారులకు ఖతర్ కోర్టు మరణశిక్ష విధించిందన్న విషయం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ తీర్పునకు సంబంధించి పూర్తి సమాచారం కోసం వేచిచూస్తున్నాం. బాధితుల కుటుంబ సభ్యులతోపాటు న్యాయ బృందంతో టచ్‌లో ఉన్నాం. చట్టపరంగా ఉన్న అన్ని అవకాశాల కోసం అన్వేషిస్తున్నాం. ఈ కేసుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాం. ఈ తీర్పునకు సంబంధించిన విషయాన్ని ఖతర్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం' అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. గోప్యతకు సంబంధించిన కారణాల దృష్ట్యా ఈ కేసుపై ప్రస్తుతం ఎక్కువగా వ్యాఖ్యానించలేమని తెలిపింది. భారత్‌కు చెందిన 8 మంది నౌకాదళ మాజీ అధికారులు అల్ దహ్రా సంస్థలో పనిచేస్తున్నారు. ఖతర్ సాయుధ దళాలకు శిక్షణ, ఇతర సేవలు అందించే ఈ సంస్థను ఒమన్‌కు చెందిన ఓ మాజీ వైమానిక దళం అధికారి నిర్వహిస్తున్నారు. అయితే, భారత్‌కు చెందిన ఈ ఎనిమిది మంది ఖతర్ అధికారులు ఆగస్టు 2022లో నిర్బంధంలోకి తీసుకున్నారు. సబ్‌మెరైన్ కార్యక్రమాల్లో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలతో వీరిని నిర్బంధించినట్లు తెలిసింది. అయితే, వీరంతా భారత్ అధికారులతో మాట్లాడేందుకు ఖతర్ అనుమతి ఇచ్చింది. దీంతో భారత విదేశాంత శాఖ అధికారులు కలవడంతోపాటు ఖతర్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో పలుమార్లు బెయిల్‌కు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. వీరి నిర్బంధాన్ని ఖతర్ ప్రభుత్వం పొడిగించింది. చివరకు ఈ కేసు కోర్టులో విచారణకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఎనిమిది మందికి తాజాగా అక్కడి న్యాయస్థానం మరణశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

# అఫ్ఘానీయులు వెళ్లిపోవాల్సిందే..! డెడ్‌లైన్ వేళ పాక్ స్పష్టీకరణ

**ఇస్లామాబాద్,అక్టోబరు 26 :**అక్రమంగా ఉంటున్న అఫ్ఘానీయులు నవంబరు 1లోపు ఏదేశం విడిచి వెళ్లాల్సిందేనని, గడువు పొడిగించే ప్రసక్తే లేదని పాకిస్తాన్ స్పష్టం చేసింది. అనుమతి లేకుండా తమ దేశంలోకి వచ్చిన అఫ్ఘానీయులు వెంటనే తమదేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇది తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనే అని ఐరాస (యుఎన్) ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఇస్లామాబాద్ తన నిర్ణయంపై ముందుకెళ్తోంది. గడువు పొడిగింపు (నవంబర్1) ప్రసక్తే లేదని దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గడువు దాటిన.. ఇంకా ఇక్కడే ఉండేవారిని అరెస్టు చేసి, తరలించేందుకు వీలుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. స్థానికంగా మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు బలూచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. తమ ప్రాంతంలోనూ మూడు కేంద్రాలు ఉంటాయని ఖైబరు 'పఖ్తుంఖ్వా ప్రావిన్ తాత్కాలిక ముఖ్యమంత్రి అజంఖాన్ చెప్పారు. దేశం విడిచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేసినప్పటి నుంచి దాదాపు 60వేల మందికి పైగా అఫ్ఘాన్లు స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు ఆయన చెప్పారు. అఫ్ఘాన్‌ను 2021లో తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత లక్షలాదిమంది శరణార్థులు పాకిస్తాన్‌కు శరణార్థులుగా వచ్చారు. ఐరాస నివేదిక ప్రకారం .. దాదాపు 13 లక్షల మంది అఫ్గాన్ పౌరులు శరణార్థులుగా నమోదు చేసుకున్నారు. మరో 8.8 లక్షల మంది శరణార్థులుగా ధ్రువీకరణ పొందారు. మరో17 లక్షల మంది అక్రమంగా తమ దేశంలోకి చొరబడ్డారని మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఇటీవల పేర్కొన్నారు. అక్రమంగా వచ్చిన వారంతా నవంబర్ 1నాటికి తమ దేశం విడిచిపోవాలని ఆదేశించారు. లేదంటే భద్రతా బలగాల సాయంతో వారిని గుర్తించి.. బలవంతంగా బహిష్కరిస్తామన్నారు. మరోవైపు అఫ్ఘానిస్తాన్ ప్రజలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపడాన్ని ఐరాస ఇప్పటికే తీవ్రంగా ఖండించింది. దాదాపు 17 లక్షలకు పైగా అఫ్ఘాన్ శరణార్థులను బలవంతంగా స్వదేశానికి తరలించే ప్రక్రియను ఆదేశం చేపట్టడాన్ని తప్పు పట్టింది. ఇది తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొంది.


# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## గృహాల పేరుతో మహిళలను మోసం చేసిన జగన్- పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల పారిశుధ్య పనులుచేసి వినూత్న రీతిలో నిరసన




పాలకొల్లు, అక్టోబర్ 26 ప్రభాతవార్త : పాలకొల్లు పట్టణంలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను జగన్ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పూర్తిచేసి నిరు పేద మహిళలకు ఉచితంగా ఇవ్వనందుకు పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం వార్డుల్లో పారిశుధ్య కార్మికులతో కలిసి పారిశుధ్య పనులను నిర్వహించారు. శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయ సమీప ప్రాంతల్లో రహదారులపై తొలగించి ట్రాక్టర్ వాహనాల్లో వేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలతో మమేకమవుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ పేద మహిళల సొంతింటి కల టిడ్కో గృహాలను ఉచితంగా ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఒక బస్తా సిమెంట్, ఒక రూపాయి ఖర్చు చేయించకుండా మోసం, దగా చేశారని విమర్శించారు. సొంత ఇంటి కల తీరని మహిళలు అద్దె బాధలు, కష్టాలు ముఖ్యమంత్రి జగన్ కి తెలియాలనే ఉదయం ఇంటింటికి పేపర్ పంచడం, పారిశుధ్య పనులు వంటివి చేస్తూ నిరసన వ్యక్తపరిస్తున్నానని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో మొత్తం మీద 8 లక్షలు, పాలకొల్లులో 7149 టిడ్కో గృహాలను 90 శాతం పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వంలో 100 శాతం పూర్తయిన కొన్ని ఇళ్ళనే రంగులు వేసి ఈ ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన గృహాలను 10 లక్షలకు 20సంవత్సరాల పాటు తాకట్టు పెట్టే కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎద్దేవ చేశారు. పాలకొల్లు పట్టణ వాసులకు పెద్దగరువు ప్రాంతంలో నిర్మించాల్సిన 640 టిడ్కో గృహాలను రద్దు చేసిందని ఆరోపించారు. పట్టణంలో నీరు పేదలకు ఇంటి స్థలాల పేరుతో 20 కిలోమీటర్ల దూరంలో గల కాజా గొప్పు లో నివాసయోగ్యం కానీ నీటిలో పనికిరాని సెంటు భూమిని కేటాయిస్తుందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. జగన్ ఇచ్చిన మాట మేరకు ఉచితంగా మహిళలకు టిడ్కో గృహాలను అప్పగించకపోతే ప్రజా తిరుగుబాటు వస్తుందని, అందులో జగన్ కొట్టుకుపోతాడని హెచ్చరిం చారు.







## దసరా ఏనుగు ఉత్సవం





నరసాపురం ప్రభాతవార్త : దశాబ్దాలుగా సంప్రదాయంగా వస్తున్న మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే ఏనుగు ఉత్సవం వైభవంగా జరిగింది. లినరసాపురం పట్టణం మున్సిపల్ కార్యాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా మున్సిపల్ సిబ్బంది నిర్వహించిన ఏనుగు సంబరాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు . మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది కమిషనర్ మున్సిపల్ మేనేజర్ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి ఆరోగ్య రక్షణ జగనన్న సురక్ష లక్ష్యం





నరసాపురం రూరల్.... ప్రభాతవార్త : మండలంలోని పసలదీవి గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆరోగ్య రక్షణ జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఆయన అన్నారు. మన అందరి ఆరోగ్య బాధ్యతను తన ఆరోగ్య బాధ్యతగా తీసుకొని ఇంటి వద్దకే వైద్యులను పంపించి వైద్య సేవలను అందించటం మే కాకుండా సమస్యలను గుర్తించి మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ ఆసుపత్రికి పంపించి పూర్తిగా వైద్య సేవలను ఉచితంగా అందజేస్తున్నారని ఆయన చెప్పారు. అయినా ఖర్చు అంతయు ప్రభుత్వమే భరాయించి రోగి విశ్రాంతి సమయంలో నెల రోజులు పాటు గాసం కొరకు రూ:5 వేల రూపాయలు ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క రాధాకృష్ణజిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, లేసు పార్కుఅధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి ,ప్రజా ప్రతినిధులు కొట్టు ఏడుకొండలు కుట్టు వెంకట్రావు పులపర్తి త్రిమూర్తులు గుత్తుల మహేష్ గుబ్బల రమేష్ గుత్తుల భవాని తదితరులు పాల్గొన్నారు.

## పేరుపాలెం బీచ్ ఫెస్టివల్ కు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త :పేరుపాలెం బీచ్ ఫెస్టివల్ కు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి టూరిజం, రెవిన్యూ శాఖల అధికారులతో సమావేశమై పేరుపాలెం బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై సమీక్షించారు. జిల్లాలో పర్యాటకం అభివృద్ధిలో భాగంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు అవసరం ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. 2024 జనవరి మూడవ వారంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించటకు తేదీలను ఖరారు చేయాలని సూచనప్రాయంగా తెలిపారు. ఫుడ్ స్టాల్స్, డ్వాక్రా, లేసు ఉత్పత్తులు, పగటిపూట బీచ్ గేమ్స్, గాలిపటాలు పోటీలు, ఫైర్ వర్క్స్, సంగీత విభావరి, తదితర ఎంటర్టైన్మెంట్ ఈవెంట్స్ ను నిర్వహించేలా షెడ్యూల్ ను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో నరసాపురం ఆర్టీవో డాక్టర్ ఎం.అచ్యుత అంబరీష్, టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, టూరిజం డి.ఈ సత్యనారాయణ, జిల్లా టూరిజం అధికారి ఎస్.పట్టాభిరామ్, మొగల్తూరు తహసిల్దార్ జి.అనిత కుమారి, ఈ ఓ పి ఆర్ డి ఎం.నవీన్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి లోకేశ్వరరావు పాల్గొన్నారు.

## గడప గడపకు అర్జీలు సత్వరమే పరిష్కరించాలి : ఆళ్ల నాని



ప్రభాతవార్త–ఏలూరు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. 38, 34 డివిజన్ ల లోని సచివాలయాల పరిధిలో ఇటీవల నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై ఆయన గురువారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడప కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అన్నారు. అర్హత కలిగి ఉండి కూడా పథకాలు అందని వారికి సంబంధిత సాంకేతిక సమస్యలను సరిచేసి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యర్రంశెట్టి సుమన్, తోట శివ, తోట అప్పారావు,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్. పెదబాబు, డిప్యూటీ మేయర్ లు ఎన్ సుదీర్ బాబు, గుడిదేశి శ్రీనివాసరావు, కమిషనర్ వెంకటకృష్ణ, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం రమణీయం

### చిన్న తిరుపతి శ్రీనివాసుని వివాహ మహోత్సవం








ద్వారకా తిరుమల ప్రభాతవార్త : బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్న తిరుపతి వెంకటేశ్వరుని యొక్క కళ్యాణం అత్యంత వైభవంగా, కడు రమణీయంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తలు ఎస్ వి సుధాకర్ రావు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు తానేటి వనిత,గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు,వి ఐ పి లు, రాజకీయ నాయకులు, పోలీసులు,ఉన్నతాధికారులు వేలమంది భక్తుల మధ్య స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.





## సామాజిక మార్పు యువత తోనే సాధ్యం : జెసి

### -జూనియర్ యూత్ రెడ్ క్రాస్ క్లబ్ లో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి



ప్రభాతవార్త–ఏలూరు : మెరుగైన సమాజం, సామాజిక మార్పు కోసం యూత్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్బులు దోహద పడతాయని జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ గౌతమి సమావేశ మందిరంలో గురువారం జరిగిన జూనియర్, యూత్ రెడ్ క్రాస్ కమిటీ జిల్లా స్థాయి సమీక్షలో జెసి లావణ్య వేణి మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ చేయడం ద్వారా విద్యార్థులు, యువతకు మానవత్వం బోధ అవలంబిస్తుందని చెప్పారు. జూనియర్ రెడ్ క్రాస్ (జేఆర్సి), యూత్ రెడ్ క్రాస్ (వైఆర్సి)లలో అధిక సంఖ్యలో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థలు, విద్యార్థులు భాగస్వామ్యం జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. మిలియన్ సంఖ్యలో విద్యార్థులను జేఆర్సిలో చేర్చేందుకు రాష్ట్ర గవర్నర్ లక్ష్యాన్ని నిర్దేశించారని ఆ దిశగా పని చేసి సామాజిక మార్పునకు నాంది పలకాలని, ఇందుకోసం ప్రత్యేకంగా యాప్ ఏపీ రెడ్ క్రాస్ అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఐక్యత, నిష్పాక్షికత, స్వాతంత్ర్యం, సార్వత్రికత లాంటి సూత్రాల ఆధారంగా రెడ్ క్రాస్ పని చేస్తుందని, యువతలో ఈ భావజాలాన్ని పెంపొందించేలా కార్యక్రమాలకు రూప కల్పన చేయాలన్నారు. సామాజిక స్పృహ ఉన్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని చెప్పారు. ప్రతీ నెలకు ఒకసారి ఈ కమిటీ సమావేశం అవుతుందని లావణ్య వేణి పేర్కొన్నారు. యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లకు ప్రధమ చికిత్స మరియు విపత్తుల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణను ఇచ్చి ఆపద సమయాలలో జిల్లాలలోని వారి సేవలను వినియోగించుకోవచ్చునని అన్నారు. జూనియర్ మరియు యువజన రెడ్ క్రాస్ సంబంధించిన మార్గదర్శకాలను యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఐదు నుంచి 30 ఏళ్ల వయసు వారు ఇంటర్మీడియట్ లేదా 18 లోపు ఉన్న విద్యార్థులు 18 నుంచి 3%శ% వారు యూత్ రెడ్ క్రాస్ లో చేరవచ్చని తెలిపారు. మండల స్థాయిలో కూడా కమిటీ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు. ఇంకా జూనియర్ బృందాల కార్యకలాపాలు, జూనియర్ యువజన రెడ్ క్రాస్ నిర్వహణ తదితర అంశాలపై వివరించడం జరిగింది. ఈ సమావేశంలో డీఈవో శ్యాంసుందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని శర్మిష్ట రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ కెవి.సీతారాం, సెయింట్ థెరిసా కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ బి. కుమారి, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.విజయ బాబు, జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎంలు సూర్యనారాయణ, బి.శ్రీధర్ స్టూడెంట్స్ దుర్గాప్రసాద్, రేవంత్, సౌమ్య, లక్ష్మణరావు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 28న గడప గడనకు మన ప్రభుత్వం 200వ కార్యక్రమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోందని, అందులో భాగంగా చింతలపూడి నియోజకవర్గంలోని జంగారెడ్డిగూడెం పట్టణంలో ఈ నెల 28వ తేదిన 200వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని ఎమ్మెల్యే ఎలీజా క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానం నుంచి అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో భారీ బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం నాలుగు గంటలకు స్థానిక బోసు బొమ్మ సెంటర్ వద్ద స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు ప్రదర్శన జరుగుతుందని, అనంతరం రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించనున్నట్టు తెలిపారు. గంగానమ్మ గుడి సెంటర్ వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభలో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన మేలును, వివరాలను తెలియపరుస్తామన్నారు. 5 గంటలకు సభ ముగుస్తుందన్నారు. పట్టణంలో 200వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులందరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు ప్రప్రథమంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో ప్రారంభమైందన్నారు. 100వ రోజు ధర్మాజీగూడెంలో, 150వ రోజు కామవరపుకోటలో, 175వ రోజు చింతలపూడి నగర పంచాయతీలో నిర్వహించగా, 200వ కార్యక్రమం జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం పూర్తవడానికి మరొక వంద రోజులు పడుతుందన్నారు. నియోజకవర్గంలో 60 సచివాలయాలకు పైగా ఈ కార్యక్రమం జరిగిందని, ప్రతీ సచివాలయానికి రూ. 20లక్షలు చొప్పున అభివృద్ధి పనుల నిమిత్తం కేటాయించామని, ఆ నిధులతో పనులు పూర్తి కాగా, వారికి ఇవ్వాల్సిన సొమ్ములు అందజేయడం జరిగిందన్నారు.




ఈ సమావేశంలో వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, సొసైటీ మాజీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, జిల్లా యువజన సంఘం ప్రెసిడెంట్ పడమటి గిరిబాబు గౌడ్, కౌన్సిలర్లు నేకూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, దొంత మాధవ్, ఎల్‌వీఆర్, తడికమళ్ల మురళీ, పంది రాజాగౌడ్, గూడపాటి రాధాకృష్ణ, చనమాల శ్రీనివాసరావు,వెంపా ఐజీ, కాసర సోమిరెడ్డి, కాసర బన్ని, నౌదు అశోక్, గురజాల పార్థసారథి, కంచర్ల నాగేశ్వరరావు తదిరతులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ మన సంస్కృతి కాదు - డీఎస్పీ శ్రీనాథ్

భీమవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త :యువత మనస్సును అదుపు చేసుకున్నప్పుడే కొరికలకు అడ్డుకట్ట వేసినప్పుడే భవిష్యత్ బంగారు బాట అవుతుందని డీఎస్పీ శ్రీనాథ్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పోటీలను నిర్వహించారు. డీఎస్పీ శ్రీనాథ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులుగా తోటి విద్యార్థులతో స్నేహ పూర్వకంగా ఉండాలే తప్ప ర్యాగింగ్ చేయకూడదని అన్నారు. విద్యార్థులు కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ నశనం అవుతుందని, ప్రజా రక్షణలో పోలీసులు వృత్తి ధరంగా ఉన్న ప్రతి పౌరుడు కూడా శాంతి భద్రతల విషయంలో సహకరించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ మన రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, దిశా వ్యవస్థ, ర్యాగింగ్ వంటి అంశాలపై కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించామని, 81 మంది విద్యార్థులు పాల్గొన్నారని, 31న ముగింపు రోజున బహుమతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెండో పట్టణ సిఐ డి శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ కృష్ణచైతన్య, దిశా ఇన్ స్పెక్టర్ జయలక్ష్మి అధ్యాపకుల విద్యార్థులు పాల్గొన్నారు.



# సమరయోధుల స్మృత్యర్థం అమృత వనం

నిడమర్రు, అక్టోబరు 26, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుల స్మారకం ఢిల్లీలో అమృత వనం నిర్మించనున్నారని, దీనిలో అందరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ సాయిరాజ్ అన్నారు. అమృత్ మహోత్సవాల్లో భాగంగా నా దేశం –నా మట్టి కార్యక్రమం గురువారం మండల కేంద్రమైన నిడమర్రులో నిర్వహించారు. ఈ సందర్భంగా నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కలశాలతో అన్ని పాఠశాలలకు వెళ్ళి మట్టి సేకరించారు. అనంతరం తహసీల్దార్ సాయిరాజ్ మాట్లాడారు. ఎంఈవో పి.శేషు మాట్లాడుతూ అమృతవనం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని దేశభక్తిని చాటుకోవాలన్నారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, సర్పంచ్ ఉమామహేశ్వరరావు, మరో ఎంఈవో కే.రాంబాబు, ఎస్సై శ్రీనుబాబు, ప్రధానోపాధ్యాయిని బి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లావణ్య దేవి, అప్పారావు, ప్రసాద్, పద్మావతి,




నరసింహారావు, కృష్ణప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ-క్రాప్ ముసాయిదా జాబితా ప్రచురణ

నిడమర్రు, అక్టోబరు 26, ప్రభాతవార్త : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ-క్రాప్ ముసాయిదా జాబితా ప్రచురించినట్లు మండల వ్యవసాయాధికారిణి ఎస్.గీతాదేవి తెలిపారు. గురువారం నిడమర్రులో ఆమె విలేఖర్లతో మాట్లాడారు. సామాజిక తనిఖీని పురస్కరించుకుని ఈ జాబితాలను ప్రచురించినట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితాపై ఎటువంటి అభ్యంతరాలు, తప్పొప్పులు ఉంటే ఈ నెల 29వ తేది లోపు తెలియజేయాలన్నారు. ఇందు కోసం గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులను, గ్రామ ఉద్యాన సహాయకులు, వీఎస్ఏలను సంప్రదించాలని సూచించారు. ఇది చివరి అవకాశమని, తదుపరి ఎటువంటి చేర్పులు, మార్పులు ఉండవని స్పష్టం చేశారు.



# ఈ- క్రాప్ ముసాయిదా లిస్ట్ ప్రదర్శన

పెనుమంట్ర, అక్టోబర్-26, ప్రభాతవార్త: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలు వద్ద ఈనెల 26వ తేదీ నుండి 29 వరకు సామాజిక తనిఖీ లో భాగంగా అన్ని ఖరీఫ్ సీజన్-2023 సంబంధించిన ఈ-క్రాప్ ముసాయిదా లిస్ట్ ను ప్రదర్శించటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి ఏ జోషిలా తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ రైతు సోదరులు అందరూ ఈ లిస్టును పరిశీలించుకొని వారి యొక్క పంట నమోదు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే రైతు భరోసా కేంద్రం నందు ఉన్న వి ఏ ఏ లను సంప్రదించాలన్నారు. అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా తెలియజేసి సరిచేసుకోవాలని అన్నారు. అయితే ఈ-క్రాపు సంబంధించిన లిస్టు 29వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఈ లోపునే రైతులు అభ్యంతరాలు తెలియజేసినట్లయితే వాటిని విఏఏ లు సవరిస్తారని తర్వాత పూర్తి



అయినటువంటి తుది ముసాయిదా లిస్టును చివరిగా ప్రదర్శించడం జరుగు తుందని అన్నారు. అలాగే పంట నమోదు సంబంధించిన విషయాలు గ్రామసభల ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గోవాలని కోరారు.

# కలరాయన గూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం

లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 25...లింగపాలెం మండలం కలరాయగూడెం గ్రామంలో 199 వ రోజు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న చింతలపూడి శాసన సభ్యులు ఉన్నమట్ల ఎలిజా ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన నవరత్నాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చల్లగుల్ల రవిబాబు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు



# పోరాటాల ద్వారానే మహిళలు హక్కులు సాధించుకోగలిగారు
## మహిళా సంఘ నేత దుర్గాభవాని వెల్లడి

ఉండి, అక్టోబరు 26 ప్రభాత వార్త : భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు) పోరాటాల ఫలితంగానే మహిళా హక్కులు, చట్టాలు సాధించుకోవడం జరిగిందని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గా భవాని అన్నారు. గురువారం ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు జరిగిన మహిళా సమాఖ్య పశ్చిమ గోదావరి జిల్లా 15 వ జిల్లా మహాసభల్లో దుర్గా భవాని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాసభకు నెక్కంటి జగదాంబ, సావారపు దేవి, యర్రంశెట్టి శాంతమణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. దుర్గాభవాని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా మహిళా చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో ప్రభుత్వాలుకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మహిళా సమాఖ్య దేశ వ్యాప్తంగా పోరాటాలు సాగించిందన్నారు. చట్టాన్ని ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు 2029 తర్వాత అమల్లోకి వస్తాయనడం మహిళలను వంచించడమేనన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం, సాధికారతే తమ లక్ష్యమని చెపుతున్న ప్రభుత్వాలు ఆచరణలో మహిళలకు మొండి చేయి చూపుతున్నారన్నారు. మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వంద రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తాం, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం, నల్లధనం వెలికితీసి ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తాం, మహిళా సంక్షేమం సాధికారతే తమ




లక్ష్యమని వాగ్దానాలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏఒక్క హామీ అమలు చేయలేదన్నారు సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకుపోతున్న వారిని చిన్నచూపు చూడటం వివక్షత కొనసాగుతూనే ఉందన్నారు..సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు ఉద్యమిస్తే పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ లేదన్నారు. జిల్లా కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, తిరుమాని కామేశ్వరరావు, సీపీఐ నాయకులు సనపల శ్రీనివాస్, మండల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉల్లింకల జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత మహిళా సమాఖ్య పతాకాన్ని మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు సావారపు దేవి ఎగురవేశారు.

# తెలంగాణ ఎన్నికల్లో చంద్రబాబు అరెస్టు కచ్చితంగా ప్రభావం చూపుతుంది

పెనుమంట్ర, అక్టోబర్-26, ప్రభాతవార్త: తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రభావం ఉంటుందా అంటే? కచ్చితంగా ఉంటుందని నర్సాపురం పార్లమెంట్ దేవాంగ బిసి సాధికారిక సమితి కన్వీనర్ రోబ్బి భాస్కరరావు అన్నారు. గురువారం అయిన ఆచంట లో చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో జరుగుతున్న అక్రమ అరెస్ట్ కు సంబంధించి జరుగుతున్న నిరాహార దీక్ష లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని మన రాష్ట్రంలోనే కాదు, దేశమంతా కూడా తెలుసని అన్నారు. తెలంగాణలో సీబీఐ కేసులు ఎక్కువగా ఉన్నది హైదరాబాద్ లోనే నని వాటిని ఆపడానికైనా కేసీఆర్ ను గెలిపించి తీరాలి అని పట్టుదలతో జగన్ ఉన్నారని అన్నారు. మోడీ తన కాలి దగ్గరకి చంద్రబాబు నాయుడు ని రప్పించుకోవడం కోసం,, కాళ్లకు బురద పూసుకుని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస రెడ్డి, ఆచంట ఎంపీపీ



దిగుమర్తి సూర్య కుమారి, పెనుమంట్ర మండలం మాజీ వైస్ ఎంపీపీ కట్ట బాలాజీ వన్ కుమార్, నర్సాపురం పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి దొంగ శ్రీనివాస్ ,పొలమూరు రాజేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై సంఘీభావంగా..!

పెనుమంట్ర, అక్టోబర్-26 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ నా రెస్టుకు నిరసనగా మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ ఆధ్వర్యంలో 44 వ రోజు రిలే నిరాహార దీక్షలో ఆచంట ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో మాజీ ఎంపీపీ కట్ట బాలాజీ వన కుమార్, నర్సాపురం పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి దొంగ శ్రీనివాస్, పొలమూరు రాజేష్ నాయకులు, టీడీపీ మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస రెడ్డి(బుల్లా) ,తమనంపూడి దుర్గ రెడ్డి, రొబ్బి భాస్కర రావు పాల్గొన్నారు



# భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి



భీమవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త : బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ప్రజలలోనికి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం శాఖల అధికారులతో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించండి ఆడపిల్లకు చదువు చెప్పండి స్లోగన్ ల వరకే పరిమితం కాకుండా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆడ, మగ లింగ వివక్షతను ప్రజల మనసుల నుండి దూరం చేయాలన్నారు. ప్రతినెల పాఠశాలలో ఆడపిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి ప్రోగ్రెస్ కార్డు లాగా అందజేయాలన్నారు. స్త్రీ పురుష సమానత్వం ఇంకా అంతంత మాత్రం గానే ఉందని, ఒక ఆడపిల్ల, ఒక మగ పిల్లవాడు చేసిన ఒకే తప్పును ఒకేలా చూడలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. బాల్య వివాహాలపై ఎన్ఫోర్స్మెంట్ పెద్ద ఎత్తున కొనసాగించాలన్నారు. వైద్య శాఖ, విద్యాశాఖ అధికారులు ఆడ పిల్లల విద్యా, ఆరోగ్యంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకటరమణ, డిఎం అండ్ హెచ్ డా.డి.మహేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ కార్యకర్త మృతి

చాట్రాయి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కంచు బంగారు బుధవారం రాత్రి మృతి చెందారు. చాట్రాయి మండలం చనుబండ గ్రామానికి చెందిన బంగారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకుగా పని చేశారు. పార్టీ కార్యకర్త మృతి చెందిన విషయం తెలుసుకున్న ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కందుల కృష్ణ మృతునికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు.

# 28న చంద్రగ్రహణం - మద్ది ఆలయం మూసివేత

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల 28వ తేది సాయంత్రం 5 నుంచి మూసివేయనున్నట్టు, సంప్రోక్షణ అనంతరం ఆదివారం ఉదయం 8 గంటలకు నుంచి యథావిధిగా దర్శనానికి అనుమతించబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో కొండలరావు తెలిపారు.

# విశేషాలంకరణలో నూకాలమ్మ దర్శనం




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా గురువారం జంగారెడ్డిగూడెంలోని శ్రీచక్ర సహిత శ్రీనూకాలమ్మ వారు విశేషాలంకారంలో బ్రహ్మాండ దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కళ్యాణ వేదిక వద్ద అర్చకులు సర్వదేవతా నిలయమైన గోమాతకు పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ గోమాతను పూజించడం వల్ల సర్వ శుభాలు కలుగుతాయన్నారు. ఈ నెల 28వ తేదిన సాయంత్రం 4 గంటలకు ఆలయ యాగశాలలో లోక కళ్యాణార్థం 56వ చండీ హోమం జరుగుతుందని, పాల్గొనదలచిన భక్తులు ఆలయ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. నూకాంబిక సేవా బృందం సభ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.



ఈరోజు పాలకొల్లు పట్టణంలో మహాశక్తి కార్యక్రమం 3 ,19 వార్డులందు చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోని వివరిస్తూ కరపత్రాలు పంచుకుంటూ వార్డుల్లో తిరిగిన తెలుగు మహిళలు. పాలకొల్లు ప్రభాతవార్త

# జగన్ పాలనలో కరవు విలయతాండవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో కరవు, సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్ చంద్రశేషు తెలిపారు. మండలంలోని శ్రీనివాసపురం, అక్కంపేట తదితర ప్రాంతాల్లో రైతు అధ్యక్షుడు ఎలికే ప్రసాద్ ఆధ్వర్యంలో వరి చేలను గురువారం టీడీపీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ వర్షాకాలంలో కూడా కనీసం వర్షాలు లేక వర్షాధారిత ప్రాంతాల్లో పంటలు వేసి నీరు లేక పంటలు అన్ని ఎండిపోయి తీవ్ర నష్టాల పాలవుతున్నామన్నామని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. రైతు నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదం దరిద్రమైన పాదమని, మొదటి రెండేళ్ళు కరోనా, నాల్గవ సంవత్సరం కళ్ళ కలకల వ్యాధి, జ్వరాలు, ప్రస్తుతం కరవు ఇతని పరిపాలన అంతా ఇదే దరిద్రమైన పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, యువ నాయకులు అన్నపురెడ్డి గంగాధర్, తడికల మోహన్, రాగాని శ్రీను, పులపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణ బేరి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

నిడదవోలు అక్టోబర్ 26 (ప్రభాతవార్త) :సీపీఎంఆధ్వర్యంలో నవంబర్ 15న విజయవాడలో జరిగే"ప్రజా రక్షణ భేరి"బహిరంగ సభ వాల్ పోస్టర్ ను సిపిఎం శ్రేణులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని రకాలుగా ద్రోహంచేస్తూ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నా కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వంతో వైసీపీ. టీడీపీ జనసేన పార్టీలు ఎందుకు అంటకాగుతున్నాయో. రాష్ట్ర ప్రజలకు వివరించటానికి ప్రజా భేరి కార్యక్రమం లో వివరించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర మొత్తంలో మూడు చోట్ల నుండి ప్రజా భేరి యాత్ర కొనసాగుతుందని. నవంబర్ 6వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు రాజమండ్రి చేరుకుంటుందని. అన్నారు రాష్ట్రంలో వైసీపీ టీడీపీ



జనసేన పార్టీలు మెతక వైఖరి అవలంబిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను ప్రజల హక్కులను మోడీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యర్రా శ్రీనివాస్. రసూల్ శ్రీ రామ్ రామ కృష్ణ పండు. దొర లక్ష్మణ్ తది తరులు పాల్గొన్నారు.

# పునరావసం కల్పించకుండా ఇండ్లు తొలగించరాదు

ఉండి. అక్టోబర్26. ప్రభాతవార్త: ఎమ్మెల్యే రామరాజు జనసేన ఇంచార్జ్ నాగరాజు అధికారులకు ఆదేశం. మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో రోడ్డు ప్రక్కన నివాసం ఉంటున్న నిరుపేద బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా ఇండ్లు తొలగిస్తే సహించేది లేదని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు జనసేన ఉండి నియోజకవర్గ ఇన్చార్జి జుత్తిగ నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం డ్రైనేజీ ,ఆర్ అండ్ బి, రెవెన్యూ, పంచాయతీ, ఉన్నత స్థాయి అధికారులతో రామరాజు నాగరాజు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేటుకు ఉన్నత స్థాయి అధికారులు కూడా పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల తప్పిదం వల్ల బాధితులు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరం ఉన్న చోట సైడ్ వాల్స్ నిర్మించకుండా అనవసరమైన చోట నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తప్పిదం వల్ల నివాస బాధితులు బలి కావాలని ప్రశ్నించారు. అధికారులు ఇష్ట రీతిన ఇండ్లు తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు . 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న బాధితు కుటుంబాలకు పునరావాసం కల్పించిన తర్వాతనే పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు కూడా బాధితు కుటుంబాలకు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో డ్రైనేజీ జేఈ జయ ప్రకాష్ ఆర్ అండ్ బి జె ఈ శ్రీహర్రాజు డ్రైనేజీ ఎస్సీ, పంచాయతీ కార్యదర్శి ఊహ, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాదు గ్రామ సర్పంచ్ కేశన శాంతి కుమారి బలుసులరావు, ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
II JUNIOR CIVIL JUDGE,CUM
VI ADDL MM , AT UPPAL, LB NAGAR
IN
O.S.No. 1912 of 2022
Between :
MILLENIUM ADVANCED MATERIALS PVT LTD, A Company Incorporated under the Companies act 1956 with MSME Registration - TS09B0019337 Having Factory at Plot No. 63/1, Phase I IDA, Cherlapally, Ranga Reddy Dist, Telangana - 500051. Represented by its Director, Mr. O. Vasudeva Reddy, S/o.O. Raghava Reddy, Aged about 54 years, Occ: Director.
..... Plaintiff
AND
N-SHINE INDUSTRIES Survey No 54/14, Door No 4-1/1, Padala, Tadepalligudem West Godavari (Dist), Andhra Pradesh- 534101.
..... Defendant
To
N-SHINE INDUSTRIES ,Survey No 54/14, Door No 4-1/1, Padala, Tadepalligudem West Godavari (Dist), Andhra Pradesh- 534101, Represented by its Proprietor.
Please Take Notice that the above said plaintiff had filed a suit against you for recovery of money . The Hon'ble court had posted the above matter which is listed on 15-11-2023 at 10:30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
( BY ORDER OF THE HON'BLE COURT )
G S JAGANNATH ,
K NAGA SANTOSH
ADVOCATES
Plot No.7, Venkat Sai Nagar, Peerzadiguda, Uppal-98
8247253245 / 9885279055

# ఈ నెల 30 నుంచి భైరవపట్నం రైల్వే గేటు మూసివేత

మండవల్లి అక్టోబర్ 26 (ప్రభాతవార్త) :కైకలూరు – గుడివాడ రోడ్డులోని భైరవపట్నం మెయిన్ రైల్వే గేటును ఈ నెల 30 నుండి నవంబర్ 1 వరకు మూసేస్తున్నామని రైల్వే అధికారులు గురువారం తెలిపారు. ఈ మేరకు పామర్రు – దిగమర్రు (ఎన్ హెచ్ 165) రహదారిపై ఉండే ' గేట్ నెం. 79 ను ఈ నెల 30వ తేదీ ఉదయం 7 గంటల నుంచి నవంబర్ 1వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మూసేస్తామని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల గుండా ప్రయాణించాలని రైల్వే అధికారులు కోరారు.

## కృష్ణా మిల్క్ డైరీ లో పాలు పోస్తే ఎన్నో లాభాలు

చాట్రాయి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : కృష్ణా మిల్క్ డైరీలో రైతులు పాలు పోస్తే ఎన్నో లాభాలు ఉన్నాయని కృష్ణా మిల్క్ డైరీ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు అన్నారు. కళ్యాణ లక్ష్మి పేరుతో పాలు పోసే రైతుల కుటుంబంలో వివాహము అయితే 20000 విలువచేసే బంగారు నాణేలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే తుమ్మగూడెంలో పాలు పోస్తున్న రైతు కుటుంబాలు చీకటి శ్రీనివాసరావు కుమారుడు జితేంద్రనాథ్, మండలపు సీతారామయ్య కుమారుడు గోపాలకృష్ణ పెళ్లి కుమారులకు బంగారు నాణేలను అందజేశారు. అంతేకాకుండా సబ్సిడీపై పశు



గ్రాసం అందిస్తున్నామని 24 గంటలు పశువులకువైద్య సేవలు అందించేందుకు మొబైల్ వ్యాన్ కూడా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఫోన్ చేస్తే రైతుల ఇంటి వద్దకే వచ్చి పశువులకు వైద్యం అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలసీతల కేంద్రం మేనేజర్ టి సాంబశివమూర్తి, సంఘ అధ్యక్షులు మండలపు పద్మావతి, పాలకవర్గ సభ్యులు, రూట్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారికి కలశం అందజేత

లింగపాలెం: ప్రభాతవార్త అక్టోబర్ 26 : అమర జవాన్లు, దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు ఏర్పాటు చేసిన మేరా మాటి ం మేరా దేశ్ కార్యక్రమం లింగపాలెం మండలంలోని అన్ని పాఠశాలల్లో విధిగా నిర్వహించడం జరిగిందని, విద్యార్థుల్లో దేశభక్తి రగిల్చేందుకు పాఠశాల స్థాయిలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి జంగం రవీంద్ర తెలిపారు. మండలంలో ఉన్న ప్రతీ పాఠశాల నుండి సేకరించిన కలశాలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందర్ కి గురువారం అందజేయడం జరిగిందని అన్నారు. ఎంఈవో వెంట సిఆర్ఎమ్ టిలు కుమార్



మంగళం, కనకరాజు ఉన్నారు.

# చాట్రాయిలో ట్రాఫిక్ ఇబ్బందులు - పట్టించుకోని పోలీసులు

చాట్రాయి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి లో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో నానా తంటాలు పడుతున్నారు. చాట్రాయి సెంటరు ఇరుకుకావడంతో నిత్యం వందలాదిగా వాహనాలు తిరుగుతూ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. ఉదయం సాయంత్రం వేళల్లో స్కూలు బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఒకే సమయంలో రావడంతో ప్రజల కష్టాలు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. దీనికి తోడు ఇటీవల కాలం నుండి భారీ వాహనాలు విరివిగా వస్తుండటంతో సెంటర్లో ట్రాఫిక్ పరిస్థితి మరింత అధ్వానంగా తయారయింది. భారీ వాహనాలకు హారన్ శబ్దాలు కూడా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఉలిక్కిపడుతున్నారు. భారీ వాహనాలకు ఈ రోడ్లో అనుమతి లేకపోయినప్పటికీ యథేచ్ఛగా తిరుగుతున్న అధికారులు మాత్రం అంటీముంటున్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చాట్రాయి పోలీస్ స్టేషన్లో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ ఒక కానిస్టేబుల్ కూడా ఉదయం సాయంత్రం వేళల్లో సెంటర్లో పహరా కాయకపోవటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం కేవలం రెండు గంటలు మాత్రం పోలీసులు సెంటర్లో ఉంటే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకుండా ఉంటాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డు కావడంతో నిత్యం వందలాది



వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. దీనికి తోడురాజధాని అమరావతికి వెళ్లే రోడ్డు కూడా ఇదే కావడంతో వాహనదారుల హడావుడి ఎక్కువగా ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కు బిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు. రోడ్డు వెడల్పు చేస్తారని సుమారు 15 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నా ఏ ప్రభుత్వం అధికారులకు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందాన తయారైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరి కోతలు మొదలైనందునం వ్యవసాయ ట్రాక్టర్లు కూడా ఎక్కువగా తిరగటంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ లో నియంత్రించేందుకు ఉదయం సాయంత్రం వేళలో ఒక కానిస్టేబుల్ నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సుధామ పౌండేషన్ సేవలు అభినందనీయం

మండవల్లి అక్టోబర్ 26 (ప్రభాతవార్త) : సుధామ పౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్ర. ప. ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్. ఎస్. భాస్కరరావు అన్నారు. గురువారం లింగాల జడ్పీ హెచ్ స్కూల్ లో 10వ తరగతి చదివి రాజీవ్ గాంధీ ఐ ఐటీ ( శ్రీకాకుళంలో) లో ఫ్రీ సీటు పొందిన సురేంద్ర కి సుధామ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రొ. విజయకుమార్ రూ. 10 వేలు నగదును




అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు అందించే సహకారాన్ని అందుకొచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.

# మా ఉన్నతికి ఎస్ ఆర్ కే ఆర్ అందించిన ప్రోత్సాహం కారణం


భీమవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త : ప్రపంచంలో పేరెనిక గన్న ఉన్నత సంస్థల్లో ఉన్నత స్థానాల్లో తాము ఎదగటానికి ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అందించిన ప్రోత్సాహమే కారణమని దేశ విదేశాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 1994- 98 బ్యాచ్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 25 సంవత్సరాల రజితోత్సవ వేడుకలు కళాశాల గురువుల మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దుబాయ్, దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి పట్టణాలలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత అందరూ ఒక్క చోటకు చేరారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఒకరినొకరు ఆహ్లాదంగా పరిచయాలు చేసుకొని నాటి కళాశాలలో అనుభవాలను పంచుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత ఇప్పుడే కలవడంతో కొందరు ఉద్వేగానికి లోనయ్యారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఎక్కడికి వెళ్లినా ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి వచ్చామని చెప్పగానే తమకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అప్పటి సివిల్ ఇంజనీరింగ్ హెడ్, ప్రస్తుత కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ చిన అమీరం వంటి చిన్న గ్రామంలో పెట్టిన ఈ కళాశాల ప్రపంచంలోనే ప్రఖ్యాత విద్యాసంస్థగా ప్రగతి సాధించింది అంటే అందుకు పూర్వ విద్యార్థులు సాధిస్తున్న విజయాలు కారణంగా ఆయన పేర్కొన్నారు. మూడు కోర్సులతో ప్రారంభించిన కళాశాల నేడు 12 కోర్సులు వరకు విస్తరించడం, పరిశోధనా కేంద్రాలు కూడా ఏర్పాటు చేయడం కళాశాల ప్రగతికి సంకేతంగా అయిన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏ సి ఎస్ వి ప్రసాద్, డాక్టర్ పి ఏ రామకృష్ణంరాజు, ప్రొఫెసర్ ఎం. వి జి ఎస్ శర్మ, ప్రొఫెసర్ ఆర్ కృష్ణ కుమార్, డాక్టర్ ఏ సుబ్రమణ్య రాజు, ప్రొఫెసర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా. అమెరికా నుండి వచ్చిన రజిత మాట్లాడుతూ తాను చదువుకున్న రోజుల్లో చదువుతోపాటు సాంస్కృతిక



కార్యక్రమాలకి ప్రాధాన్యత ఇచ్చే వారిని ఆ సమయంలో తాను భరతనాట్యం కూడా చేసినట్లు గుర్తుచేసుకొన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఒక పెద్ద సంస్థలో ఉన్నత ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పారు. న్యూజిలాండ్ నుంచి వచ్చిన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కళాశాల ప్రాంగణం చూస్తుంటే మరోసారి ఇక్కడ చదువుకోవాలని అనిపిస్తుంది అన్నారు. తను న్యూజిలాండ్ లో ఉన్నత స్థానంలో ఉన్న ఎప్పుడైనా భారతదేశంలో అడుగుపెడితే తనకు ఎస్ ఆర్ కే ఆర్ గుర్తు వస్తుందని 25 సంవత్సరాల నాటి మిత్రులను కలుసుకోవడం మరపురాని అనుభూతిని నింపుతుందని పేర్కొన్నారు.

# దైవానుగ్రహం పొందాలి

కామవరపుకోట, అక్టోబర్ 26, ప్రభాతవార్త. :మాల ధారణ చేసిన స్వాములందరూ భక్తిశ్రద్ధలతో దీక్షను చేపట్టి స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని కామవరపు కోట శ్రీ లక్ష్మీ హయగ్రీవ లలితా శ్రీ పీఠాధిపతులు శ్రీ సుదర్శనం దుర్గ బాబు అన్నారు. కామవరపుకోట లోని శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న బిక్ష కార్యక్రమానికి గురువారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన దుర్గ బాబు స్వాములను ఉద్దేశించి ఉపన్యాసించారు. గత ఏడు సంవత్సరములుగా మాల ధారణ చేసిన స్వాములందరికీ 45 రోజులు పాటు బిక్షలను ఏర్పాటు చేయటం అభినందించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అన్నదాన కమిటీ సభ్యులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉ ంటుందన్నారు. అనంతరం స్వాములకు బిక్షలను వడ్డించారు. అమెరికాకు చెందిన శ్రీ ఆకుమర్తి మహేశ్వరి కుటుంబ సభ్యుల



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండవ రోజు బిక్షలలో జి సుమారు 300 మంది స్వాములు పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, మారం రమేష్, బొల్లు సత్యనారాయణ, వీరమల్ల మధుసూదన్ రావు, వాసు, సతీష్, బుజ్జి , దుర్గాప్రసాద్, అజయ్, కాకి చంటి తదితరులు పాల్గొన్నారు.

# పంట సామాజిక తనిఖీ

పోదూరు, అక్టోబర్ 26, ప్రభాత వార్త : పంట సామాజిక తనిఖీ జాబితా ప్రతి రైతుకు అందుబాటులో ఉంటుందని వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ అన్నారు. మండలంలో గురువారం రైతు భరోసా కేంద్రం వద్ద అయన మాట్లాడుతూ ఈ నెల 29 నుండి రైతు భరోసా కేంద్రాలలో - పంట శమోదు చేసుకున్న రైతుల జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం అందుబాటులో ఉ ంటుందని అన్నారు. రైతులు, రైతు భరోసా కేంద్రంకు వెళ్ళి తమయొక్క వివరములు సరిచూసుకుని ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఈ నెల లోపు దరఖాస్తు చేసుకుని వాటిని సరి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు



భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో రోడ్డుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..

భీమవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త : భీమవరం ఆర్టీసీ డిపో వద్ద రూ 25 లక్షల తో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని ప్రణాళిక బద్ధంగా చేస్తున్నామని అన్నారు. భీమవరం పట్టణం అభివృద్ధికి సంబంధించి కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే అభివృద్ధి పరంగా భీమవరం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి శాయ శక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రతి వార్డులోనూ తాము చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నామని ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు.

**డిపో రోడ్డు మలుపు వద్ద కట్టడాలను తొలగించండి...**

ఆర్టీసీ డిపో రోడ్డు మలుపు వద్ద ఉన్న కట్టడాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. ఆర్టీసీ డిపో వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. అయితే ఈ మలుపులో ఉపయోగం లేని కట్టడాలు ఉన్నాయని, వాటిని తొలగిస్తే మలుపు వద్ద ప్రమాదాలు జరగవని ఆయన సూచించారు. వెంటనే ఈ పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, చెలంకి గిరి వేంద్ర విజయ దుర్గ, గాదిరాజు రామరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, కోడె యుగంధర్, చెలంకి గిరి ,ఏ ఎస్ రాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్,



నందమూరి ఆంజనేయులు, కందికట్ల ఎడ్వర్డ్, గంటా సుందర్ కుమార్, కట్టా రవికుమార్, కాకిలేటి బాసు, భలే ఏసుబాబు, రామిశెట్టి జై సూర్య, కొత్తల కృష్ణ బాబు, మెంటే బలరాం, పాలపర్తి జోనా , మున్సిపల్ ఎం ఇ త్రినాధరావు , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేడే టీడీపీ విస్తృత స్థాయి సమావేశం.

అత్తిలి - అక్టోబర్ 26( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు భోగవల్లి బాపయ్య , అన్నపూర్ణమ్మల కాకతీయ కళ్యాణ మండపం నందు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరుగుతుంది. ముఖ్య అతిథులుగా జోన్ 2 ఇంచార్జ్ పత్తిపాటి పుల్లారావు, ,జోన్ 2 కోఆర్డినేటర్ మందలపు రవి , నరసాపురం పార్లమెంట్ అధ్యక్షురాలు తోట సీత రామలక్ష్మి , తణుకు నియోజకవర్గం పరిశీలకు దాసరి శ్యామ్ చంద్ర శేషు పాల్గొంటారు. క్లస్టర్ , యూనిట్, బూత్ ఇంచార్జిలు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనాలనికోరారు. .

# దువ్వలో బాబుతో నేను కార్యక్రమం

.అత్తిలి - అక్టోబర్ 26( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు మండలం దువ్వ గ్రామంలో ఇంటింటికి వెళ్తూ "బాబుతో నేను" కరపత్రాలను పంచుతూ బాబు పై పెట్టిన కేసుల్లో నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని కోరారు. దువ్వ గ్రామం లో ప్రతి గడపకు వెళ్తూ చంద్రబాబు నాయుడు అరెస్టు గురించి ప్రజలందరికీ వివరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ వారి మద్దతుని , సంఘీభావాన్ని చంద్రబాబు నాయుడు కి అందిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్ర ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున చంద్రబాబు నాయుడు కేసులను నిరసిస్తూ మద్దతు తెలియజేస్తూ 9261292612 నెంబర్ కి డయల్ చేస్తూ మద్దతు తెలియజేశారని అన్నారు. తణుకు మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు సిరిగిశెట్టి వెంకటేశ్వరరావు, కట్టా సూర్యారావు, ఆలపాటి కాశీ, శ్రీను గోపాలం, చేకూరి ప్రసాద్ రాజు,యూనిట్ ఇన్చార్ పోతుల సత్యనారాయణ,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు కొండేటి శివ, పట్టి రామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాదయ శామ్యూల్ రాజ్, క్లస్టర్ ఇంచార్జ్ అడ్డాడ శ్రీనివాస రాజు, బూరుగుపల్లి ఆనందరమేష్, వల్లభనేని వీరస్వామి,గ్రామ బూత్ ఇంచార్జ్ లు తెలుగుదేశం పార్టీ





నాయకులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణపై సమావేశం

అత్తిలి - అక్టోబర్ 26( ప్రభాత వార్త ):ఖరీఫ్ సీజన్ లో ధాన్యం సేకరణ పై మండల స్థాయి సమావేశం తణుకు తాసిల్దార్ పి .ఎన్ .డి .ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది .వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంవి .రమేష్ , వ్యవసాయాధికారి ఎం .బాబురావు , , అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుబ్రహ్మణ్యం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుణ్ణం మోహనరావు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ కుమార్ , డిప్యూటీ తాసిల్దార్ కె .భాస్కర్ పాల్గొన్నారు .

# తెదేపా సీనియర్ కార్యకర్త మృతి

చాట్రాయి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కంచు బంగారు బుధవారం రాత్రి మృతి చెందారు. చాట్రాయి మండలం చనుబండ గ్రామానికి చెందిన బంగారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకుగా పని చేశారు. పార్టీ కార్యకర్త మృతి చెందిన విషయం తెలుసుకున్న ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కందుల కృష్ణ మృతునికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు.

# ప్రజా రక్షణ కల్పించి శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ ప్రశాంతి వెల్లడి

## -ఏలూరులో ఆయుధ ప్రదర్శన నిర్వహించిన పోలీసులు

ప్రభాతవార్త-ఏలూరు : ప్రజలకు రక్షణ కల్పించి శాంతి భద్రతను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి చెప్పారు. పోలీస్ అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్)ను గురువారం ఏలూరులోని జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్లో ప్రారంభించారు. ఓపెన్ హౌస్ కి వచ్చిన విద్యార్థులకు బాంబు డిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, ఆయుధాల విడిభాగాల సమాచారం గురించి (ఎకె 47, విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్) ఆయుధాలను చూపించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో వాడే ఆయుధాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వినియోగించే ఆయుధాలు, దుస్తులు, పనిముట్లు, నేర దర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు, ప్రజలకు తెలియజేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో ప్రజల శ్రేయస్సుకు, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికి అండగా ఉంటామని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాలు, దొంగతనాల నివారణకు ఉ పయోగించే ఎల్ హెచ్ ఎంఎస్ యాప్ ను ఊళ్ళకు వెళ్ళినప్పుడు





అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు అనేక చర్యలు చేపడుతున్నారని వివరించారు. చోరీలు నిరోధానికి ఇళ్ళల్లో, అపార్టుమెంట్ లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు వాచ్ మెన్లు అప్రమత్తంగా ఉండేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియచేసి తగు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కలిగించాలని సూచించారు. అదేవిధంగా సిసి టిన్ ఎస్, లాక్డ్ హౌస్ మానిటరింగ్, రోడ్డు భద్రత సైన్స్, ఫోరెన్సిక్, ఆర్ఎఫ్ఎస్ ఎల్, దిశ పెట్రోలింగ్ టీమ్స్ తదితర విషయాల గురించి పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులకు ఎస్పీ వివరించారు. అలాగే విద్యార్థుల సందర్శనార్థం 207 వజ్ర వాహనం, ల్యాండ్ మైన్ ప్రూవ్ వాహనం, ఇంటర్ సెప్టర్ వాహనాలు, బాడీ ఒన్ కెమెరాలు, డ్రోన్ కెమెరా ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ డాగ్ స్క్వాడ్ బృందాలు చేసిన విన్యాసాలు విద్యార్థిని విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా పోలీస్ డాగ్ స్క్వాడ్ దర్యాప్తు సమయాలలో ఏ విధంగా బాంబులను గుర్తించడం, దొంగలను పట్టుకుంటాయో విద్యార్థిని విద్యార్థులకు డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రదర్శనను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుగా ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి.భాస్కర రావు, ఏఅర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్.శేఖర్, ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు, ఏఅర్ అర్ఐ పవన్ కుమార్, డిసిఅర్బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్, దిశ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వం, మహిళా ఎస్ఐ కాంతి ప్రియ, ఎస్ఐ బొక్క రాధ కృష్ణ, అర్ఎస్ఐలు నరేంద్ర, కె.వెంకటేష్, ఐటి కోర్ సిబ్బంది, ఏఅర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ కబడి పోటీలకు ఎంపికైన హీల్ బాల బాలికలు

ఆగిరిపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా పల్లవి స్కూల్ ఆవరణలో సీబీఎస్సీ క్లస్టర్ సెవెన్ లోని అండర్ 19 కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో మండల పరిధిలోని తోటపల్లి కీల్ పాఠశాలకు చెందిన బాలికలు మొదటి స్థానంలో నిలచి బంగారు పతకం సాధించారు. నవంబర్ నెలలో పంజాబ్లో నిర్వహించబోయే జాతీయ కమిటీ పోటీలకు 12 మంది బాలికలు ఎంపికయ్యారు. అదేవిధంగా హీల్ బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించి నవంబర్లో హరియానాలో నిర్వహించే జాతీయ కబాడీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ హిల్ అమెరికా ప్రతినిధి కార్డిన జార్జ్, సీఈవో అజయ్ కుమార్ ప్రిన్సిపాల్ సాయిబాబు పి ఈ టి ప్రభుదాసు నాగరాజు తదితరులు బాల బాలికలను అభినందించారు.

# బిజెపి బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

## - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి

ఆగిరిపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త.: మండల పరిధిలోని ఈదర లో నిర్వహిస్తున్న బిజెపి సన్నాహక సమావేశంలో గురువారం రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి చౌదరి పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలు, బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన సూచనలు తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ అమలు చేస్తున్న పథకాల పైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లు వేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా మంత్రులు ఎమ్మెల్యేలు మద్యం ఇసుక మట్టిని అమ్ముకొని వారి జేబులో నింపుకొని రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారన్నారు. ప్రశ్నించే వారిపై ప్రభుత్వం కేసులు పెడుతున్నారని అన్నారు. జాతీయ పార్టీ చేపట్టిన నా దేశం నా మట్టి కార్యక్రమంలో మనముసే కకరించిన మట్టిని ఢిల్లీ వెళ్ళేందుకు పార్టీ 28వ తేదీన విజయవాడ నుంచి స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కొవ్వలి బాబురావు సీనియర్ నాయకులు



జి ఆర్ కె రంగారావు జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల ఇ స్సా క్, ముసునూరు మండల అధ్యక్షులు రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతీ ఒక్కరికి మెరుగైన వైద్యం: సర్పంచ్ భూపతి రాజు వెంకట జగ్గరాజు

కాళ్ల అక్టోబర్, 26 (ప్రభాతవార్త) :జగనన్న పాలనలో ప్రతీ ఇంటికి మెరుగైన వైద్యంఅందించి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని సర్పంచ్ భూపతి రాజు వెంకట జగ్గరాజు అన్నారు.మండలంలోని ఏలూరుపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ఎటువంటి సర్వీస్ ఛార్జీ లేకుండా 7 రకాల వైద్య పరీక్షలు ప్రజలకు అందిస్తున్నారన్నారు. వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు మాట్లాడుతూ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను టెస్ట్ చేసి ఆరోగ్యశ్రీ ఆప్ ద్వారా మ్యాపింగ్ చేసి టెస్ట్ ఫలితాలు ఆధారంగా ఆరోగ్య శిబిరాల్లో అందిస్తారన్నారు. దాట్ల బాపిరాజు మాట్లాడుతూ ఎటువంటి లంచాలకు తావు లేకుండా ప్రజలకు మంచి సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు మాట్లాడుతూ వైద్యం కోసం పేదవాళ్లు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిపి సుగర్, హిమోగ్లోబిన్ తప్పనిసరిగా పరీక్షలు చేసి అవసరాన్ని బట్టి యూరిన్, మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు చేస్తారన్నారు. కార్యక్రమంలో దాట్ల శ్రీనివాస్ రాజు, చిన్నాపురపు రాంబాబు , మంతెన రామకృష్ణంరాజు, దాట్ల



బాపిరాజు, పడమటి సుబ్బయ్య, దాట్ల భద్రిరాజు, కొనా రంజిత్, సి. హెచ్. అశోక్, సురేష్, పచ్చిగోళ్ళ శ్రీను పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించారు మందులు పంపిణీ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు పోషక విలువ గల ఆహార పదార్థాలను ప్రదర్శించారు.

# పోలీసు వారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ఆగిరిపల్లి అక్టోబర్ 26 ప్రభాకర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు వారు ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నుండి మహిళలు పిల్లలు రక్షణ సామాజిక పాత్ర అని అంశం మీద 8వ తరగతి 9వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన భక్తుత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంత్ ఆదేశాల మేరకు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నూజివీడు సీఐ బాల సురేష్ పర్యవేక్షణలో గురువారం ఉదయం పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రధమ బహుమతి 5000 రూపాయలు ద్వితీయ బహుమతి 3000 రూపాయలు తృతీయ బహుమతి 2000 రూపాయలు ప్రకటించి జరిగిందని తెలిపారు.




ఈ కార్యక్రమమున హైస్కూల్ హెచ్ ఎం పుష్పలత ఉపాధ్యాయులు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్

## -గురువారం ఎఫ్ఎల్ సి ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభించిన ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో వివిప్యాట్స్ గోడౌన్ లో నిర్వహిస్తున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికను అలాగే సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది హాజరు పట్టికను కూడా పరిశీలించారు.అలాగే గోడౌన్ పరిసరాలు పరిశుభ్రతతో ఉండాలని ఎన్నికలు సెక్షన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ ప్రక్రియ నవంబర్ 10వ తేదీ వరకు నిరంతరాయంగా జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర ఉన్నారు.



# జాతీయ కబడి పోటీలకు ఎంపికైన హీల్ బాల బాలికలు



ఆగిరిపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త.: తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా పల్లవి స్కూల్ ఆవరణలో సీబీఎస్సీ క్లస్టర్ సెవెన్ లోని అండర్ 19 కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో మండల పరిధిలోని తోటపల్లి కీల్ పాఠశాలకు చెందిన బాలికలు మొదటి స్థానంలో నిలచి బంగారు పతకం సాధించారు. నవంబర్ నెలలో పంజాబ్లో నిర్వహించబోయే జాతీయ కమిటీ పోటీలకు 12 మంది బాలికలు ఎంపికయ్యారు. అదేవిధంగా హీల్ బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించి నవంబర్లో హరియానాలో నిర్వహించే జాతీయ కబాడీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ హిల్ అమెరికా ప్రతినిధి కార్డిన జార్జ్, సీఈవో అజయ్ కుమార్ ప్రిన్సిపాల్ సాయిబాబు పి ఈ టి ప్రభుదాసు నాగరాజు తదితరులు బాల బాలికలను అభినందించారు.



# తిన్న వెంటనే ఇలా చేస్తున్నారా?..

భోజనం చేసిన వెంటనే ఓ కప్పు కాఫీ/టీ తాగడం.. నిద్ర పోవడం.. ఇలాంటి అలవాట్లు ఎంతోమందికి ఉంటాయి. మీరూ అంతేనా? అయితే ఈ అలవాట్లను ఎంత త్వరగా మానుకుంటే ఆరోగ్యానికి అంత మంచిదంటున్నారు నిపుణులు. తెలిసో, తెలియకో చాలామంది చేసే ఈ పొరపాట్ల కారణంగా జీర్ణ వ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, తద్వారా కొంతమందిలో లేనిపోని అనారోగ్యాలకు ఇది దారి తీస్తుందని అంటున్నారు. మరైతే భోజనం చేసిన వెంటనే చేయకూడని ఆ పనులేంటో మనమూ తెలుసుకుందాం...

**స్నానం చేస్తున్నారా ?**
తిన్న వెంటనే స్నానం చేయడం కొంతమందికి అలవాటు. అలాంటి వారు ఈ అలవాటును మానుకోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి, పొట్టకు సరైన మొత్తంలో రక్తప్రసరణ అవసరం. అయితే స్నానం వల్ల ఆ రక్తం చర్మం వైపు ప్రసరించి శరీర ఉష్ణోగ్రతను అదుపు



చేస్తుంది. ఫలితంగా ఆహారం జీర్ణం కావడానికి మరింత ఎక్కువ సమయం పడుతుంది. దీని కారణంగా అజీర్తి వంటి జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. అందుకే భోంచేశాక 30 లేదా 40 నిమిషాల తర్వాతే షవర్ చేయమంటున్నారు.

**గంట తర్వాతే ఇవి !** భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ/కాఫీ తాగే అలవాటుంటుంది. అయితే దీనివల్ల మనం తీసుకున్న ఆహారంలోని పోషకాలు, ఐరన్.. వంటివి గ్రహించే శక్తి శరీరానికి క్రమంగా తగ్గుతుందని చెబుతోంది ఓ అధ్యయనం. ఇందుకు వీటిలోని ఫినోలిక్ సమ్మేళనాలే కారణమట! కాబట్టి తిన్న వెంటనే కాకుండా గంటయ్యాక అదీ తక్కువ మోతాదులో తాగితే ఎలాంటి సమస్యా ఉండదట!

ఇక తిన్న వెంటనే గడగడా నీళ్లు తాగేసే వారే లేకపోలేదు. ఇలా చేస్తే తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి పొట్టలో ఉత్పత్తయ్యే ఎంజైమ్స్, జీర్ణ రసాలు.. తక్కువగా విడుదలవుతాయట! ఫలితంగా ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. కాబట్టి భోజనం చేసిన వెంటనే కాకుండా గంటయ్యాక ఓ గ్లాసు నీళ్లు తాగమంటున్నారు నిపుణులు.

**పండ్లు అప్పుడైతే మరీ మంచిదట !...** తిన్న వెంటనే ఏదో ఒక పండు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది అని నిపుణులు చెబుతుంటారు. ఇది నిజమే అయినా భోంచేశాక తీసుకునే కంటే అల్పాహార సమయంలో/పరగడుపున తీసుకున్నట్లయితే వాటిలోని పోషకాలను శరీరం మరింత సమర్థంగా గ్రహిస్తుందని చెబుతున్నారు. మరికొంత మంది నిపుణులు. ఒకవేళ భోజనం తర్వాత తీసుకుంటే ఇతర పదార్థాలతో అది



కలిసిపోయి వాటిలోని సంపూర్ణ పోషకాలు శరీరానికి అందవన్నది వారి అభిప్రాయం! కాబట్టి పండు తినాలనుకుంటే బ్రేక్‌ఫాస్ట్‌గా, మిడ్‌మీల్‌గా (అల్పాహారం, లంచ్‌కి మధ్యలో), అదీ కాదంటే సాయంత్రం స్నాక్‌గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. అయితే ఒక్కొక్కరి ఆరోగ్య స్థితి, శరీర తత్వం ఒక్కోలా ఉంటుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ అందరిలో తలెత్తాలని లేదు. అందుకే ఈ అలవాట్ల కారణంగా మీ ఆరోగ్యంలో ఏదైనా అసౌకర్యం కలిగినట్లనిపిస్తే వెంటనే వాటిని ఆపేసి.. డాక్టర్ సలహా తీసుకోవడం మంచిదన్నది నిపుణుల అభిప్రాయం. ❑

# ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో..

పారిశుద్ధ కార్మికుల తరఫున పోరాడి.. న్యాయవాదిగా తనేంటో నిరూపించుకున్నారు ఇషాసింగ్. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్షలో ఆల్ ఇండియాలో ఆరో ర్యాంకు సాధించిన ఘనత సిమ్రన్‌ది. కృత్రిమమేథ, మెషిన్‌లెర్నింగ్‌లో తనేంటో నిరూపించుకున్న అమ్మాయి అనుష్క. ఐపిఎస్ అయితే ప్రజలకు మరింత సేవ చేయొచ్చన్న లక్ష్యంతో పోలీస్ వృత్తిలో అడుగుపెట్టి తాజాగా శిక్షణ పూర్తిచేసుకున్నారు వీరంతా మరి గూర్చి మనం తెలుసుకుందాం...

**కమాండ్ పరేడ్‌కు సారథ్యం.. అనుష్కా కాలియా....** నా విద్యా



భ్యాసమంతా ఢిల్లీలోనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బిటెక్ పూర్తి చేశా. తర్వాత డేటా సైంటిస్ట్‌గా ఉద్యోగంలో చేరి మెషిన్‌లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పనిచేశా. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోసం సైకాలజీని ఎంచుకొన్నా. అయితే సామాజిక సేవపై ఇష్టంతో పిజి చదువుతూనే, సివిల్స్‌పై దృష్టి సారించా. తొలి ప్రయత్నంలోనే 143వ ర్యాంకు సాధించి ఐపిఎస్‌కు ఎంపికయ్యా. అకాడమీలో ఇండోర్, ఔట్‌డోర్ శిఓణలో చాలా కష్టపడ్డా. శారీరకంగా, మానసికంగా ఎన్నో సవాళ్లను అధిగమించా. గ్రేహౌండ్స్ శిక్షణలో.. నెలరోజుల జంగిల్ వార్‌ఫేర్ శిక్షణలో భాగంగా అడవిలోనే ఉన్నాం. శిక్షణ మొత్తంలో అది నాకు చాలా క్లిష్టమైన సమయం. శిక్షణలో రోజువారీ షెడ్యూల్ తీరిక లేకుండా ఉండేది. సాయంత్రం కొంత సమయం లభించేది. ఆ సమయాన్నీ వదలకుండా కష్టపడ్డా. ఆ కష్టం ఎక్కడికీ పోలేదు. మొత్తం శిక్షణలో బెస్ట్ ఔట్‌డోర్ ప్రొబెషనర్‌గా ఎంపికయ్యా. ప్రతిష్టాత్మకమైన 'ది ఐపిఎస్ ఆఫీసర్స్ స్వార్డ్ ఆఫ్ ఆనర్ దక్కించుకున్నా. దీక్షాంత్ పరేడ్‌కు కమాండర్‌గా వ్యవహరించబోతున్నా. ఇకపై ఎజిఎంయూటీ కేడర్‌లో పనిచేస్తు. పోలీస్ వృత్తి పట్ల మహిళల్లో చాలా అపోహలున్నాయి. కానీ మహిళల సమస్యలు తోటి మహిళలకే అర్థమవుతాయి. అందుకే అమ్మాయిలకు ఈ రంగంపై దృష్టి పెట్టాలని సలహానిస్తుంటా.

**న్యాయవాదిగా.. ఐపిఎస్‌గా.... - ఈషాసింగ్....**
మాది ఉత్తర్‌ప్రదేశ్ అయినా నాన్న వైపి సింగ్ మహారాష్ట్ర కేడర్ ఐపిఎస్ కావడంతో అక్కడే స్థిరపడ్డాం. నా చదువంతా ముంబయిలోనే సాగింది. అక్కడే నేషనల్ లా స్కూల్‌లో న్యాయవిద్య పూర్తిచేసి బాంబే హైకోర్టులో న్యాయవాదగా ప్రాక్టీస్ చేశాను. పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే రూ.10లక్షలు పరిహారం ఇవ్వాలంటూ వాళ్ల తరఫున వాదించి కేసు గెలవడం నా జీవితంలో మరిచిపోలేని అనుభూతి. కానీ నాన్న ప్రభావం నాపై ఎక్కువ. అందుకే న్యాయవాదిగా కన్నా ఐపిఎస్‌గా ప్రజలకు ఎక్కువ సేవ చేయగలనని అనిపించింది. నా దృష్టిలో ప్రజలకు సేవ చేసే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వమే. ప్రజలకు ఏదైనా అవసరమైతే ప్రభుత్వం దగ్గరికే వస్తారు. నేరరహిత అంశమైనా సరే పోలీసులనే ఎక్కువగా ఆశ్రయిస్తారు కాబట్టి పోలీస్‌శాఖలో చేరాలనుకున్నా. న్యాయవాద నేపథ్యముండటం నా సివిల్స్ సన్నద్ధతకు కలిసి వచ్చింది. తొలి





ప్రయత్నంలోనే ఐపిఎస్ సాధించా. విధి నిర్వహణలో క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌ను సమర్థంగా అమలు చేయడంపైనే దృష్టి సారిస్తా. ప్రస్తుతం సంప్రదాయ పద్ధతిలో చేసే నేరాలు తగ్గిపోయాయి. సైబర్‌క్రైమ్ నేరాలు పెరిగాయి. కానీ దర్యాప్తులో ఆ కేసుల పెండెన్సీ 95 శాతం వరకుంది. దాన్ని తగ్గించడమే నా ముందున్న లక్ష్యం.

**ఆర్మీ నుంచి ఐపిఎస్‌కు..... - సిమ్రన్ భరద్వాజ్**
మా స్వస్థలం హరియాణా. నాన్న ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో పనిచేశారు. ఆయన ఉద్యోగరీత్యా నా చదువంతా వివిధ ప్రాంతాల్లో సాగింది. ఇంటర్ జమ్మూకశ్మీర్‌లో చదివిన నేను ఢిల్లీలోని కమలానెహ్రూ కళాశాలలో జర్నలిజం చేశా. అక్కడ ఉండగానే సివిల్స్‌పై దృష్టి సారించా. ప్రజలకు సేవ చేసేందుకు అదే మంచి మార్గమనిపించింది. 2021లో తొలుత కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్(సిడిఎస్) పరీక్షకు హాజరయ్యా అఖిల భారత స్థాయిలో 6వ ర్యాంకు సాధించా. అలాగని సివిల్స్‌ని వదిలేయలేదు. పట్టుదలగా చదివేదాన్ని. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో యూపిఎస్సీ టాపర్ల వీడియోలను చూస్తూ, ప్రణాళికను రూపొందించుకున్నా. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించా. 2021లో వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 172వ ర్యాంకుతో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. గుజరాత్ కేడర్ ఐపిఎస్‌గా అక్కడి పోలీసింగ్‌లో సమర్థురాలిగా పేరు తెచ్చుకోవాలనేదే నా ఉద్దేశం. అంతర్గత భద్రత అంశాలైన నక్సలిజం, తీరప్రాంత రక్షణపై దృష్టి సారిస్తా. ❑

# జుట్టు సన్నగా ఉందా ?

మన శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలే సమస్య ఎక్కువవుతుంది. కాబట్టి మీరు తీసుకునే ఆహారంలో ఐరన్ ఎక్కువగా లభించే తోటకూర, బీట్‌రూట్, క్యారట్, బెల్లం.. వంటివి భాగం చేసుకోండి. అలాగే మీరు తరచూ పెట్టుకునే హెన్నాలో గుడ్డులోని తెల్లసొనని జత చేయండి. ఒకవేళ మీరు గుడ్డు వాసన వచ్చినా పర్లేదనుకుంటే పూర్తి గుడ్డుని (తెల్లసొన+పచ్చసొన) కూడా కలుపుకోవచ్చు. గుడ్డులో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇలా గుడ్డుని హెన్నాలో భాగం చేసుకోవడం వల్ల జుట్టుకు ప్రొటీన్లు అందుతాయి. తద్వారా కురులు దృఢంగా మా తాయి. కొంతమంది మార్కెట్‌లోని దొరికే హెన్నా ఉత్పత్తుల్ని వాడడానికి సంశయిస్తుంటారు. అలాంటి వారు ఇంటి దగ్గరే హెన్నాని తయారుచేసుకోవచ్చు. అదెలాగో అంటే హెన్నాకోసం ముందుగా.. గోరింటాకు పొడి, మెంతి పొడి, మందార పూరేకల పొడి.. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని ఒక డబ్బాలో భద్రపరచుకోండి.

మీరు హెన్నా పెట్టుకోవాలనుకున్న ముందు రోజు రాత్రి ఒక కప్పు పొడిని ఇనుప పాత్రలోకి తీసుకోండి. దానిలో సరిపడినన్ని నీళ్లు పోసి పేస్ట్‌లా కలుపుకోండి. మరునాడు ఉదయం హెన్నా పెట్టుకునే అరగంట ముందు.. ఒక కప్పు పెరుగు, ఒక గుడ్డుని ఈ మిశ్రమానికి జత చేయండి. ఆపై దీన్ని జుట్టుకి పట్టించి అరగంట పాటు అలాగే ఉంచిన తరువాత చన్నీళ్లతో తలస్నానం చేయండి. మరుసటి రోజు షాంపూతో రుద్దుకుంటే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే కొద్దిరోజుల్లోనే చక్కటి ఫలితాన్ని



పొందుతారు. దీంతోపాటు మీకు సమయం ఉంటే ఒక కప్పు కొబ్బరినూనె, అరకప్పు ఆలివ్ ఆయిల్, అరకప్పు ఆముదం నూనెని కలుపుకొని పెట్టుకోండి. ఈ నూనెను వారానికి రెండు నుంచి మూడు సార్లు జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల దాకా పట్టిస్తే జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరిగే అవకాశం ఉంటుంది. ❑

# మెరిసే మేనికి పచ్చ కర్పూరం..

ప్రసాదాలు, మిఠాయిల్లో కాస్త పచ్చకర్పూరం వేస్తే వచ్చే సువాసనే వేరు. ఆరోగ్యాన్నీ అందించే దీన్ని అందం పరిరక్షణ లోనూ వాడతారని తెలుసా?



- ముఖంపై మచ్చలు, మొటిమలుంటే.. చెంచా నిమ్మ రసంలో కాస్త పచ్చ కర్పూరం కలిపి సమస్య ఉన్నచోట రాయండి. ఆరాక చల్లటి నీటితో కడిగితే ఫలితం కనిపిస్తుంది.
- కొబ్బరినూనెలో ఈ పొడిని కలిపి, మాడుకు మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి, జుట్టు రాలే సమస్యా దూరమవుతుంది. చిటికెడు పచ్చర్పూరం పొడి కలిపిన నీటితో తరచూ స్నానం చేస్తే.. చర్మ సమస్యలు దూరమవుతాయి.
- గోళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకినా పచ్చకర్పూరంతో చెక్ పెట్టొచ్చు. కొబ్బరినూనెను గోరువెచ్చగా వేడి చేసి దానికి కాస్త పచ్చ కర్పూరం పొడి కలపాలి. ఆ నూనెలో గోళ్లను మునిగేలా ఉంచి, తర్వాత కడిగేస్తే సరి. ఇలా తరచూ చేస్తే ఇన్‌ఫెక్షన్లు దూరమవుతాయి.
- చర్మంపై అలర్జీలు వచ్చినా, వాటి వల్ల కలిగే దురద నుంచి ఉపశమనం కావాలన్నా కొబ్బరి నూనెలో పచ్చ కర్పూరం కలిపి రాయొచ్చు. త్వరిత ఉపశమనం కలుగుతుంది. మచ్చల్లాంటివీ ఉండవు.

❑

**చెలిచిట్కా**



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# సెల్ రోటి

**కావలసినవి :** బియ్యం : 2 కప్పులు, పంచదార : 3 టేబుల్ స్పూన్లు, నెయ్యి : 3 టేబుల్ స్పూన్లు, పాలు : అరకప్పు, బియ్యప్పిండి : టేబుల్‌స్పూను (అఇవసరమైతేనే), నూనె : వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం :** బియ్యం 8 గంటల పాటు నాన బెట్టాలి. నీళ్ల వంపేసి మిక్సీలో వేసి



మెత్తగా రుబ్బాలి. అందులోని పంచదార, నెయ్యి, పాలు కూడా పోసి మరోసారి పేస్టులా మెత్తగా అయ్యేవరకూ రుబ్బాలి. పిండి మరీ జారుగా కాకుండా కాస్త గట్టిగానే ఉండాలి. రుబ్బిన తరవాత ఇంకా పలుచగా అనిపిస్తే బియ్యప్పిండి వేసి కలపాలి. 2. ఇప్పుడు పిండిని ప్లాస్టిక్ కవర్‌లో వేసి దానికి రంధ్రం పెట్టి కాస్త పెద్ద సైజు చెగోడీ మాదిరిగా గుండ్రంగా చుట్టినట్లుగా కాగిన నూనెలో వేసి బంగారువర్ణంలోకి మారే వరకూ వేయించి తీయాలి. ❑

# సరైన సమాధానంతోనే..

కొందరు అమ్మాయిలు వెళ్లిన ఇంటర్వ్యూలో పాత కొలువు నుంచి బయటకెందుకు రావాలని అనుకుంటున్నావని అడిగితే, సరైన సమాధానం ఇవ్వలేకపోతారు. ఇది వాళ్ల అర్హతలను తారుమారు చేస్తుంది. దాంతో కొత్త కొలువును దక్కించుకోలేకపోయితారు. అందుకు ఇలాంటి ప్రశ్నలు ఎలా ఎదుర్కోవాలో నిపుణులు చెబుతున్నారు.



కొత్త చోటకు ఇంటర్వ్యూ కెళ్లినప్పుడు పాత కొలువును వదిలి రావడానికి కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. ఈ రెండింటికీ సరైన సమాధానం చెప్పడం అత్యంత ముఖ్యం లేదంటే ఆశించింది దక్కదు. అందుకే సరైన సమాధానం చెప్పడానికి సిద్ధం కావాలి. పాత సంస్థ గురించి తక్కువగా మాట్లాడకూడదు. అలాగే అక్కడి బాధ్యతల్లో అసంతృప్తి కలిగిన కారణమే. ఈ కొత్త కొలువుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పడమూ సరికాదు. ఆచితూచి చెప్పే సమాధానాలే కొత్తచోట అర్హత సాధించేలా చేస్తాయి.

**ఇలా చెప్పొచ్చు.** గత సంస్థ నుంచి బయటకు రావడానికి కారణాన్ని పలు రకాలుగా చెప్పొచ్చు. పాత సంస్థలో చాలా ఏళ్లగా చేస్తుండటంతో ఎదుగుదల కనిపించడం లేదనొచ్చు. ఆ అనుభవంతో వేరేచోట స్థానాన్ని దక్కించుకొని కొత్త లక్ష్యాలతో ముందు కెళ్లొచ్చని భావస్తున్నట్లు చెప్పడం బాగుంటుంది. మీ రంగంలో ఆధునిక సాంకేతికతను తెలుసుకొనే అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పినా ఫర్వాలేదు. పెరగనున్న ఆదాయంతో ఆర్థికంగానూ ఎదుగుదల ఉంటుందనే ఆలోచనే ఈ అడుగువేసేందుకు కారణమైందనాలి. చదువు పూర్తయ్యాక, తెలిసిన వాళ్ల చెప్పడంతో చేరానని, అయితే అనుకున్న కెరియర్‌కు సంబంధించిన అవకాశాలు ఇక్కడ ఉండటంతో ఇంటర్వ్యూకి వచ్చానని చెప్పాలి. కలలు కన్న లక్ష్యాన్ని సాధించాలంటే ఈ తరహా సంస్థలో అవకాశాలుంటాయన తెలిసిందనాలి. నా నైపుణ్యాలన్నింటినీ వినియోగించే అవకాశం ఉండని పాత ఉద్యోగంలోకన్నా, సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేయాలనే అభి.ప్రాయమే ఈ కొత్త ప్రయత్నమని చెబితే చాలు. ❑

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం.



మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహా దేవాలయం (తిరు కాల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్టించారు. గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు. కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.